


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం | 18 జూన్ 2024 | హైదరాబాద్








సంపుటి 17 | సంచిక 199

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. ద్వాదశి పూర్తి, స్వాతి మ.2.43, వర్జ్యం రా.8.42 నుంచి 10.20 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 9.16 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు

# ఘోర రైలు ప్రమాదం

- కాంచన్ జంఘా ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు
- ఘటన 15 మంది మృతి చెందినట్లు ప్రకటన
- 60 మంది గాయపడినట్లు తెలిపిన అధికారులు
- మృతులకు రైల్వేశాఖ రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన





*ఎశ్చిమబెంగాల్‌లోని దార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృా ఎతిచెందిన వారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ దుర్ఘటనలో మృాతిచెందిన కుటుంబసభ్యులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.*

*దార్జిలింగ్ జిల్లాలో సీల్దా నుంచి వెళ్తున్న కాంచన్‌జంఘా ఎక్స్‌ప్రెస్‌ను ఓ గూడ్స్ రైలు ఢీకొన్న దుర్ఘటనలో 15 మంది ప్రయాణికులు దుర్మరణం పాలవగా.. 60 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.*

వివరాలు లోపలి పేజీల్లో

## పోలవరం ప్రాజెక్ట్‌పై
# పదనిసలు ఎన్నో

- స్వాగతం పలికిన మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు
- 22, 23వ నంబర్ గేట్ల నుంచి ప్రాజెక్టును పరిశీలించిన చంద్రబాబు
- ముఖ్యమంత్రికి వివరాలు తెలిపిన అధికారులు
- పర్యటన అనంతరం అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

*రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులలో ప్రతీ విభాగంలోని పనుల ప్రగతిని పరిశీలించారు. ముందుగా స్పిల్ వే బ్లాక్ 26 వద్ద పనుల ప్రగతిపై అక్కడ అధికారులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ పరిశీలించి పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.*



3లో

## మండలి చైర్మన్ గుత్తాపై అవిశ్వాసం

- కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్
- శాసన మండలి వేదికగా మరో సమరం
- మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40
- ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీ..మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు
- మండలి చైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ అవసరం



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# లెక్కలు తేలుస్తాం

- రాష్ట్రానికి మంత్రిని అయినా.. అనంతపురం జిల్లాకు కూలీనే
- తాగు, సాగునీటి కోసం జరిగిన పోరాటాల మధ్య తను పెరిగిన వ్యక్తిని
- ఉమ్మడి జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

*అనంతపురం జిల్లాను అన్నిరంగాల్లో అభివృావిద్ధి చేస్తానని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. తాను రాష్ట్రానికి మంత్రిని అయినా.. అనంతపురం జిల్లాకు కూలీనేనని తెలిపారు. తాగు, సాగునీటి కోసం జరిగిన పోరాటాల మధ్య తాను పెరిగానని చెప్పారు. జిల్లా ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని అన్నారు.*



3లో

## తెలంగాణలో 28 మంది ఐపీఎస్‌ల బదిలీ



2లో

- ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్
- డిసిపిలుగా పనిచేసిన వారికి ఎస్పీలుగా అవకాశం
- రెండు రోజుల కిందట భారీగా ఐఏఎస్, కలెక్టర్ల బదిలీ
- ఉత్తర్వులు జారీచేసిన చీఫ్ సెక్రటరీ

## మోడీ, పోప్‌లకు
# కాంగ్రెస్ క్షమాపణలు

- ఇటీవల వీరిద్దరిపై కాంగ్రెస్ పార్టీ వివాదాస్పద పోస్ట్
- జీ5 సమ్మిట్‌లో ప్రధాని మోడీ పోప్‌ని కలవటంపై హేళనలు
- కాంగ్రెస్ చేసిన అవహేళనపై విరుచుకుపడిన బీజేపీ నేతలు
- అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి పోస్ట్ ఉపసంహరణ

*భారత ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పింది. ఇటీవల ఇటలీలో జరిగిన జీ7 మీటింగ్ సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇటీవల బహిర్గతం అయి వైరల్ గా మారాయి. దీనిపై కేరళ కాంగ్రెస్ యూనిట్ విమర్శలు గుప్పించింది.*



6లో

## అంతా ఇంతే!




మీలాగే రాహుల్ కూడా ఉత్తర భారతాన్ని కోరుకుంటున్నారు సార్

# రైతు రుణమాఫీకి కొత్త రూల్స్?

- పాస్ బుక్, రేషన్ కార్డు ఉన్న రైతులకే వర్తింపు
- ప్రతిపాదించిన అధికారులు.. పరిశీలిస్తున్న ప్రభుత్వం
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల రుణ మాఫీ చేయొద్దని ప్రతిపాదన

వివరాలు-7లో



## తెలంగాణలో మరో 6 రోజుల పాటు వర్షాలు



వివరాలు-7లో

- ఈ నెల 23 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

*ఈ నెల 23 వరకు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.*

## ఈ ఏడాది ఖైరతాబాద్
# 70 అడుగుల వినాయకుడు

- ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ నిర్మాణానికి నేడు ఘనంగా కర్ర పూజ
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరు
- భక్తులకు ఎలాంటి లోటు రానివ్వబోమని స్పష్టం చేశారు

*ఏకాదశిని పురస్కరించుకొని ఖైరతాబాద్ గణపతి విగ్రహ తయారీకి అంకురార్పణ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. వినాయకచవితి సందర్భంగా హైదరాబాదులోని ఖైరతాబాద్ లో ప్రతిష్ఠించే మహా గణపతి విగ్రహానికి దేశవ్యాప్త గుర్తింపు ఉంది.*



3లో



# తెలంగాణలో 28 మంది ఐపీఎస్‌ల బదిలీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో రెండు రోజుల కిందట భారీగా ఐఏఎస్ ల బదిలీ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. పలు జిల్లాల ఎస్పీలు సహా ఏకంగా 28 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం ట్రాన్స్ ఫర్ చేసింది. ఈ మేరకు సోమవారం (జూన్ 17) రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు, సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్, జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్, మహబూబ్ నగర్ ఎస్పీగా జానకీ ధరావత్, మంచి ర్యాల డీసీపీగా భాస్కర్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నియమితు లయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడును డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా హర్షవర్ధన్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు, శంషాబాద్ డీసీపీగా బీ రాజేష్, మేడ్చల్ జోన్ డీసీపీగా ఎన్ కోటిరెడ్డి, హైదరాబాద్ నార్త్‌జోన్ డీసీపీగా సాధన ర్శ్మి పెరుమాళ్, జనగామ వెస్ట్‌జోన్ డీసీపీగా జీ రాజమహేంద్ర నాయక్, డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని, రైల్వేస్ ఎస్పీగా చందనా దీప్తి, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా, వికారాబాద్ ఎస్పీగా కె. నారాయణరెడ్డి, నల్గొండ ఎస్పీగా శరద్ చంద్రపవార్ లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి మీరే



- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం
- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి
- రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు నాయుడు

ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృాఎషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృాఎతజ్ఞతలు తెలియజేశారు. నారా చంద్రబాబు మాట్లాడుతూ.. నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించాం. సమర్థంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గర చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుండి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా, ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుండి పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ కూడా వున:ప్రారంభించాలి. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పని చేసిన కార్యకర్తల్ని నియమించి గౌరవించాలి. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడంపై కృాఎతజ్ఞతలు తెలిపారు. నాకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి క్షణం కార్యకర్త నుండి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి. కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ యాక్టి వేట్ చేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో ఒక రోజు కనీసం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండబోతున్నారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అధినాయకత్వం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఏం కావాలన్నా అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని నారా లోకేశ్ తెలిపారు.

పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్టపడతానని, సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృాఎషి చేస్తానని పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# ఎలాన్ మస్క్‌కు పురందేశ్వరి ఛాలెంజ్



- భారత్ ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయలేరు
- దమ్ముంటే ఈవీఎంను హ్యాక్ చేసి చూపించు

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇటీవల ఈవీఎంలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అవి కాస్తా భారత్‌లో ఈవీఎంల ట్యాంపరింగ్, హాక్ జరిగిందన్న వివాదాలకు మూలంగా మారాయి. ఇప్పుడు దేశమంతా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. భారత్‌లో దాదావు 20 లక్షల ఈవీఎంలు మాయమయ్యాయని, వీటి గురించి ప్రశ్నిస్తే ఎన్నికల సంఘం కూడా తమకు అవి ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదని సమాధానం ఇచ్చిందంటూ అనేక కథనాలు ప్రచారం జరుగుతున్నాయి. వాటిలో ఎటువంటి వాస్తవం లేదని, ఒక్క ఈవీఎం కూడా గల్లంతు కాలేదని జాతీయ ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చినా.. దాన్ని ఎవరూ పట్టించుకోలేదు. తన తప్పును కప్పి వుచ్చుకోవడానికే ఈసీ ఇలా చెవ్తున్నవారు కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ అంశంపై బీజేపీ ఎంపీ వురందేశ్వరి ఘాటుగా స్పందించారు.

ఈ వివాదం నేపథ్యంలోనే బీజేపీ ఆంధ్రప్రదేశ్ ఎంపీ వురందేశ్వరి.. ప్రపంచ కుబేరుడికి సవాల్ విసిరారు. భారత్‌లో తయారైన ఈవీఎంను హ్యాక్ చేసి చూపించాలని ఛాలెంజ్ చేశారు. ఎలాన్ మస్క్ ప్రకారం ఏ ఈవీఎంను అయినా హ్యాక్ చేయవచ్చు. ఈ సందర్భంగానే ఎలాన్ మస్క్‌ను భారత్‌కు పిలవాలని, మన ఈవీఎంను హ్యాక్ చేయడానికి ప్రయత్నించడానికి అనుమతించాలి. ఇప్పటికు ఈవీఎం హ్యాక్ చేయడానికి ఎంతో మంది ప్రయత్నించినా ఎవరూ సక్సెస్ కాలేకపోయారు అని ఆమె ఎక్స్(ట్వీట్) చేశారు. ఆమె ట్వీట్ ప్రస్తుతం సంచలన సృాఎష్టిస్తోంది.

టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్.. ఈవీఎంలపై చేసిన ట్వీట్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేవుతోంది. ఈ విషయంలోనే మస్క్, భారత కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మధ్య మాటల యుద్ధం కూడా జరుగుతోంది. ఏ ఈవీఎంను అయినా హ్యాచ్ చేయొచ్చని మస్క్ అనగా.. భారత్‌లో తయారైన ఈవీఎంలను హ్యాక్ చేయలేరని చంద్రశేఖర్ బదులిచ్చారు. ఇంతకీ మస్క్ చేసిన ట్వీట్ ఏంటంటే.. అమెరికా నియంత్రణలోని ప్యూర్టో రికోలో ఇటీవల జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై మస్క్ స్పందిస్తూ.. ఈవీఎంలను తొలగించాలి. వాటిని వ్యక్తుల సహాయంతో లేదా ఏఐ సహాయంతో హ్యాక్ చేసే ప్రమాదం ఉంది అని మస్క్ ట్వీట్ చేశారు. ఆయన భారత్‌లోని ఎన్నికల ఉద్దేశించి ట్వీట్ చేయకపోయినా.. ఆయన ట్వీట్ వల్ల అత్యధికంగా భారత్‌లోనే దుమారం రేగుతోంది. ఈ విషయంలపై తీవ్రస్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి. మరి వురందేశ్వరి ఛాలెంజ్‌ను మస్క్ స్వీకరిస్తారో లేదో చూడాలి.

# తెలుగు ప్రజల జీవనాడి పోలవరం

- ఇప్పటికి 31వ సార్లు ప్రాజెక్టు సందర్శన
- నా మనసంతా పోలవరంపైనే
- సర్వ నాశనం చేసిన గత ప్రభుత్వం
- క్షేత్రస్థాయి తొలి పర్యటనలో సీఎం చంద్రబాబు




ఏలూరు, సూర్య బ్యూరో : పోలవరం తెలుగు ప్రజల జీవనాడి అని అటువంటి బహుళార్ధసాధక ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ సైట్ ప్రాంతంలో ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సహచర మంత్రులు ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ చైనా లోని త్రీ గోర్జెస్ కన్నా ఎంతో గొప్పదని, త్రి గోర్జెస్ కన్నా అధిక స్థాయిలో నీటి విడుదల సామర్థ్యం గల ప్రాజెక్టన్నారు. 194 టి ఎం సి ల నీటి నిల్వ సామర్థ్యం, 320 టి ఎం సి ల వరకు వరద నీటిని వినియోగించుకోగలిగిన అవకాశం ఉన్న ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్ట్ అన్నారు. తాను నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు పోలవరం ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేశానన్నారు. పోలవరం ప్రాజెక్టుపై 100 కి పైగా సమీక్షలు, 31 సార్లు క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్ పనులను పరిశీలించామని, పోలవరం ప్రాజెక్ట్ తో తనకు అంత అనుబంధం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే రాష్ట్రంలో ఎక్కడా కరువు కనపడదన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి 13 వేల 683 కోట్ల రూపాయలు ఖర్చుచేసి, 72 శాతానికి పైగా పూర్తి చేశామన్నారు. అదే వేగంతో పనులు పూర్తి చేసి ఉంటె 2020 చివరి నాటికే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యి ఉండేదన్నారు. గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానంలో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపివేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ కి 7100 కోట్ల కు కేటాయింవులు తగ్గించి, అదికూడా కాంట్రాక్టర్లకు అడ్వాన్స్ లుగా చెల్లించారనన్నారు. తమ హయాంలో 446 కోట్ల రూపాయలతో డయాఫ్రమ్ వాల్ నిర్మించామని , గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయనీయకుండా కాంట్రాక్టర్ ను మార్చడం, అప్పటివరకు పనిచేసిన ఇంజనీరింగ్ సిబ్బందిని అందరినీ మార్చివేసానన్నారు. కాంట్రాక్టర్ ను మార్చవద్దని, ఇంజనీరింగ్ అధికారులను మార్చవద్దని కేంద్ర జలసంఘం అధికారులు చెప్పినప్పటికీ గత ప్రభుత్వం మార్చిందన్నారు. 2019, 2020 లో వచ్చిన అధిక వర్షాల కారణంగా డయాఫ్రమ్ వాల్ 4 చోట్ల దెబ్బతిన్నదని, డయాఫ్రమ్ వాల్ మరమ్మతుకు 447 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని, అయినప్పటికీ పూర్తిగా మరమత్తు అవుతుందని నమ్మకం లేదని, డయాఫ్రమ్ వాల్ సమాంతరంగా కొత్తగా నిర్మించేందుకు 996 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అధికారులు తెలియజేస్తున్నారన్నారు. ఇందుకోసం 4 సీజన్లు అనగా 4 సంవత్సరాల సమయం పడుతుందని అధికారులు తెలియజేస్తురన్నారు. వేల కోట్లాది రూపాయల ప్రజా దానం వృాఎధా చేశారన్నారు. ఇలా గత ప్రభుత్వం చేసిన అనేక తప్పిదాలు పోలవరం ప్రాజెక్ట్ పాలిట శాపాలుగా మారాయన్నారు. రాజకీయాలకు పనికిరని వ్యక్తి రాష్ట్రాన్ని పాలించడం రాష్ట్రానికి ఎలా శాపంగా మారుతాడో నన్నది గత ముఖ్యమంత్రి ఒక ఉదాహరణగా మిగులుతాడన్నారు. ఇన్ని క్షమించరాని తప్పిదాలు చేసిన గత ప్రభుత్వాన్ని ఎం చర్యలు తీసుకోవాలి అన్నది ప్రజలు తెలియజేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను ఎంత సంక్లిష్టం చేయాలో.. అంతా చేసి ప్రాజెక్ట్ ను పనికిరాకుండా చేశారన్నారు. ఇది క్షమించరాని నేరమన్నారు.

రాష్ట్ర మంత్రులు డా. నిమ్మల రామానాయుడు, గృాఎహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర సాంస్కృాఎతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ వుట్ట మహేష్ యాదవ్ , శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృాఎష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృాఎష్ణ, సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, వసంత కృాఎష్ణ ప్రసాద్, నిమ్మకాయల చైనా రాజప్ప, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇరిగేషన్ శాఖ సలహాదారు ఏం. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ, ప్రభృాఎతులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డి రిటైర్ అయినా, కరుణాకరెడ్డి రిజైన్ చేసినా తప్పించుకోలేరు

- తిరుమల నుంచే ప్రక్షాళన మొదలైందని వెల్లడి
- ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి శుద్ధపూసలేమీ కాదని వ్యాఖ్యలు
- కమీషన్ల పేరుతో రూ.100 కోట్లు కొట్టేశారని ఆరోపణలు



శ్రీవాణి ట్రస్ట్ పేరుతో, సమరత సేవా ట్రస్ట్ కు నిధుల పేరుతో దోపిడీ జరిగిందని ఆరోపించారు. ఈ ఐదేండ్లలో తిరుమలలో హిందూ వ్యతరేక కార్యక్రమాలు, అవినీతి, అక్రమాలు ఎన్నో జరిగాయని విజయ్ కుమార్ మండిపడ్డారు. ధర్మారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, జగన్ రెడ్డిల నేతృాఎత్వంలో తిరుమలను భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ప్రభుత్వం మారాక చైర్మన్ పదవికి కరుణాకరెడ్డి రిజైన్ చేసినా, ధర్మారెడ్డి రిటైర్డ్ అయినా చేసిన తప్పులు ఎక్కడికి పోతాయి? అని విజయ్ కుమార్ ప్రశ్నించారు. కమీషన్ లు దండుకోవడానికి మూడు నెలల్లోనే రూ.1233 కోట్ల పనులు కట్టబెట్టారని, దాదావు రూ.100 కోట్లకు పైగా కొట్టేశారని తెలిపారు. ఎక్కడ దొరికిపోతామోనని బోర్డు తీర్మానాలు, ఇంజనీరింగ్ పనులన్నీ వెబ్ సైట్ నుండి మాయం చేశారని ఆరోపించారు. చేసిన పాపాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని నీలాయపాలెం విజయ్ కుమార్ హెచ్చరించారు. ధర్మారెడ్డి ఈవోగా ఛార్జ్ తీసుకున్నాక 2021-22 నుండి ఇంజనీరింగ్ పనుల వివరాలను దేవస్థానం వెబ్ సైట్ లో పెట్టలేదంటే ఏమనుకోవాలి. ఉన్న సత్రాలను నేలమట్టం చేయాల్సిన అవసరం ఏముంది? స్విమ్స్ లో అడిషనల్ బ్లాక్ లు, సత్రాల పేరుతో ఇలా ఏడెనిమిది వర్క్ లు కట్టబెట్టి అడ్వాన్స్ లు ఇచ్చాక వాళ్ల దగ్గర నుండి కరుణాకర్ రెడ్డి 18 % చొప్పున రూ.100 కోట్లకు పైగా కమీషన్ లు దండుకున్నారు. ఈవోకు ధర్మారెడ్డికి తెలిసే కరుణాకర్ రెడ్డి కుమారుడి కోసం ఇదంతా చేశారు. కట్టబెట్టిన వర్క్ లు బోర్డు ఆమోదించిందో లేదో... కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిలకు మాత్రమే తెలుసు. ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ కూడా ఆర్టీఐ కిందికి వస్తుంది... ధర్మారెడ్డి మాత్రం దేవస్థానం ఆర్టీఐ కిందకు రాదని చెబుతాడు... అందుకే ఏ సమాచారం ఇవ్వడట. కరుణాకర్ రెడ్డి వచ్చాక బోర్డు తీర్మానాలు పెట్టడం మానేశారు. ఇంజనీరింగ్ వర్క్ 2021 -22 వివరాలు మాత్రమే ఉన్నాయి. 2022-23, 2023-24 వివరాలు లేవు. దొంగ ఇంట్లోకి వచ్చేప్పుడు సీసీ కెమెరాలు ఆపి వచ్చినట్లు... బోర్డులో వర్క్ వివరాలు ఉంటే తమ గుట్టు బయటకు పడుతుందని కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిలు బోర్డు తీర్మానాలు వెబ్ సైట్ లో లేకుండా చేశారు. వీటిని సమీక్షించాల్సిన ఛీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కళ్లప్పగించి చూస్తూ సహకరించారు.

## వైసీపీకి మాజీ మంత్రి
# శిద్దా రాఘవరావు రాజీనామా



అమరావతి: వైకాపాకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షుడు జగన్‌కు తన రాజీనామా లేఖను పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. శిద్దా తనకు పూర్వ పరిచయాలున్న దర్శి నుంచే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి మొగ్గుచూపినా వైకాపా అధిష్ఠానం పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకాశంలోని అద్దంకి, ఒంగోలు, మార్కాపురం స్థానాల్లో ఏదోఒక సీటు నుంచి పోటీ చేయాలని చేసిన ప్రతిపాదనలను ఆయన తిరస్కరించారు. చివరికి శిద్దా మౌనంగా ఉండిపోయారు. ఈ దఫా తమ కుటుంబం ఎన్నికలకు దూరంగా ఉంటుందని సన్నిహితుల వద్ద చెబుతూ వచ్చారు. పార్టీ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో ఆయన రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# త్వరలో రెడ్‌బుక్‌పై చర్యలు



మంగళగిరి : రాష్ట్ర మంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా నారా లోకేశ్ తన సొంత నియోజకవర్గానికి వెళ్లారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ మంగళగిరి ఈద్గాలో జరిగిన బక్రీద్ పండగ సందర్భంగా జరిగిన ప్రార్థనలో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులు కొనసాగుతున్నాయని, తమ మైనార్టీ నాయకులపై వైసీపీ రౌడీలు గాయపరిచి దాష్టీకానికి గురి చేస్తారని నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు సమన్వయంతో ఉండమని తమను కంట్రోల్ లో పెట్టారని అందుకోసం తాను, శ్రేణులు నోరు మెదపడం లేదని అన్నారు. రెడ్ బుక్ త్వరలో తన పని తాను చేసుకోబోతుందని నారా లోకేష్ మరోసారి సున్నితంగా హెచ్చరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు, మంగళగిరి నియోజకవర్గంలో పేదల కోసం ఇళ్ల నిర్మాణం చేయమని రాష్ట్ర గృాఎహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి తాను స్వయంగా కోరానని ప్రణాళికా బద్ధంగా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేస్తానని నారా లోకేష్ తెలిపారు. తాను ఇంకా బాధ్యతలు స్వీకరించలేదని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పరిశీలించి రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా తీసుకురావాలో అధినేత ఆదేశానుసారం పనిచేస్తానని నారా లోకేష్ తెలిపారు. గంజాయి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి 100 రోజుల్లో గంజాయి రాష్ట్రంలో అరికట్టాలి అని పోలీసులకు మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

## అమెజాన్‌లో కర్రీ లీవ్స్ పేరుతో
# గంజాయి అమ్మకం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత సంచలన కామెంట్ చేశారు. అమెజాన్‌లో కర్రీ లీవ్స్ పేరుతో గుట్టుగా గంజాయి విక్రయిస్తున్నారని ఆరోపించారు. గంజాయి విక్రయంపై పోలీసు ఉన్నతాధికారి నుంచి తనకు సమాచారం అందిందన్నారు. తక్షణం వాటిని నియంత్రిస్తామని తెలిపారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈరోజు విశాఖలో పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి గంజాయి సరఫరా నియంత్రణపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏజెన్సీ జిల్లాల్లో గతంలో పనిచేసిన కొందరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌లను కూడా పిలిపించారు. విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చిన గంజాయిని అరికట్టేందుకు.. తగు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ఆమె అధికారులు కోరారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతానని అందుకు అందరి సహకారం కావాలని కోరారు. ముఖ్యంగా విశాఖలో చాలా ప్రాంతాల్లో చీకటి పెడితే చాలు యువకులు గంజాయి తాగుతూ ఆ మత్తులో విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. గాంజా వ్యాపారం చేయాలనుకున్న వాళ్ళు నేటి నుంచి ఆలోచనలు విరమించుకోండని హెచ్చరించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టును
# రికార్డ్ స్థాయిలో పూర్తి చేస్తాం

కేంద్రమంత్రి పదవిని అలంకరించినా తన స్వభావంలో ఎలాంటి మార్పు ఉండబోదని శ్రీకాకుళం ఎంపీ కింజరావు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. మోదీ క్యాబినెట్‌లో కేంద్రమంత్రిగా రామ్మోహన్‌నాయుడు, చంద్రబాబు మంత్రివర్గంలో అచ్చెన్నాయుడుకు చోటు దక్కిన నేపథ్యంలో శ్రీకాకుళంలో వారికి ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ సిక్కోలు ప్రజల కల నిజమైంది. ఇది సిక్కోలు ప్రజల విజయం. జిల్లా సమస్యలు పరిష్కరించడానికి కృాఎషి చేస్తాను. కేంద్రమంత్రి అయినా నా స్వభావం మారదు. కష్టనష్టాల్లో ఈ జిల్లా ప్రజలు నాకు అండగా ఉన్నారు. రాష్ట్రానికి సంబంధించి ఏ సమస్య ఎదురైనా పరిష్కరిస్తాను అని అన్నారు.

తనను గెలిపించిన శ్రీకాకుళం జిల్లా ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు అన్నారు. అత్యంత చిన్నవయసులో కేంద్ర మంత్రి అయ్యానంటే ఆ ఘనత జిల్లా వాసులదేనన్నారు. ఎంపీ అయినా కేంద్ర మంత్రి అయినా తన స్వభావం మారదన్నారు.

# కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాటక రంగ కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన సీనియర్ నాయకులు మమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృాఎద్ధి సంస్థ లిమిటెడ్ వారి సౌజన్యంతో హైదరాబాదులోని భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ వేదిక నందు శ్రీకృాఎష్ణరాయబారం పద్య నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమము యొక్క నిర్వాహకులు తోట సత్యనారాయణ, శ్యామ్, పట్టేల మురళీధర్, కోడిదల శివకుమార్ ముఖ్యఅతిథిగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పద్య నాటకాలు, నాటికలు వురాతన కళలని వీక్షించుతున్న సమయంలో తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని, ఇటువంటి నాటిక ప్రదర్శనలు అంటే తనకు చాలా అభిమానమని, తాను ఎల్లప్పుడూ కళాకారులను ప్రోత్సహిస్తానని, అదేవిధంగా కళాకారులను ప్రజలందరు, కేంద్ర ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకొని ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినిడి ప్రసాద్ , వాసుదేవరావు ,అడబాల షణ్ముఖ, మోహన్ , రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేటీ నుంచి సెప్టెంబర్ నెల ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల చేయనున్న టీటీడీ

విజయవాడ : సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవల టికెట్లను ఎల్రక్ట్రానిక్ డిప్ ద్వారా కేటాయించనున్నారు. అందుకు గాను రేవు (జూన్ 18) ఉదయం 10 గంటల నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటలకు రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించారు. ఈ మూడ్రోజుల్లో తమ వివరాలు నమోదు చేసుకున్న భక్తులకు ఎల్రక్ట్రానిక్ డిప్ ద్వారా పలు ఆర్జిత సేవల టికెట్లు కేటాయిస్తారు. ఎల్రక్ట్రానిక్ డిప్ లో ఆర్జిత సేవా టికెట్లు పొందిన వారు జూన్ 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్దేశిత నగదు చెల్లించి టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక, కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, దీపాలంకార సేవ టికెట్లను ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. ఇక కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, దీపాలంకార సేవల్లో వర్చువల్ గా పాల్గొనే భక్తుల కోసం జూన్ 21 మధ్యాహ్నం 3 గంటలకు కోటా విడుదల చేయనున్నారు. అంగప్రదక్షిణం టికెట్లను జూన్ 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు సీనియర్ సిటిజెన్లు (వృాఎద్ధులు), దివ్యాంగులకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కోసం టికెట్లు విడుదల చేస్తారు.
రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జూన్ 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. తిరుపతి-తిరుమలలో బస చేయడం కోసం జూన్ 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కోటా విడుదల చేస్తారు. ఈ టికెట్లను ఆన్ లైన్ లో ... ద్వారా బుక్ చేసుకోవాల్సి ఉంటుందని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

# పోలవరం ప్రాజెక్ట్‌పై పదనిసలు ఎన్నో : ఏపీ సీఎం

- స్వాగతం పలికిన మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు
- 22, 23వ నంబర్ గేట్ల నుంచి ప్రాజెక్టును పరిశీలించిన చంద్రబాబు
- ముఖ్యమంత్రికి వివరాలు తెలిపిన అధికారులు
- పర్యటన అనంతరం అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



ఏలూరు సూర్య బ్యూరో /పోలవరం, జూన్, 17 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులలో ప్రతీ విభాగంలోని పనుల ప్రగతిని పరిశీలించారు. ముందుగా స్పిల్ వే బ్లాక్ 26 వద్ద పనుల ప్రగతిపై అక్కడ అధికారులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ పరిశీలించి పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గైడ్ బండ్ , గాప్-3, యు ఎస్ సి డి., గాప్ -1, గాప్ -2, డి ఎస్. ఈ. డి., వద్ద చేపట్టిన పనులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవర్ హౌస్ డౌన్ స్ట్రీమ్, అప్ స్ట్రీమ్ లలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఒకొక్క విభాగం వద్ద 10 నుండి 15 నిముషాల వరకు సమయంను కేటాయించుకుని, అక్కడ పనుల ప్రగతి, చేపట్టనున్న పనులను గురించి సవివరంగా ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యమంత్రి వెంట ఇరిగేషన్ శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, గృాఎహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర సాంస్కృాఎతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ , శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృాఎష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృాఎష్ణ, సొంగా రోషన్ కుమార్, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ ఏం. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఆర్డీఓ అద్దయ్య , ప్రభృాఎతులు పాల్గొన్నారు. పోలవరంలో ముఖ్యమంత్రిచంద్రబాబు కి ఘనస్వాగతం : ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 11. 45 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి డా. నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రికి పూలగుచ్ఛం అందించి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, కందుల దుర్గేష్, ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ , శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృాఎష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృాఎష్ణ, ప్రభృాఎతులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ ఏం. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి ఆర్డీఓ అద్దయ్య , ప్రభృాఎతులు పాల్గొన్నారు.



## ముస్లిం యువతకు విద్యావకాశాల కోసం ప్రత్యేక ప్రణాళికలు



విజయవాడ : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కుమ్మరిపాలెం ఈద్గా మసీదులో సోమవారం ఉదయం ముస్లిం సోదరులతో కలిసి సుజనా చౌదరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ముస్లింల సంక్షేమానికి కృాఎషి చేస్తానని పేర్కొన్నారు. ముస్లిం యువత కు విద్య అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించమన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అందరి సంక్షేమం కోసం తాను పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార కార్య నిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాజ్ యాత్రకు వెళ్లే వారికి రాయితీలు అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

## 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు




విజయవాడ : ఏపీలో టీ డీ పీ-జన సేన -బీజే పీ కూటమి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఏపీ నూతన అసెంబ్లీ తొలిసారి సమావేశం కానుంది. జూన్ 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగను న్నాయి. జూన్ 26తో ఈ సమావేశాలు ముగుస్తాయి. రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయినందున, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించే కార్యక్రమం జరగాల్సి ఉంది. వాస్తవానికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జూన్ 19 నుంచి నిర్వహించాలని భావించారు. అయితే, గవర్నర్ అబ్దుల్ నజీర్ బక్రీద్ సెలవుల్లో ఉండడంతో, ఏపీ అసెంబ్లీ సమావేశాలను ఈ నెల 24 నుంచి జరపాలని నిర్ణయించారు. ఈ నెల 24న ప్రొటెం స్పీకర్ ను ఎన్నుకుంటారు. అనంతరం కొత్త ఎమ్మెల్యేలతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. కాగా, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అంటూ వార్తలు ప్రచారంలో ఉన్నాయి. డిప్యూటీ స్పీకర్ పదవి జనసేనకు ఇస్తారని కూడా కథనాలు వస్తున్నాయి. వీటిపై కూటమి నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు.

# మహిళా శిశు సంక్షేమ మంత్రిగా గుమ్మిడి సంధ్యారాణి

- గర్భిణీలు,చిన్నారులు,గిరిజనుల్లో పౌష్టికాహారలోప నివారణకు పటిష్ఠ చర్యలు
- గిరిజన ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ఫీడర్ అంబులెన్సులను ప్రవేశపెడతాం
- త్వరలో గిరిజన గర్భిణీ స్త్రీల వసతి గృహాలను ఏర్పాటు చేస్తాం
- అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యక్షణకై అంగన్వాడీల నియామకం
- గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్యం,తాగునీరు,రహదారుల అభివృాఎద్ధికే అధిక ప్రాధాన్యత
- రాష్ట్ర గిరిజన,మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి




వెలగపూడి, అభి మీడియా బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గర్భణీలు, చిన్నారులు, గిరిజనులు పౌష్టికాహార లోపంతో ఏఒక్కరూ చనిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు.ఈమేరకు సోమవారం వెలగపూడి సచివాలయం మూడవ భవనంలో ఆమె రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గిరిజన మారుమూల ప్రాంతాల్లో రహదారులు సరిగాలేని అంబులెన్సులు వెళ్లడానికి అవకాశం లేని చోట్ల ఫీడర్ అంబులెన్సులను(ద్విచక్ర వాహన)తిరిగి ప్రవేశ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గత ఐదేళ్ళ కాలంలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎవరికైనా అనారోగ్యం వస్తే వారిని మనుషుల భుజాలపైన లేదా డోలీలపై మోసుకుని రావడం నిత్యం మనం మీడియాలో చూస్తున్నామని అన్నారు.ఇకపై అలాంటి పరిస్థితి లేకుండా ఫీడర్ అంబులెన్సులను అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు.గర్భిణీలు,చిన్నారులు లేదా గిరిజన ప్రాంతాల ప్రజలు ఎవరూ పౌష్టికాహార లోపంతో చనిపోకుండా నివారించేందుకు ఈప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎఎన్ఎంలు అందుబాటులో ఉండేవారని కాని గత ప్రభుత్వం ఆవిధానానికి స్వస్తి చెప్పడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున వారి ఆరోగ్య పరిరక్షణకు 544 ఎఎన్ఎంలను ఆశ్రమ పాఠశాలల్లో నియమించేందుకు తగిన దస్త్రంపై మంత్రి సంధ్యారాణి తొలి సంతకం చేశారు.గతంలో సాలూరు నియోజకవర్గంలో దేశంలోనే గుర్తింపు పొందిన గిరిజన గర్భిణీల స్త్రీల వసతి గృాఎహం ఉండేదని గుర్తు చేశారు.మరలా అలాంటి వసతి గృాఎహాలను వివిధ గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.త్వరలో ఐటిడిఏలు, ఐసిడిఎస్ ప్రాజెక్టులను పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు చర్యలు తీసుకుని తద్వారా ప్రజలకు ముఖ్యంగా గిరిజనులు, మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి సంధారాణి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్యం,తాగునీరు,రహదారులు,పౌష్టికాహార లోప నివారణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వాటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడం జరుగుతుందని గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.గత ఐదేళ్ళ కాలంలో గిరిజనులు,మహిళలు ఎదుర్కొన్న సమస్యలు పునరావృాఎతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.
ఈకార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ మరియు డైరెక్టర్ జెవి మురళి,గురుకుల సొసైటి కార్యదర్శి సదా భార్గవి,గిరిజన సంక్షేమశాఖ ఇఎన్సి శ్రీనవాస్,ఎండి జిసిసి సురేశ్ తదితర అధికారులు మంత్రి సంధ్యారాణికి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంకా ఈకార్యక్రమంలో పలువురు గిరిజన సంక్షేమం,స్త్రీశిశు సంక్షమ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ భవనాన్ని జగన్ ఇల్లుగా చూపించడం మానుకోండి



విజయవాడ : రుషికొండ భవనాల చుట్టూ వస్తున్న వార్తలపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. ఆ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం మానేసి, దానిని ఇంకా జగన్‌మోహన్‌రెడ్డి ఇల్లుగానే చిత్రీకరించడాన్ని మానుకోవాలని టీడీపీ నేతలకు సూచించారు. విశాఖను తాము ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలని అనుకున్నామని కానీ, అనేక అడ్డంకులు సృాఎష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలించాలని అనుకున్నామని, ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసిన తర్వాత రుషికొండలో భవనాలు నిర్మించినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ ధనం దుర్వినియోగం గురించి మాట్లాడాల్సి వస్తే 2014 నుంచి 2019 వరకు జరిగిన దానిపైనా మాట్లాడాల్సి వస్తుందని పేర్కొన్నారు. తాము ఇప్పుడే విమర్శలు చేస్తే అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక చేస్తున్నామని అనుకుంటారనే అలాంటి విషయాల జోలికి పోవడం లేదని తెలిపారు. నగరానికి రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్, లేదంటే ఇతర ముఖ్యులు వస్తే ప్రైవేటు హోటళ్లలోనో, మరెక్కడో ఉంచాల్సిన పరిస్థితి వస్తోందని, ఇప్పుడు రుషికొండ భవనాలను వారి ఆతిథ్యానికి వాడుకోవచ్చని వివరించారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డికి హైకోర్టు నోటీసులు



అమరావతి.... ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి సహా 12 మందిపై మాజీ జడ్జి రామకృాఎష్ణ.. హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని, తనకు తగిన రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో జరిగిన అవినీతి, అక్రమాలను బయటపెట్టినందుకు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని, కావున తనకు రక్షణ కల్పించాలని రామకృాఎష్ణ కోరారు. తన పిటిషన్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడు ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి సహా 12 మంది పేర్లను మాజీ జడ్జీ రామకృాఎష్ణలో పిటిషన్‌లో పేర్కొన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు, అవినీతి బట్టబయలు చేసినందుకు నన్ను ఎంతో వేధించారు. పెద్దిరెడ్డి, ఆయన సోదరులు, అనుచరులు రాత్రంబవళ్లు వేధింపులకు గురి చేశారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలోని మా ఇంటిపై దాడి కూడా చేశారు. పోయిన అంటే మే 27న ఫోర్జరీ సంతకాలతో ఒకరు తనపై తప్పుడు ఫర్యాదు కూడా చేశారు. దాని ఆధారంగా నాపై కేసు కూడా నమోదైంది. నాపై నమోదు చేసింది తప్పుడు కేసంటూ సీఎస్ సహా ఎస్పీని ఆశ్రయించినా వారు పట్టించుకోలేదు అని గతాన్ని గుర్తు చేసుకున్నారాయన.

## నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం



జె. పంగులూరు, మేజర్‌న్యూస్ : ఐదేళ్ళ జగన్ పాలనలో రాష్ట్రంతో పాటు ప్రకాశం జిల్లా అభివృద్ధిలో అంధకారంలోకి వెళ్లిందని, ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో వరుసగా 5వ సారి విజయదుందుభి మోగించిన గొట్టిపాటి రవికుమార్ ముప్పవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రికి నియోజకవర్గ నలుమూలల నుండి కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలియజేశారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు పలువురు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో ఉమ్మడి ప్రకాశంజిల్లా అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, గుండ్లకమ్మ జలాశయానికి గేట్లు నిర్మించకుండా లక్షలాది ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందకుండా ముఖ్యంగా 2 వేల జాలర్ల కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. జిల్లాలో ఉన్న వెలిగొండ, యర్రం చిన్న పోలిరెడ్డి, భవనాసి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ట్రూ అప్, సర్ చార్జీ, ఫిక్సిడ్ చార్జీల పేరిట గత ప్రభుత్వం 9 సార్లు సామాన్యుడిపై మోయలేని భారం మోపి విద్యుత్ రంగాన్ని నాశనం చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో రైతులు విద్యుత్ కోసం సబ్ స్టేషన్లు ముట్టడించి రోడ్లపై ధర్నాలు చేశారని కానీ ఇప్పుడు మన ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణయుగం కానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ లెక్కలు తేలుస్తాం

- రాష్ట్రానికి మంత్రిని అయినా.. అనంతపురం జిల్లాకు కూలీనే
- తాగు, సాగునీటి కోసం జరిగిన పోరాటాల మధ్య తను పెరిగిన వ్యక్తిని
- ఉమ్మడి జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం: అనంతపురం జిల్లాను అన్నిరంగాల్లో అభివృాఎద్ధి చేస్తానని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. తాను రాష్ట్రానికి మంత్రిని అయినా.. అనంతపురం జిల్లాకు కూలీనేనని తెలిపారు. తాగు, సాగునీటి కోసం జరిగిన పోరాటాల మధ్య తాను పెరిగానని చెప్పారు. జిల్లా ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని అన్నారు. జిల్లా రైతాంగాన్ని ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా కృాఎషి చేస్తానని మాటిచ్చారు. జిల్లా ప్రజల నమ్మకానికి మించి పని చేస్తానని అన్నారు. ఆర్థిక మంత్రిగా అత్యంత బరువు బాధ్యతలు మోయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ ఖజానాకు సంబంధించి ఇంతవరకు లెక్కలు చూడలేదని అన్నారు. లెక్కలు చూస్తే అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో లెక్కలు చూడాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలి.. అభివృాఎద్ధి పరుగులు పెట్టించాలని కోరారు. ఇదే ఆశయంతో మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.

## ఈ ఏడాది ఖైరతాబాద్ 70 అడుగుల వినాయకుడు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏకాదశిని పురస్కరించుకొని ఖైరతాబాద్ గణపతి విగ్రహ తయారీకి అంకురార్పణ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. వినాయకచవితి సందర్భంగా హైదరాబాదులోని ఖైరతాబాద్ లో ప్రతిష్ఠించే మహా గణపతి విగ్రహానికి దేశవ్యాప్త గుర్తింపు ఉంది. భారీతనంలోనూ, ప్రజాకర్షణ విషయంలో ఖైరతాబాద్ గణపతికి సాటి లేదు. అందుకే ప్రతి ఏటా ఖైరతాబాద్ లో గణపతి విగ్రహం ఎత్తు ఎంత అనే అంశంపై అత్యంత ఆసక్తి నెలకొంటుంది. ఇక, ఈసారి వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠాపన చేసే విగ్రహ నిర్మాణం కోసం నేడు ఘనంగా కర్ర పూజ నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్మల ఏకాదశి నాడు కర్ర పూజ నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. కర్రపూజ అనంతరం విగ్రహాన్ని ఇక్కడే రూపొందిస్తారు.

# చంద్రబాబు తలుచుకుంటే ఏపీకి స్పెషల్ స్టేటస్

- ఎన్డీఏ కూటమి టీడీపీ మద్దతుపైనే ఆధారపడి ఉందన్న వైసీపీ నేత
- కూటమి సభ్యుడిగా బీజేపీ నేతలను సులభంగా కలవొచ్చని వెల్లడి

దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృాఎష్ట్యా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇప్పుడు మాత్రమే సాధ్యమని వైసీపీ నేత విజయసాయి రెడ్డి అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిజంగా స్పెషల్ స్టేటస్ తేవాలని అనుకుంటే ఇదే సరైన సమయ మని పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడం, ఆ కూటమి మొత్తం టీడీపీ మద్దతుపై ఆధారపడడం కలిసి వచ్చే అంశమని చెప్పారు. అధికార కూటమిలో సభ్యుడిగా బీజేపీ నేతలను సులభంగా కలిసేందుకు చంద్రబాబుకు వీలు కలుగుతుందని అన్నారు. ఈమేరకు విజయసాయి రెడ్డి సోమవారం ట్వీట్ చేశారు. నిజంగా చంద్రబాబు సంకల్పిస్తే ఏపీకి ప్రత్యేక హోదా తీసుకురావడం ఇప్పుడున్న పరిస్థితుల్లో కష్టం కాదని అన్నారు. దీనికి కావాల్సిందల్లా నిజమైన సంకల్పం మాత్రమేనని వివరించారు.

1960ల్లో నార్మన్ బోర్లాగ్ నాయకత్వంలోవచ్చిన హరిత విప్లవం తో వరి, గోధుమ లాంటి పొట్టి పంటలను ఏళ్ల తరబడి సాగు చేయడంతో నేలలు నిస్సారమై ఎడారీకరణకు బీజాలు పడ్డాయి. సహజ విపత్తులు లేదా మానవ కృత్రిమ కార్యాల వల్ల సారవం తమైన నేల నిర్వీర్యం, నిస్సారం కావడాన్ని ఎడారీకరణగా పేర్కొంటారు. 1970ల్లో వచ్చిన స్వల్పకాలిక వరి వంగడాల సాగుతో దిగుబడులు పెరిగినా, నాణానికి మరో వైపులా సారవంతమైన వ్యవసాయ నేలలు క్రమంగా నిస్సారమైన ఎడా రులుగా మారే ప్రమాదపు అంచున ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూపీ, పంజాబ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి గంగా పరివాహక ప్రాంతాల్లో 5 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ క్షేత్రాలు ఎడారీకరణకు చేరువలో ఉన్నాయని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. అవగాహన లేమి, అశాస్త్రీయ సాగు పద్ధతులతో సారవంతమైన నేల్లు నిస్సారమైన ఎడారి

## భూ నాణ్యతను పునరుద్ధరించాలి

భూములుగా మార్పుటతో కరువుకాటకాలు పెరుగుతున్నాయని గమనించిన ఐరాస ప్రతి ఏటా 17 జూన్న 'ప్రపంచ ఎడారీ కరణ, కరువు వ్యతిరేక పోరు దినం' పాటించడ జరుగుతున్నది. ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక పోరు దినం-2024 నినాదంగా "ధరణి కోసం ఐక్యత. మన వారసత్వం. మన భవి ష్యత్తు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. అంతే కాకుండా లింగ సమానత్వం సాధిస్తూ మహిళలకు భూ హక్కుల కల్పన, ఎడారీకరణ/కరువు కట్టడి చేయాలని ఐరాస ఆరాట పడుతున్నది. 05 జూన్ 2024న నిర్వహించిన 'ప్రపంచ పర్యా వరణ దినం-2024' థీమ్గా కూడా "భూ పునరుద్ధరణ, ఎడారీ కరణ మరియు కరువు నివారణ" అనబడే అంశాలను తీసుకో వడం గమనించాలి. భూగోళంపై ఉన్న నేలల్లో 40 శాతం వరకు నీటి వసతులు లేని బీడు భూమిలే (డ్రై లాండ్స్) ఉన్నా యని, ఈ భూముల్లో 2 బిలియన్ల ప్రజలు జీవిస్తున్నారని అం చనా. ప్రపంచవ్యాప్తంగా 12 మిలియన్ ఘనపు కిలోమీటర్ల శు ష్క భూములు (అరిడ్ లాండ్స్) ఎడారీకరణకు లోనౌతాయని, దాదాపు 20 శాతం బీడు భూములు క్షీణత(డీగ్రేడేషన్)కు గురి అయ్యాయని గణాంకాలు వివరిస్తున్నాయి. భూగోళంపై ఉన్న 20 శాతం నేలల్లో సగం వరకు ఎడారీకరణ ప్రమాదపు అంచు న ఉన్నాయని, ప్రతి ఏటా 12 మిలియన్ హెక్టార్ల సారవం తమైన నేల ఎడారీకరణ ఉచ్చులో పడుతున్నదని తేలింది. ఈ అవాంఛనీయ సంక్షోభ ఫలితంగా 3 బిలియన్ల ప్రజలు ఆహార కొరతతో పేదరికంలోకి నెట్టబడడం జరుగుతున్నది. ఈ దుష్పరిణామాల వల్ల ఒక బిలియన్ ప్రజల ఆకలి చావులు పెరుగుతాయని పేర్కొనబడింది. సత్వరమే మానవ సమాజం మేల్కొని ఎడారీకరణకు అడ్డుకట్టవేయని యెడల రాబోయే 25 ఏండ్లలో 12 శాతం ఆహార ఉత్పత్తి పడిపోయి, 30 శాతం ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడం, పేదరికం పెరగడం జరిగి, ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించడం వీలుకాని దుస్థితి వస్తుందని గమనించాలి. 2030 వరకు 350 మిలియన్ హెక్టార్ల నిస్సార ఎడారి భూముల నాణ్యతను పునర్ ప్రతిష్టాపన చేయడంతో దాదాపు 26 గీగా టన్నుల గ్రీన్హౌజ్ వాయువులు వాతావరణలోంచి తొలగించబడుతాయని అంచనా వేస్తున్నారు. ఎడారీరకణను కట్టడి చేయడంతో వ్యవసాయం, వ్యవసాయ ఆధార ఉపాధులు, అనుబంధ పరిశ్రమలు, పోషకాహార లభ్య త, నీటి లభ్యత, జీవ వైవిధ్య పరిరక్షణ పెరిగి వాతావరణంలో సకారాత్మక మార్పులకు పుణాది పడుతుంది. ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు పంట మార్పిడి పద్ధతులు, పరిమిత పట్టణ కరణ, విచక్షణాయుత ఎరువులు/ పురుగు మందులు వాడకం లాంటి అనేక చర్యలు ఎడారీకరణను అడ్డుకుంటాయి. సారవం తమైన నేలలు మానవాళి ఉనికికి ప్రతిరూపాలని తెలుసు కొం టూ, గ్రీన్హౌజ్ వాయువులను నియంత్రిణ చేయడమే కాకుండా మొక్కలు, జంతువులు, మానవాళిని సుసంపన్నం చేయడానికి ఎడారీకరణకు ఆనకట్ట వేయబడుతుంది. ఈ నేలలకు పోష కాలను అందిస్తూ, వెంటనే సారాన్ని అందించని యెడల వ్యవ సాయ యోగ్యతను కోల్పోయి, వ్యవసాయ వినియోగానికి పనికి రాకుండా శుష్క భూములుగా మారిపోతాయని గమనించాలి. సకాలంలో స్పందించని యెడల కొంత కాలానికి నేల నాణ్యత క్షీణించి, క్రమంగా వ్యవసాయ దిగుబడులు పూర్తిగా తగ్గి, శాశ్వితంగా కోలుకోలేని దుస్థితికి చేరుతూ ఎడారులను తలపి స్తాయి. నేలను అత్యాశతో సాగుకు వాడితే పర్యావరణ కాలు ష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, జీవ వైవిధ్య వినాశనం, అంటువ్యాధులు ప్రబలడం జరుగుతాయి. దీని పర్యవసానంగా నీటి కొరత, జీవన భృతి కోల్పోవడం, ప్రకృతి విపత్తులు కూడా జరగవచ్చు. కృత్రిమ ఎరువులు అధికంగా వాడడం , విచక్షణా రహిత రసాయనాల వాడకం, అధిక నీటి వినియోగంతో దిగుబడులు పెరిగి ఆహార భద్రత సుసాధ్యమైనప్పటికీ ఏకకాలంలో ఎడారీకరణ కూడా పెరగడం విచారకరం. నేలలోని సారాన్ని అనేక ఏండ్లుగా దురాశతో వాడుతూ, దిగుబడులను పెంచుకునే ప్రయత్నాలలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడంతో నేలలోని హిత సూక్ష్మజీవులు, ఇతర జీవులు నశించడంతో సారవంతమైన నేలలు క్రమంగా నిస్సారమై ఎడారీకరణకు చేరువ కావడం చూస్తుండగానే జరిగిపోయింది. నేల ఎడారీకరణ, నేల కోత, నేల నాణ్యతలో క్షీణతలు కాలక్రమంలో జరగడం వాస్తవ అనుభవంగా గుర్తిస్తున్నాం. అడవుల నరికి వేత, పచ్చిక బయళ్లు / చెట్టు చేమల్ని తొలగించడం, పశుగ్రాస వినియోగం, వ్యవసాయ క్షేత్రాల విస్తరణ, రోడ్ల నిర్మాణం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ లాంటి మానవ ఆధునిక క్రియలు ఎడారీకరణను అనేక రెట్లు పెంచడం జరిగింది. అత్యాధునిక యంత్రాల వినియోగం, ఒకే రకమైన పంటలు వేయడం, నేల నాణ్యతను అతిగా పీల్చడం, నేల కాలుష్యం లాంటి కారణాలతో నాణ్యమైన నేలలు నిస్సారమై ఎడారులను తలపించుట ప్రారంభమైంది.

మానవ కనీస అవసరాలైన కూడు, గుడ్డ, గూడులను అందించుటలో సారవంతమైన నేలలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయని, నేల సారాన్ని కాపాడడమంటే జీవన ప్రమాణాలను పెంచుకోవడమే అని భావిద్దాం. నాణ్యమైన మట్టి సువాసనను ఆశ్వీరాదిస్తూ, పిడికిళ్లోకి తీసుకొని ముద్దాడుదాం.

# ఎన్నికల కౌంటింగ్ అవకతవకలు యాదృచ్ఛికమా? ఉద్దేశ పూర్వకమా?

● ప్రజల అభిప్రాయలకు వేదికగా మారని ఎన్నికలు ● అధికార, ప్రతి పక్షాలు ఎన్నికల నియమావళియదేశ్చ ఉల్లంఘన ● ప్రధాని మోడీ కొంత శృతిమించి ఒక మతాన్ని టార్గెట్ చేసి ప్రచారం ● పలు ఎన్నికల సభలలో హాట్ హాట్ గా వినిపించిన హేట్ స్పీచ్ లు ● ఈవీఎంల వాడకంపై ఇప్పటికీ అనేక మందిలో పలు అనుమానాలు

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలలో ఒకటి. ఇక్కడ జరిగే ఎన్నికలను యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు తూస్తుంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాల ముఖ్యమైనవి. అధికారంలో ఏ పార్టీ ఉండాలి? ఏ పార్టీ ప్రతి పక్షంలో ఉండాలో ఎన్ని కల ద్వారానే ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. అయితే ఈ ఎన్నికలను వంద శాతం, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించే గురుతర భాధ్యత భారత ఎన్నికల సంఘం పై ఉంది. ఇంత పెద్ద దేశానికి ప్రశాంతంగా, విమర్శలకు అతీతంగా ఎన్నికల నిర్వాహించటం మామూలు విషయం కాదు. 1950 నుండి మొన్న జరిగిన (2024)ఎన్నికల వరకు అక్కడక్కడ చిన్నపాటి చెదురుమదురు సంఘటనలు మినహా మొత్తానికి మన ఎన్నికల సంఘం అతి సమర్థవంతంగా ఎ్నకలు నిర్వహించింది. అయితే ఎన్నికల ముందు అధికార, ప్రతి పక్షాలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘి స్తూ పరస్పరం నిందెలు, ఆరోపణలు చేసుకోవటం మామూలే. ఒకరిపై ఒకరు ఎన్నిక ల సంఘానికి పిర్యాదులు చేసుకోవటం కూడా సహజమే. ఈ సారి మొత్తం 7 దఫా లుగా ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికల్లో అధికార పక్ష నాయకుడు మోదీజీ కొంత శృతిమించి ఒక మతాన్ని టార్గెట్ చేసి, పలు ఎన్నికల సభలలో హేట్ స్పీచ్ లు ఇచ్చారు అన్న విపక్షాల ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు జాతీయ, అంతర్జాతీయ మీడియా విశ్వవ్యాప్తం చేశాయి. అయితే మన ఎన్నికల సంఘం ఈ తీవ్రమైన ఆరోపణలను పెద్దగా పట్టించుకోలేదు. అలాగే లోకసభ ఎన్నికల్లో ఈవీఎంల వాడకంపై పలు అనుమానాలను వ్యక్తం చేశాయి. అందుకు అనుగుణంగా విపక్షాలు నిరసన దీక్షలు చేశారు. సుప్రీం కోర్టులో కేసులు వేశారు. సుప్రీం కోర్టు, ఎన్నికల సంఘం ఈ ఆరోపణలన తోసిపుచ్చాయి. మొదట వెల్లడించిన పోలైన ఎన్నికల శాతానికి, ఆతరువాత కొన్ని రోజులు అసాధారణంగా సమయం తీసుకొని ప్రకటిం చిన చిన పోలింగ్ శాతాలలో భారీగా వ్యత్యాసం ఉండటంతో పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఎన్నికలో సంఘం ఎన్నికల ఫలితాల విడుదల చేయటంలో జరిగిన జాప్యానికి విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి.

ఆవిషయం అలా ఉండగా! వెల్లడైన ఓట్ల ఫలితాలలో అనుసరించిన పద్ధతులు ముఖ్యంగా మొత్తం లెక్కించిన ఓట్లు, పోలైన ఓట్ల మధ్య తేడాలు ఉండటంతో ఫలితాలు అధికార, ప్రతి పక్ష సభ్యుల గెలుపు, ఓటములను ప్రభావితం చేశాయి.

ఈ ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణల చాలా బలంగా సోషల్ మీడియాలో గుప్పు మంటున్నాయి. కౌంటింగ్ కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్లో గణాంకాలను ఉట్టికిస్తూ న్యూస్ వెబ్సైట్ లో ఇండిపెం డెంట్ జర్నలిస్ట్ పూనమ్అగర్వాల్ 'ది వైర్' లో తాజాగా ప్రచురితమైన ఓ ఆర్టికల్ ఇప్పుడు సంచలనగా మారింది. చాలా నియోజకవర్గాలలో ఈవీఎంలలో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆ ఆర్టికల్ ఆధార సహితంగా పేర్కొంది. 543 నియోజకవర్గాలకు గాను డామన్ దయ్యూ, లక్షదీప్, కేరళలో అట్టింగల్ మినహా దాదాపు అన్ని స్థానాల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని ఆ ఆర్టికల్ లో పూనమ్ అగర్వాల్ ఆరోపించారు. పోలైన ఓట్లకు, లెక్కించని ఓట్లకు లెక్కలతో సామ్యం సరిపోవటం లేదని పరిశీలనలో తెలింది. ఏకంగా 140కి పైగా లోక్ సభ నియోజకవర్గాలలో ఈవీఎంలలో పోలైన ఓట్ల కంటే, లెక్కించిన ఓట్లు అధికంగా ఉన్నాయని ఈ వ్యత్యాసం 2 ఓట్ల నుంచి 3,811 ఓట్ల వరకు ఉంటుందని పూనం అగర్వాల్ తన ఆర్టికల్ లో పేర్కొన్నారు. అదేవిధంగా ఈవీఎంలలో పోలైన ఓట్ల కంటే తక్కువగా ఓట్లు లెక్కించిన నియోజకవర్గాలు కూడా అధిక సంఖ్యలో ఉన్నాయని ఆమె చెప్పారు.

**పలుచోట్ల స్వల్ప మెజార్టీతో విజయాలు:** కొన్ని నియోజకవర్గాల్లో పోలైన ఓట్లు, లెక్కింపు మధ్య 2 ఓట్ల తేడా ఉన్నదని అగర్వాల్ పేర్కొన్నారు. ఆయా స్థానాల్లో చాలా తక్కువ మార్జిన్ తో గెలుపు, ఓటమి నిర్ణయం జరిగిందని వెల్లడించారు. ఉదాహరణకు

**వాయువ్య ముంబై (మహారాష్ట్ర ):** 9,51,580 ఈవీఎం లలో ఓట్లు పోలవగా, 9,51,582 ఓట్లు లెక్కించారు. అంటే 2 ఓట్లు అధికంగా లెక్కించారు. ఈ స్థానంలో శివసేన (షిండే )వర్గం అభ్యర్థి కేవలం 48 ఓట్ల తేడాతో గెలిచారు. అలాగే...

**జైపూర్ రూరల్ (రాజస్థాన్)** 12,38,818 ఓట్లు పోలవగా, 12,37,966 ఓట్ల ను లెక్కించారు. ఇక్కడ 852 ఓట్ల తేడా కనిపిస్తుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థి 1,615 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

**కంకేర్ (ఛత్తీస్ గఢ్) :** ఇక్కడ 12,61,103 ఈవిఎం ఓట్లు పోలవగా 12,60,153 మాత్రమే లెక్కించారు .అంటే 950 ఓట్లు కౌంటింగ్ లోకి రాలేదు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి 1,884 ఓట్ల తేడాతో గెలిచారు.

**ఫారూకాబాద్ (యూపీ ):** 10,32,244 ఈవీఎం ఓట్ల పోలవగా... 10,31,784 మాత్రమే లెక్కించారు. 460 ఓట్లను లెక్కించ లేదు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి 2,678 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

**పూనం అగర్వాల్ వ్యాసంలో ముఖ్య అంశాలు:**



**ఎక్కువగా ఓట్లు లెక్కించిన -3ప్రథమ స్థానాలు:**

**1.కరీంఘంజ్ (అస్సాం)** పార్మెంటరీ నియోజక వర్గంలో లెక్కించిన ఓట్లు 11,40,349.పోలైన ఓట్లు11,36,538. ఈ రెండింటికి తేడా 3,811.

**2.ఒంగోలు(ఆంధ్ర ప్రదేశ్):** ఈ నియోజక వర్గంలో లెక్కించిన ఓట్లు 14,01,174. పోలైన ఓట్లు13,99,707. తేడా 1,467.

**3.మండ్ల(మధ్య ప్రదేశ్):** ఈ పార్లమెంటరీ నియోజక వర్గంలో మొత్తం లెక్కించిన ఓట్లు 15,31,950.కాగా పోలైన ఓట్లు 15,30,861 తేడా 1,089.

**తక్కువగా ఓట్లులెక్కించిన మొదటి 3 స్థానాలు:**

**1.తిరువళ్ళూరు** పార్లమెంటరీ నియోజక వర్గంలో (తమిళనాడు) లెక్కించిన ఓట్లు 14,13,947, పోలైన ఓట్లు 14,30,738. తేడా -16,791.

**2.కొక్రార్ఝూర్(అస్సాం)** ఈనియోజక వర్గంలో లెక్కించిన ఓట్లు 12,29,546. పోలైన ఓట్లు 12,40,306.తేడా -10,760.

**3.ధెన్కనాల్ (ఒడిశా):** ఈపార్లమెంటరీ నియోజక వర్గంలో లెక్కించిన ఓట్లు 11,84,033.పోలైన ఓట్లు 11,93,460 తేడా -9,427.

**విమర్శలు తర్వాతేనే కచ్చితంగా వివరాలు:**

ఈ విధంగా లోక్ సభ ఎన్నికలు 7 దశల వారీగా జరుగుతున్న సమయంలో ఎన్నికల సంఘం ఖచ్చితమైన పోలైన ఓట్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను వెట వెంటనే వెల్లడించ లేదు. దానితో రాజకీయ పార్టీలు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో వెల్లువలా డిమాండ్ చేసిన తర్వాతనే ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపు వివరాలను విడుదల చేయటాన్ని మనం గమనించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల లెక్కింపులో వెల్లడైన ఫలితాలు అధికార బీజేపీకి అనుచిత లాభం జరిగిందని విపక్షాల ప్రధాన ఆరోపణ. ఈ అవకతవకలపై నిష్పాక్షికంగా జుడీషియల్ పర్యవేక్షణలో విచారణ జరగాలని విపక్షాలు, కొన్ని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# వ్యక్తులను నిర్మించే విద్య కావాలి

● విలువలు లోపిస్తే సభ్య సమాజంలో తలవంపులు ● భావితరాల వారికి "తగిన విద్యను" బోధించటానికి స్వేచ్ఛ ఉన్నది ఎందరికి ● రాను రాను మృగ్యమైపోతున్న కుటుంబ విలువలు, సామాజిక విలువలు, రాజకీయ విలువలు ● ● తగిన గురు బోధనలతోనే సమాజంలో విలువల పెంపు సాధ్యం ● "తండ్రి గురు స్థానంలో ఉండి ఆచరణ ద్వారా విలువలను నేర్పించాలి

వి వి రమణ
8919862019



అమెరికా జాతీయ స్వభావం వ్యాపారం మరియు ధనార్జన, ఆంగ్లేయుల స్వభావం రాజకీయం, ఫ్రాన్స్ స్వభావం సౌందర్యోపాసన, జర్మనీ స్వభావం రాజ్యకాంక్ష ఇదే కోవలో భారత స్వభావం ఆధ్యాత్మికత. అందుకనే "మన విద్య విలువలతో కూడి ఉంటుంది". ఒక దేశం ఎంత పెద్దదైనా, ఎంత ధనం ఉన్నా , ఎంతమంది శాస్త్రవే త్తలు, సాంకేతిక నిపుణులు ఉన్న వారిలో "విలువలు" లోపిస్తే సభ్య సమాజంగా పరిగణించబడదు. ప్రపంచంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయం అయినా తక్షశిల మన అఖండ భారత దేశంలోనే ఉండేది. ఇక్కడ ఎంతోమంది ఇతర దేశాల నుండి సైతం వచ్చి మన గురువుల దగ్గర విలువలతో కూడిన విద్యను అభ్యసించారు. మరి ఈనాటి మన గురువులు మన భావితరాల వారికి "విలువలతో కూడిన విద్యను" బోధించటానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారా...వాటిని ఆచరణతో నేర్పించగలిగేవారేవరు... విలువలతో కూడిన విద్యను విద్యార్థులు, భావితరాల వారు నేర్చుకో లేకపోతే రాబోవు సమాజము అతిపెద్ద ఉపద్రవాన్ని ఎదుర్కొంటుందని ఎంతమంది మేధావులు గ్రహిస్తు న్నారు. నేడు సమాజంలో కుటుంబ విలువలు, సామాజిక విలువలు, రాజకీయ విలువలు, మీడియా విలువలు, విద్య విలువలు ఇలా అన్ని రకాల విలువలు పతనం చెందుతూ ...ఉంది. వాటిని వ్యక్తి గమనించి మార్పు చెందుతున్నాడు.

వ్యక్తి నుండి ప్రారంభమయ్యే మార్పు అతని ఆలోచనలనుండే ప్రారంభమవుతుంది. ఆలోచన ఆచరణగా మారుతుంది, ఆచరణ అలవాటుగా, అలవాటు స్వభావంగా, ఆ స్వభావమే వ్యక్తి వ్యక్తిత్వం అవుతుంది. విలువలతో కూడిన వ్యక్తిత్వమును బోధించ డానికి గురువులు మార్గదర్శకులుగా ఉంటారు. ఇక్కడ గమనించవలసిన విషయమే మంటే గురువులు బోధన ద్వారా విద్యార్థి లేదా వ్యక్తిలో కొంతవరకు మాత్రమే విలువలు పెంపొందించగలరు. అదే ఆచరణ ద్వారా పూర్తిస్థాయిలో విద్యార్థి లేదా వ్యక్తులలో విలువలను పెంపొందించవచ్చు. కుటుంబం, సమాజం, రాజకీయం, ప్రజాస్వామ్యం, మీడియా, సంస్థలు ఇలా అనేక రంగాలలో గురువులు అందులో భాగంగా ఉండి విద్యార్థికి విలువలతో కూడిన విద్యను ఆచరించి నేర్పించలేదు కదా. బోధించడం మాత్రమే చేయగలరు. మరి వ్యక్తికి లేదా విద్యార్థికి పూర్తిస్థాయిలో ప్రతిరంగంలో విలువలను ఆచరించి నేర్పే గురువు ఎవరు...

కుటుంబ విలువల గురించి చెప్పాలంటే.. పాశ్చాత్య దేశాలలో వివాహం ఇద్దరు వ్యక్తు ల మధ్య జరుగుతుంది. భారతదేశంలో వివాహం రెండు కుటుంబాల మధ్య జరుగు తుంది. అందుకే భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాతి గాంచింది. కుటుంబంలో సామరస్యం, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ఒకరి భావాలను ఒకరు గౌరవించుకోవడం, ఒకరి మేలు గురించి మరొకరు ఆలోచించడం అవసరం. ప్రతివారు తామే గొప్పని, తాను చెప్పినట్లే మిగిలిన వారు వినాలని, ఇతరుల అభిప్రాయాలను గౌరవించకపోవడం, ఇలా ఉంటే సామరస్యం సాధ్యం కాదు. మరియు కుటుంబం విచ్ఛిన్నం అవుతుంది. మరి కుటుంబ విలువలు పెంపొందించాలంటే సభ్యులందరూ కలిసి భోజనం చేయ డం, కలిసి చర్చించుకోవడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ఇలా ఉన్న కుటుంబం విలువలతో కూడినట్లు భావించాలి. ఈకుటుంబం పెద్దఇక్కడ " "గురువు" పాత్ర పోషించి ఆచరణతో చూపించాడు. ఈ కుటుంబంలోని విద్యార్థి లేదా వ్యక్తి కుటుంబ విలువలను ఆచరణ ద్వారా నేర్చుకున్నట్లు భావించాలి. పాఠశాలలో గురు వు బోధన ద్వారా కుటుంబపెద్దైన "తండ్రి గురు స్థానంలో " ఉండి "ఆచరణ ద్వారా విలువలను నేర్పిస్తున్నారు" . ఇంత మంచి విలువలను ఆచరణ ద్వారా అభ్యసించిన ఆ విద్యార్థి ఓ మంచి కుటుంబాన్ని సమాజానికి అందించగలరు. ఇక్కడ మంచి గురువు తండ్రి మరియు కుటుంబ సభ్యులే అవుతారు.

సామాజిక విలువలను గమనించినట్లయితే ఒక సమాజం ఆమోదించిన అంగీకరిం చిన ,ఆదర్శలు , నియమాలు, ప్రవర్తనలనే సామాజిక విలువలు అంటారు. "మంచి విలువలు గల వ్యక్తుల వలనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది". దేశం యొక్క అభివృద్ధి "విలువలతో" ముడిపడి ఉన్నది. మంచి విలువలు గల వ్యక్తులే దేశ ఆర్థిక అభివృద్ధికి ఆధారం. అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర ఇదే తెలియజేస్తుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సర్వనాశనమైన జర్మనీ, జపాన్లు రెండు దశాబ్దాలలోనే మళ్లీ శక్తివంతమైన దేశాలుగా అభివృద్ధి చెందాయి. ఇది ఎలా సాధ్యం అంటే కేవలం "సామాజిక విలువలను" బాధ్యతగా పాటించడం ద్వారా మాత్రమే సాధ్యం.

ఈ సామాజిక విలువల బోధన పూర్తిస్థాయిలో క్లాస్ రూమ్ లో బోధించే ఉపాధ్యా యుడే అయినప్పటికీ ..సమాజంలో ఉన్నత పదవులలో ఉన్నవారు "విలువలను ఆచ రణ ద్వారా" సమాజంలో ఉన్న వ్యక్తులకు నేర్పించాలి. పట్టణ లేదా మండల స్థాయి సమాజంలో పదవులలో ఉన్న వారిని మిగిలిన వ్యక్తులు అనుకరిస్తుంటారు. ట్రాఫిక్ ను నియాత్రిస్తున్న ప్రదేశంలో... ఆ సమాజంలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి తన కారును రోడ్డు మధ్యలో ఆపి తన హెూదాను ప్రతిరోజు ప్రదర్శిస్తుంటే ..ట్రాఫిక్ ని నియంత్రిస్తున్న చిన్న ఉద్యోగి భయంతో ఆ పదవిలో ఉన్న వ్యక్తిని ఏమీ అనలేని స్థితిలో ఉండి పోతే, అది గమనిస్తున్న వ్యక్తులకు సామాజిక విలువల బాధ్యతను ఏ విధంగా నేర్పించినట్లు అవుతుంది. ఆ హెూదాలో ఉన్న వ్యక్తి సామాజిక విలువలు నేర్పే గురువు అవ్వలేడు కదా. ఆ హెూదాలో ఉన్న వ్యక్తి ట్రాఫిక్ రూల్స్ ని పాటించి తన కారును పార్కింగ్ ప్లేస్ లో ఉంచినట్లయితే అతన్ని గమనిస్తున్న వ్యక్తులకు మరి యు ఆ ప్రాంతం వారికి "సామాజిక విలువలు నేర్పించే గురువు ఆ హెూదాలో ఉన్న వ్యక్తే" అవుతాడు కదా. ఇది విలువలతో కూడిన బాధ్యత. నేడు సమాజంలో చాలా మంది గురువులు కాలేక పోతున్నారు. వీరిని దారిలో పెట్టవలసిన బాధ్యత ఆ హెూదా ఇచ్చిన వారిదే. దేశంలో అన్ని రంగాలలో విలువల పతనాన్ని గమనిస్తు న్నాము. ఎడ్యుకేషన్ విధానాలలో కూడా విలువలు తగ్గిపోతున్నాయి. ర్యాంకుల కోస మే విద్యను ప్రోత్సహిస్తున్నారు. మార్కుల కోసమే చదివిస్తున్నారు. తల్లిదండ్రులకు " విద్య విలువలు" అర్థమవ్వడం లేదు. స్వాతంత్రం వచ్చినప్పటి కంటే నేడు మన దేశంలో అక్షరాస్యత రేటు పెరిగింది. ప్రస్తుతం 70 శాతం కంటే ఎక్కువే. అయిన ప్పటికీ అవినీతి కూడా పెరిగింది. విద్యావంతులు, అక్షరాస్యత రేటు పెరిగితే అవినీతి తగ్గాలి కదా. మరి ఎందుకు పెరిగింది. విలువలతో కూడిన విద్య లేనందునే.

విద్య ప్రధాన లక్ష్యం "విలువలను పెంపొందించడమే". విలువలు లేని వ్యక్తి విలువ లు లేని వ్యక్తి గానే మిగిలిపోతాడు. విద్య ద్వారా వ్యక్తి యొక్క శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక, వికాసం జరుగుతుంది. భారతదేశానికి "వ్యక్తులను నిర్మించే విద్య" కావాలన్నారు స్వామి వివేకానంద.

"సంస్కారం అభావేన సాక్షారో భవేత్ అంటే సంస్కారం లేని అక్షరాస్యుడు రాక్షసుడు తో సమానము. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ "విద్య విలువ లు" నేర్పించగలుగుతున్నార. తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమ బదులుగా మితి మీరిన "మోహం " పెంచుకొని మా పిల్లలను కష్టం నేర్పించకండి, విలువలు నేర్పించ కండి, వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేము అని అంటున్నా రు. మా పిల్లలకి మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలి అని ఉపాధ్యాయులను అడుగుతున్నారు.

ప్రేమ అంటుంది మా పిల్లలకు మంచి విలువలు నేర్పించండి అని , మోహం అంటుంది మా పిల్లలకు సుఖం ఇవ్వండని, ప్రేమ అనేది కరుణ, మోహం అనేది అహంకారం, ప్రేమ అంటుంది నా పుత్రులకు దేవుడు అన్ని ఇవ్వాలని, కానీ మోహం అంటుంది నా పుత్రుడుకు నేను అన్ని ఇవ్వాలని, ప్రేమ ఉంటుంది నా పుత్రుని చూసి నేను గర్వపడాలని, మోహం అంటుంది నన్ను చూసి నా పుత్రుడు గర్వ పడాలని, ప్రేమ ముక్తినిస్తుంది, మోహం బందిస్తుంది. ఆ మోహం కారణంగానే నేడు పోటీ ప్రపంచంలో మీ పిల్లలను కష్టపడి పైకి రావాలని చెప్పకుండా, వాళ్ళని మీరే మోసుకొని పోటీ ప్రపంచంలో పరిగెత్తుతున్నారు. ఇది ఎక్కడి న్యాయం. కాబట్టి మీ పిల్లలపై ఉన్న మోహాన్ని వదిలిపెట్టి ప్రేమను చూపండి.

ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశా బ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయింది. ఈనాడు విలువలు కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసు లతో లాఠీ దెబ్బలు తినే పరిస్థితి ఎదురవవచ్చు .అందుకనే"మా పిల్లలకు విలువలు నేర్పించండి 'అనిగురువులను అడగండి. తరువాత చదువు దానంతట అదే వస్తుంది.

అబ్రహం లింకన్ ఒకప్పుడు అమెరికా అధ్యక్షుడు. తన బిడ్డను బడిలో చేరుస్తూ ఆ బిడ్డకు ఎలాంటి విలువలు నేర్పాలని తాను కోరుకున్నారో ఒక లేఖలో రాసి ఉపాధ్యాయుడికి పంపించాడు. అందులో ...ఈ లోకంలో అందరూ న్యాయబద్ధులు, సచ్ఛిలురు కాదనే వాస్తవాన్ని మా పిల్లవాడికి చెప్పండి. అంతేకాదు ప్రతి యోగ్యుడిలో ఒక నాయకుడు ఉంటాడని చెప్పండి. రాజకీయ నాయకులలో స్వార్థపరులతో పాటు అంకితభావం కలవారు ఉన్నారని చెప్పండి. దగా కూరులతోపాటు ధిరోదాత్తులు ఉన్నారని తెలపండి. శత్రువులతో పాటు నిజమైన మిత్రులు ఉంటారని భోదించండి. కష్టపడే మనస్తత్వాన్ని అలవాటు చేయండి. అసూయ, ద్వేషాలను దూరం చేయండి. ఇలా అనేక విలువలను నేర్పించమని కోరాడు. ఈనాటి తల్లిదండ్రులు గురువుల వద్ద వెళ్లి మార్కులు, ర్యాంకులు తప్ప ఏమీ కోరడం లేదు. తుచ్ఛం.

రాజకీయ రంగంలో విలువలను మనం గమనించినట్లయితే ప్రజాసేవకు రాజకీయ రంగం ఒక మార్గం. "విలువలతో కూడిన రాజకీయం ఉండాలి" అని గాంధీజీ ప్రభో దించారు. ఇప్పటికంటే గతంలో నిస్వార్థపరులైన రాజకీయ నాయకుల సంఖ్య ఎక్కువ గా ఉండేది. స్వార్థం కోసం పార్టీలు మారే వారి సంఖ్య తక్కువగా ఉండేది. ప్రభుత్వ నేతలు విలువల గలవారైతే దేశానికి మంచి జరుగుతుంది. రాజకీయంలో రావాలని వాటిలో విలువలు పెంచాలని డాక్టర్ అబ్దుల్ కలాం భావించేవారు. రాష్ట్రపతి పదవికి ఆయన ఎంత వన్నెతెచ్చారో మనమందరం చూసాం. రాజకీయాల విలువలను ఆచం ణ ద్వారా భావితరాల వారికి నేర్పిన వారిలో ఆయన కూడా ఒక గురువే.

"నీవు ఒక వ్యక్తిని మార్చు దలుచుకుంటే అతనికి ఉపన్యాసాలు ఇవ్వకు. అతనితో కలిసి పని చెయ్" అన్నారు స్వామి వివేకానంద. ఇది కద నిజమైన రాజకీయ విలు వ. క్లాస్ రూమ్ లో గురువులు బోధించే రాజకీయ విలువలకు బయట కనబడే రాజ కీయ విధానాలకు పొంతనే లేదు. సిద్ధాంతం పరంగా ఒక పార్టీ మరొక పార్టీపై విమ ర్శించుకోవడం సహజాం. కానీ నేడు సిద్ధాంతం పరంగా విమర్శ లు చేసుకోకుండా పూర్తిస్థాయిలో వ్యక్తిగత ద్వేషాలతో విమర్శకులకు దిగుతున్నారు. వీటిని భావితరాల విద్యార్థులు గమనిస్తున్నారని అనుకోవడం లేదు. భావితరాల వారు వీళ్లను అనుకరిస్తారని రాజకీయ విలువల పతనం అవుతున్నాయని పార్టీ వాళ్ళు గమనిం చా లి. మీడియాను అడ్డుపెట్టుకొని హెచ్చరికలు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు పగ తీర్చు కోవడం కోసమే అధికారం కోసం పోటీపడుతున్నట్లుగా మీడియా ముందు మాట్లాడు తున్నారు. పార్టీ నాయకుల దృష్టిలోకి పడేందుకు ఆ పార్టీ అభ్యర్థులు ఎదుటి పార్టీ అభ్యర్థులకు వ్యక్తిగత ద్వేషాలతో కూడిన విమర్శలక దిగుతున్నారు. మీడియా సమక్షం లో ప్రజలందరూ వినేటట్లుగా మరియు అదే విధానం క్రింది స్థాయి నాయకులు అనుసరించే విధంగా వీళ్ళు వ్యక్తిగతంగా తిట్టుకుంటున్నారు,అల్లర్లు చేస్తున్నారు.

రాజకీయ విలువలను కాపాడేందుకు ఆయా పార్టీ లీడర్స్ తమ తమ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేయాలి. సిద్ధాంతాల పరంగా మాత్రమే విమర్శలు చేసే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలి. నోరు హద్దు దాటితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని భావితరాల వారికి "రాజకీయ విలువలు ఆచరించే గురువుగా మారాలి". ఈ విషయంలో "నిజమైన గురువులు పార్టీ లీడర్లే అవ్వాలి". చట్టాలను సవరించి నోరు అదుపులో లేని వారికి మీడియాను అడ్డుపెట్టుకొని వ్యక్తిగత విమర్శలు చేసే వారికి కోర్టులు తక్షణ శిక్ష విధించే విధంగా ఉండాలి.

అన్ని రంగాలలో విలువలను ఆచరణాత్మకంగా చేసి భావితరాల వారికి గురువుగా మారాలి. విలువలతో కూడిన మీడియాను మనం చూసినట్లయితే సాంకేతికత పెరి గిన ఈ కాలంలో మీడియా అత్యంత శక్తివంతంగా సమాజాన్ని ప్రభావితం చేసే సాధ నం. ఇక్కడ సమాజంలోవిలువలను పాటిస్తూ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, నిజాయి తీగా, నిస్వార్థంగా, వ్యవహరించి ఆచరణాత్మక విలువలను ప్రజలకు అందించాలి. స్వీయనేంత్రణ పాటిస్తూ ప్రజా ప్రయోజనం, దేశ ప్రయోజనం కోసం పాటుపడాలి. విలువల కోసం పాటుపడే పాత్రికేయుల సంఖ్య చానల్లో, పత్రికల సంఖ్య పెరగాలి. భావితరాల వారికి "విలువలు పెంచే గురువులుగా మీడియా మారాలి" .

విలువల గురించి సుప్రీంకోర్టు 2002లో వ్యక్తులు ఉన్నతులు కావాలంటే "విలువల బోధన అవసరమని " చెప్పింది. మనదేశంలో పుట్టినంతమంది మహాను భావులు మరేదేశంలో కూడా పుట్టలేదు. అయిన విలువలను ఆచరణలో ప్రస్తుత కాలంలో చూపించలేకపోతున్నారు.

# కల్తీతో ప్రజలకు అనారోగ్యం షురూ

డా. యం. సురేష్ బాబు
9989988912

కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది, కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది. రోడ్డు పక్కన ఆహారాలు సాధ్యమైనంత వరకూ తినకపోవడమే మంచిది. దేశంలో రోజు రోజుకు ఆహార కల్తీ ఎక్కువ అయిపోతుంది. ఏది కొనాలి అన్న.. తినాలి అన్న భయపడే రోజులు వచ్చాయి. వారి వ్యాపారం పెంచుకోవాలి అని ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు, దీంతో వారి వ్యాపారమే కాదు ఆస్పత్రులు కూడా నిండిపోతున్నాయి. డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసొస్తుంది అనే చెప్పాలి. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలు కాదేది కల్తీకి అనర్హం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతూ ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామ మాత్రపు సొమ్ము నైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నకిలీ సరకులపై న్యాయ స్థానాలు స్వయంగా కేసుల్ని స్వీకరించి, మొట్టికాయలు వేసినా, అధికార యంత్రాంగం మందగమనం వీడలేదు. కల్తీ వస్తువులను విక్రయించే వారిపై దాడులు తూతూ మంత్రమే అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులు కూడా కల్తీ ఆహార వస్తువులేవీ, అసలువేవో తెలుసుకోవడం అవసరం. ఇందుకు 'భారతీయ ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ' కొన్ని చిట్కాలు సూచిస్తోంది. త్వరగా కల్తీని గుర్తించే పరీక్ష (డీ.ఏ.ఆర్.టి) పేరున వీటిని కరదీపిక పొందుపరిచింది. ఈ మధ్యకాలంలో చికెన్ లాలి పాప్, పకోడీ లో చికెన్ వేస్ట్ అయిన కాళ్ళు, స్కిన్, ప్రేగులు కలపడం సాధారణం. హై వే డాబా లో మాంసంలో కుళ్ళినవి పెడుతున్నారని, చికెన్ బిర్యానీ బదులు కుక్క బిర్యానీ పెడుతున్నారని ఇలా చాల వార్తలు చదువుతూనే ఉన్నాం. ఒక్క మాంసమే కాదు బయట చేసే ఫాస్ట్ ఫుడ్స్ అన్నింటిలో ఆహార కల్తీ ఉంటుంది. అన్ని కూడా ఆహారంలో కల్తీ అవుతూనే ఉంటున్నాయి. పరిమితికి మించి రంగులు వాడకం ఎక్కువగా ఉంటున్నది. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాఫీ టీ స్టాల్స్ లో సింథటిక్ పాలు వినియోగం ఎక్కువగా ఉంటున్నది. ఇక ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో కల్తీ నూనెలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. పానీ పూరి చేసే ఇళ్లల్లో పందులు కూడా నివసించవు. ఫ్రూట్ సలాడ్, ఐస్ క్రీమ్, ఐస్, నూడుల్స్ తయారు చేసే ప్రదేశాలలో శుచి శుభ్రత పాటించక అవి తిన్న వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రతి రోజు తనిఖీ చేయాలి, తయారీ కేంద్రాలను పరిశీలించాలి, ఎక్కువ మోతాదులో రంగుల వాడకాన్ని , కల్తీ పాల వాడకాన్ని నియంత్రించి తగిన చర్యలు తీసుకోవాలి. మన చేతిలో లేని పరిష్కారాల విషయానికి వస్తే రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేకపోతే వ్యవసాయం చేసే సంఖ్య తగ్గి, కల్తీ ఇంకా పెరుగుతుంది, అలాగే రేట్లు ఇంకా ఇంకా పెరుగుతాయి. కల్తీ మీద ప్రచారం విస్తృతంగా పెరగాలి. వాటి వల్ల కీడు ప్రజలకు తెలియజేయాలి. ఫెర్టిలైజర్స్ వాడకం, కాన్సర్ కారణం అనే విషయాన్ని కూడా తెలియజేయాలి. ఆరోగ్య తనిఖీ అధికారులు సంఖ్య పెరగాలి, వారి అధికారాలు పెరగాలి, కఠిన శిక్ష పడాలి. అలాగే ప్రభుత్వం సేంద్రియ ఆహారాన్ని చౌకగా ఉండేట్లు చూడాలి మంచి ఆహార అలవాట్లు, ఆరోగ్య అలవాట్లు వాటి వల్ల లాభాలు చెప్పి ప్రోత్సహించాలి, అప్పుడు ప్రజలు సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి పెరుగుతుంది, రేట్లు తగ్గుతాయి. ఇండ్లలో, డాబాల మీద, పెరటి తోటల పెంపకాన్ని, ఆర్గానిక్ కూరగాయలు పండ్లు పెంచుకోవాలి. బియ్యం, పప్పులు, ఉప్పు, చింతపండు సంవత్సరంలో రెండు సార్లు పెద్ద మొత్తంలో కొంటే కల్తీ బారి నుండి తప్పించుకోవచ్చు , నిలవ చేసుకోవడం కష్టంగా భావించి వాటికి చీమల మందు, లక్ష్మణ రేఖలు ప్రయోగించి కలుషితం చేస్తున్నారు.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కెబిసి గ్లోబల్ లిమిటెడ్‌కు 20 మిలియన్ల అమెరికన్ డాలర్ల సబ్ కాంట్రాక్ట్

. కెబిసి గ్లోబల్ లిమిటెడ్ (గతంలో కర్దా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ అని పిలిచేవారు) బిఎస్ఇ – 541161, నిర్మాణ మరియు రియల్ ఎస్టేట్ అభివృద్ధి రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న సిఆర్ జెఇ (ఈస్ట్ ఆఫ్రికా) లిమిటెడ్ సుమారు 20 మిలియన్ల అమెరికన్ డాలర్ల విలువైన గణనీయమైన సబ్ కాంట్రాక్టును ఇచ్చింది. సిఆర్ జెఇ ఆఫ్రికా అంతటా రైల్వేలు మరియు ఫైవ్ స్టార్ హోటళ్లను నిర్మించడంలో గొప్ప చరిత్ర కలిగిన ఆధునిక సంస్థ. ఈ గణనీయమైన ఒప్పందం సాఫ్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క సివిల్ ఇంజనీరింగ్ విభాగంపై దృష్టి పెడుతుంది మరియు కెబిసి గ్లోబల్ యొక్క ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. కెబిసి గ్లోబల్ యొక్క పూర్తి యాజమాన్యంలోని కెన్యా అనుబంధ సంస్థ కర్దా ఇంటర్నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ద్వారా ఈ ఒప్పందం పొందబడింది, ఇది ఆఫ్రికా మార్కెట్లో కంపెనీ యొక్క విస్తరణ పాదముద్రను నొక్కి చెప్పింది. అంతర్జాతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కెబిసి గ్లోబల్ యొక్క పెరుగుతున్న సామర్థ్యాలు మరియు ఖ్యాతిని కాంట్రాక్ట్ అవార్డు హైలైట్ చేస్తుంది. ఆఫ్రికా యొక్క మౌలిక సదుపాయాల వృద్ధికి దోహదం చేయడంలో కంపెనీ యొక్క నిబద్ధతకు ఈ ప్రాజెక్ట్ నిదర్శనం, ఇది ఖండం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడంలో దాని మొదటి ప్రధాన అడుగును సూచిస్తుంది.




### సిబీకి డీఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన
## గోదావరి బయోరిఫైనరీస్ లిమిటెడ్

భారత్లోని ప్రముఖ ఇథనాల్ ఆధారిత రసాయనాల తయారీ దిగ్గజాల్లో ఒకటైన గోదావరి బయోరిఫైనరీస్ లిమిటెడ్ తమ ముసాయిదా రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్హెచ్పీ)ని మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి సమర్పించింది. ఫ్రాస్ట్ అండ్ సలివాన్ నివేదిక ప్రకారం 2024 మార్చి 31 నాటికి స్థాపిత సామర్థ్యంపరంగా కంపెనీ భారత్లోనే అతి పెద్ద సమీకృత బయో–రిఫైనరీగా, అలాగే ఎంపీవో (3 మిథైల్–3 పెంటీన్–2–వన్) ఉత్పత్తికి సంబంధించి స్థాపిత సామర్థ్యంపరంగా ప్రపంచంలోనే అతి పెద్ద తయారీదారుగా ఉంది. సహజసిద్ధమైన 1,3 బుటిలీన్ గ్లైకాల్ను తయారు చేసే రెండు సంస్థల్లో ఒకటిగా, అలాగే భారత్లో బయో ఈథైల్ ఎసిటేట్ను తయారు చేసే ఏకైక కంపెనీగా గోదావరి బయోరిఫైనరీస్ ఉంది. రూ. 10 ముఖ విలువ చేసే ఈక్విటీ షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. మొత్తం ఇష్యూలో భాగంగా రూ. 325 కోట్ల వరకు విలువ చేసే ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుండగా ఆఫర్ ఫర్ సేల్ కింద 65,26,983 ఈక్విటీ షేర్ల విక్రయం ఉంటుంది. తాజా ఇష్యూ ద్వారా నికరంగా వచ్చే నిధులను () రూ. 240 కోట్ల వరకు పొందిన నిర్దిష్ట రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా రీపేమెంట్/ప్రీపేమెంట్ చేసేందుకు మరియు మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకోసం వినియోగించుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద మండల క్యాపిటల్ ఏజీ లిమిటెడ్ (ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్హోల్డర్లు) 49,26,983 షేర్ల వరకు, సోమయ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ 5,00,000 షేర్ల వరకు, సమీర్ శాంతిలాల్ సోమయ 2,00,000 షేర్ల వరకు, లక్ష్మీవాడి మైన్స్ అండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2,00,000 షేర్ల వరకు (ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్లు), ఫిల్మీడియా కమ్యూనికేషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ 3,00,000 ఈక్విటీ షేర్ల వరకు, సోమయ ప్రాపర్టీస్ అండ్ ఇన్వెస్ట్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ 1,00,000 షేర్ల వరకు (ప్రమోటర్ గ్రూప్ సెల్లింగ్ షేర్హోల్డర్లు) విక్రయించనున్నారు.

## బడ్జెట్‌లో ఆదాయపు పన్ను రేట్లలో మార్పులు?




వ్యక్తిగత ఆదాయపు పన్ను విషయంలో ఊరట కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేతన జీవుల నిరీక్షణకు తెరపడనుందా? త్వరలో వెలువడే బడ్జెట్లో ఆదాయపు పన్ను శ్లాబుల్లో మార్పులు రాబోతున్నాయా? అంటే అవుననే అంటున్నాయి సంబంధిత వర్గాలు. రాబోయే బడ్జెట్లో కొన్ని వర్గాల ఆదాయ వర్గాల వారికి పన్ను రేట్లను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోందట! తద్వారా వినియోగాన్ని పెంచాలన్న ఆలోచన చేస్తున్నట్లు రాయిటర్స్ సహా మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారు.. జులైలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఎన్నికల ముందు భాజపా ఆశించినట్లు సొంతంగా విజయం సాధించకపోగా.. ప్రభుత్వాన్ని నడిపే విషయంలో మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆదాయాలు తగ్గడం వంటి విషయాల్లో కొన్ని వర్గాల్లో వ్యతిరేకత ఈ పరిస్థితికి కారణమని పోస్ట్ పోల్ సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనకు సిద్ధమవుతున్న మోదీ సర్కారు.. వారికి ఊరటనిచ్చే విషయంలో ఆలోచన చేస్తోందని సమాచారం. మధ్యతరగతి ఆదాయాలు, వారి జీవనశైలిని పెంపొందించడమే తమ లక్ష్యమని ప్రధాని మోదీ సైతం ఇటీవల చెప్పారు. ముఖ్యంగా మధ్యతరగతికి ఊరటనివ్వడంతో పాటు వారి పొదుపును పెంచేందుకు సర్కారు ఆలోచన చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా రూ.15 లక్షలకు పైగా ఆర్జిస్తున్న వారికి ఊరట ఉండొచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం రూ.15 లక్షలలోపు ఆదాయం ఉన్న వారికి 5 నుంచి 20 శాతం మధ్య పన్ను పడుతుండగా.. రూ.15 లక్షలు పైబడిన వారికి గరిష్ఠంగా 30 శాతం ట్యాక్స్ పడుతోంది. అలాగే, రూ.10 లక్షల వార్షికాదాయంపైనా పన్ను రేట్లు తగ్గించే యోచన చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కొత్త ఆదాయపు పన్ను శ్లాబుల గురించీ చర్చ జరుగుతోందని పేర్కొన్నాయి. పన్ను రేట్లు తగ్గింపు వల్ల వినియోగం పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరిగి ఇన్వెస్ట్మెంట్ సైకిల్ మెరుగవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల జీఎస్టీ వసూళ్ల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. మరోవైపు బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ 20 నుంచి బడ్జెట్ ముందస్తు చర్చలు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించనున్నారు. వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నారు.

## ఇకాటి బాంట్ ఇంజెక్షన్‌కు యుఎస్ఎఫ్డిఏ తుది ఆమోదం

ముంబై: ఇకాటి బాంట్ ఇంజెక్షన్, 30 ఎంజి /3 ఎంఎల్ (10 ఎంజి /ఎంఎల్ ) సింగిల్–డోస్ ప్రీఫిల్డ్ సిరంజి. కోసం సంక్షిప్త కొత్త డ్రగ్ అప్లికేషన్ కోసం యుఎస్ ఫుడ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి తుది ఆమోదం పొందినట్లు అలెంబిక్ ఫార్మస్యూటికల్ లి. ప్రకటించింది. ). 18 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో ఆంజియోడెమా (). ్రా నుండి కంపెనీ అందుకున్న మొదటి పెప్టైడ్ ఉత్పత్తి ఆమోదం ఇది. ఐక్యూవిఐఏ ప్రకారంఇకాటి బాంట్ ఇంజెక్షన్మార్చి 2024తో ముగిసే పన్నెండు నెలలకు 112 మిలియన్ల యుఎస్ డాలర్ల మార్కెట్ పరిమాణాన్ని కలిగి ఉంది.

### ఎల్‌టీ మెట్రో రైల్ (హైదరాబాద్)కు
## గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేట్

హైదరాబాద్: మధ్య స్థాయి సంస్థల కేటగిరీలో గ్రేట్ ప్లేస్ టు వర్క్ఎ గా గుర్తింపు లభించినట్లు ఎల్టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ సగర్వంగా ప్రకటించింది. పనిచేసే చోట సంస్కృతికి సంబంధించిన ప్రముఖ అంతర్జాతీయ ప్రాధికార సంస్థ గ్రేట్ ప్లేస్ టు వర్క్ఎ ఇండియా ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును ప్రకటించింది. 2024 జూన్ నుంచి 2025 జూన్ వరకు ఈ సర్టిఫికేషన్ వర్తిస్తుంది. పని చేసే చోట ఉద్యోగులకు సానుకూలమైన, సాధికారికమైన పరిస్థితులను కల్పించడంలో నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనంగా నిలుస్తుంది. విశ్వసనీయత, గౌరవం, నూతన ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించే పరిస్థితులను కల్పించడంలో ఉద్యోగుల సంక్షేమం, వృద్ధి విషయంలో కంపెనీకి గల అంకిత భావం కీలకంగా నిలుస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పరిశ్రమలోనే గ్రేట్



ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ పొందిన ఏకైక మెట్రోఎల్టీ మెట్రో రైల్ కావడం విశేషం. అలాగే తొలి ప్రయత్నంలోనే ట్రస్ట్ ఇండెక్స్కి సంబంధించి అత్యధికంగా 92 స్కోరు పొందిన అతి కొద్ది సంస్థల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం. గ్రేట్ ప్లేస్ టు వర్క్ఎగా గుర్తింపు లభించడం మాకెంతో గర్వకారణం. మా విజయాలకు చోదకశక్తిగా ఉంటున్న ఉద్యోగుల కఠోర పరిశ్రమ, అంకితభావానికి ఈ సర్టిఫికేషన్ నిదర్శనం. పని ప్రదేశంలో పరిస్థితులను నిరంతరం మెరుగుపర్చేందుకు, మా ఉద్యోగుల ఎదుగుదల కోసం అవసరమైన అత్యుత్తమమైన అవకాశాలను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం. ఉద్యోగులే అత్యంత విలువైన సంపద అని విశ్వసిస్తుంది. పరస్పర సహకారం, గుర్తింపు, వృత్తిగత అభివృద్ధికి దోహదపడే సంస్కృతిని పెంపొందిస్తున్నందుకుగాను సీహెచ్ఆర్వో బినో జోస్ మాథ్యూను అభినందిస్తున్నాను. తమలోని సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా, కంపెనీ విజయంలో అర్థవంతమైన పాత్ర పోషించేలా ఉద్యోగులకు సాధికారత కల్పించేందుకు సంస్థ కట్టుబడి ఉంది అని ఎల్టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ ఎండీ సీఈవో కేవీబీ రెడ్డి తెలిపారు.

## 16 లక్షలలోపు పనోరమిక్ సన్‌రూఫ్‌తో ప్రసిద్ధ ఎస్యువిలు

డ్రైవింగ్ అనేది గమ్యాన్ని చేరుకోవడం మాత్రమే కాదు; ఇది ప్రయాణాన్ని ఆస్వాదించడం గురించి కూడా. ఇది ప్రయాణం యొక్క ఆనందాన్ని కలిగి ఉన్న సంపూర్ణ అనుభవం. ఇది సుందరమైన ప్రకృతి దృశ్యాల గుండా తీరికగా డ్రైవ్ చేసినా లేదా నగర వీధుల్లో నావిగేట్ చేసినా, చక్రం వెనుక ఉన్న ప్రతి క్షణం రహదారి యొక్క సాధారణ ఆనందాలను మెచ్చుకునే అవకాశంగా మారుతుంది. పనోరమిక్ సన్రూఫ్తో ఎస్యువిలు ఇలా ఉన్నాయి. ఎంజి హెక్టర్ – ఎంజి హెక్టర్ ప్రీమియం స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఎస్యువిగా నిలుస్తుంది, ఇది రూ. 13.99 లక్షల ఆకర్షణీయమైన ధరతో ప్రారంభమవుతుంది. కొత్త సెలెక్ట్ ప్రో వేరియంట్ డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్రూఫ్ను అందిస్తుంది మరియు షైన్ ప్రో సింగిల్ పేన్ ఎలక్ట్రిక్ సన్రూఫ్తో వస్తుంది, టాటా హారియర్ కొత్త టాటా హారియర్ ప్రారంభ ధర 15.49 లక్షల వద్ద అందుబాటులో ఉంది. విశాలమైన పనోరమిక్ సన్రూఫ్, కస్టమైజ్ చేసిన మల్టీ–మూడ్ లైటింగ్తో పాటు ప్రతి ప్రత్యేక వ్యక్తి యొక్క అంతర్గత థీమ్కి సరిగ్గా సరిపోయే లెథెరెట్తో వ్యక్తిగత సౌకర్యాన్ని పొందుతూ, గొప్ప ఆరుబయట ప్రశాంతతలో మునిగిపోవచ్చు. అదనంగా, ఇది 7 ఎయిర్బ్యాగ్లు, ఎడాస్, అడ్వాన్డ్ ఈఎస్పి , మొదలైన వాటితో భద్రతను అందిస్తోంది, హ్యుందాయ్ క్రెటా – హ్యుందాయ్ క్రెటా దాని టెక్–రిచ్ క్యాబిన్ కోసం ప్రజాదరణ పొందింది,



ఇది పెద్ద 10.25–అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ను కలిగి ఉంది మరియు దీని ధర రూ. 10.99 లక్షలకు లభిస్తుంది. హ్యుందాయ్ క్రెటాలో పనోరమిక్ సన్రూఫ్, వైర్లెస్ ఫోన్ ఛార్జింగ్, 8–వే పవర్–అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు మరియు వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి.
మహీంద్రా ఎక్స్యూవీ 700 – మహీంద్రా ఎక్స్యూవీ 700 సరికొత్త బ్లాక్ ఫ్రంట్ గ్రిల్తో రూ. 13.99 లక్షల ప్రారంభ ధరలో అందుబాటులో ఉంది. ఇది అన్ని కొత్త వెంటిలేటెడ్ సీట్లు, 26.03 సెం.మీ డిస్ప్లే ప్యానెల్ మరియు ఇన్ఫోటైన్మెంట్, మొదటి సెగ్మెంట్ మెమరీ యొక్క అన్ని కొత్త వెంటిలేటెడ్ సీట్లను అందిస్తుంది, కియా సెల్టోస్ – 10.89 లక్షల ప్రారంభ ధర వద్ద లభించే కొత్త కియా సెల్టోస్ కంటే మెరుగైన మార్గం లేదు. ద్వంద్వ పేన్ పనోరమిక్ సన్రూఫ్, 26.03 సెం.మీ (10.25") మెద్ది టచ్స్క్రీన్ ఆడియో మరియు 26.04 సెం.మీ రంగుతో కూడిన పూర్తి డిజిటల్ క్లస్టర్ వంటి స్టైలిష్ మరియు ఆకర్షణీయంగా కనిపించేలా విస్మయం కలిగించే కొత్త ఇంటీరియర్లు మళ్లీ రూపొందించబడ్డాయి. ఎజి ఆస్టర్ – లోపల ఏఐ ఉన్న భారతదేశపు మొట్టమొదటి ఎస్యువి ఏజీ ఆస్టర్ ఇప్పుడు ఆకర్షణీయమైన ప్రారంభ ధర 9.98 లక్షల వద్ద అందుబాటులో ఉంది. పనోరమిక్ సన్రూఫ్, ముందు వరుసలో వెంటిలేటెడ్ సీట్లు, వైర్లెస్ ఛార్జర్, వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో ఆపిల్ కార్ ప్లే మరియు ఆటో–డిమ్మింగ్వం ఐఆర్వీఎం ప్రీమియం ఫీచర్లను కూడా అందిస్తుంది.

## సిద్స్ ఫార్మ్ నూతన సీటీఓ సునీల్ పొత్తూరి




తెలంగాణా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోన్న డెయిరీ బ్రాండ్, సిద్స్ ఫార్మ్ తమ నూతన చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీఓ)గా సునీల్ పొత్తూరిని నియమించుకున్నట్లు వెల్లడించింది. కన్సల్టింగ్, ప్రొడక్ట్ డెవలప్మెంట్, స్ట్రాటజీ, ఆపరేషన్స్ మేనేజ్మెంట్ లో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం సునీల్కు ఉంది. వ్యాపార నిర్వహణలో ఆయనకున్న అశేష అనుభవం, సాంకేతిక నేపథ్యం వంటివి ఆవిష్కరణలు, వృద్ధి పట్ల సిద్స్ ఫార్మ్ లక్ష్యం చేరుకోవడానికి తోడ్పడనున్నాయి. సిద్స్ ఫార్మ్లో చేరక మునుపు సింటెలియో సహ వ్యవస్థాపకుడు, సీఈఓగా వ్యవహరించిన ఆయన స్టార్టప్ సలహాదారునిగా కూడా గుర్తింపు పొందారు.
కెరీర్ తొలినాళ్లలో లాస్ ఏంజెల్స్లోని డెలాయిట్లో కన్సల్టింగ్లో ఉద్యోగం చేసిన సునీల్ , టెక్నాలజీ , ఆపరేషన్స్ బృందాలకు నేతృత్వం వహించారు. అనంతర కాలంలో మీడియామింట్లో చీఫ్ డెలివరీ ఆఫీసర్గా డిజిటల్ మార్కెటింగ్, టెక్నాలజీ సేవలను అందించారు. హైదరాబాద్లోని సీబీఐటీ లో ఇంజనీరింగ్ చేసిన సునీల్, అహ్మదాబాద్లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ నుంచి సీనియర్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ చేశారు. సిద్స్ ఫార్మ్ వ్యవస్థాపకుడు డాక్టర్ కిశోర్ ఇందుకూరి మాట్లాడుతూ సునీల్ యొక్క వ్యూహాత్మక లక్ష్యాలు, సాంకేతికత పట్ల అభిరుచి అత్యున్నత నాణ్యతకలిగిన ఉత్పత్తులు, సేవలు అందించాలనే తమ లక్ష్యంకు అనుగుణంగా ఉన్నాయన్నారు. ఆయన అనుభవం తమ భవిష్యత్ వృద్ధి, ఆవిష్కరణలలో కీలకం కానుందని వెల్లడించారు. సునీల్ పొత్తూరి మాట్లాడుతూ సీటీఓగా సిద్స్ ఫార్మ్లో చేరడం సంతోషంగా ఉందన్నారు, సంస్థ వ్యూహాత్మక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతిభావంతులైన సిద్స్ ఫార్మ్ టీమ్తో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా చూస్తున్నామన్నారు.

## పిన్‌కోడ్ యాప్‌లో లోకల్ బ్రాండ్ స్టోర్లు

హైదరాబాద్ : విజేత సూపర్ మార్కెట్స్, బాలాజీ గ్రాండ్ బజార్, అక్షయ రద్దు ఇప్పుడు తమ యాప్లో అందుబాటులో ఉన్నాయని ఫోన్పేకు చెందిన భారతదేశపు స్టోర్ ఫస్ట్–కామర్స్ యాప్ పిన్కోడ్ నేడు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం అనేక రకాలైన కిరాణా సరకులు, తాజా పండ్లు, కూరగాయలు, డెయిరీ ఉత్పత్తులు, ఇతర నిత్యావసర వస్తువులను పిన్కోడ్ యాప్లో తీసుకువస్తుంది. విజేత సూపర్ మార్కెట్స్, బాలాజీ గ్రాండ్ బజార్ అనేవి హైదరాబాద్ లోని తరతరాల దుకాణాలుగా 5000కు పైగా ఉత్పత్తులను అందిస్తున్నాయి. దాంతో పాటు తాజా పండ్లు, కూరగాయలు, రోజువారీ నిత్యావసరాలకు కూడా ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి ఉంచాయి. డెయిరీ విభాగంలో అక్షయ కల్ప, ప్రోవిలాక్, ప్రవర్ష లాంటి క్లీన్ లేబుల్ కలిగిన డెయిరీ ఉత్పత్తులకోసం పేరుపొందిన బ్రాండ్లు ఉన్నాయి. ఇక గోదావరి కట్స్ అయితే అత్యున్నత నాణ్యత కలిగిన తాజా మాంసం ఉత్పత్తులను అందిస్తోంది. ఈ భాగస్వామ్యం గురించి పిన్కోడ్ సిఈఓ వివేక్ లోచబ్ మాట్లాడుతూ, హైదరాబాద్ లోని స్థానిక దిగ్గజ దుకాణాలు పిన్కోడ్ యాప్లోకి రావడం మాకెంతో ఉత్సాహంగా ఉంది. ఇది మా కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది. కస్టమర్లు తమ ఇళ్ల నుండే తమ అభిమాన బ్రాండ్లను సులభంగా అందుకునే వీలు కల్పించడంతో పాటు, పిన్కోడ్ లాంటి నమ్మకమైన భాగస్వామితో ఈ బ్రాండ్లు తమ డిజిటల్ ఉనికిని కూడా విస్తరించుకుంటున్నాయి. ఈ భాగస్వామ్యం నగరం మొత్తంలోనూ తమ సేవలను విస్తరించుకునేందుకు వాటికి వీలు కల్పిస్తాయి. ఇంకా చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే, విజేత సూపర్ మార్కెట్స్, బాలాజీ గ్రాండ్ బజార్ నెలనెలా 50% మేర వృద్ధితో పురోగతి సాధిస్తున్నాయి. ఇది పెరుగుతున్న డిమాండ్ను సూచించడమే కాక, మా ప్రయత్నం విజయవంతం కావడానికి సంకేతంగా నిలుస్తోంది. అని అన్నారు. విజేత సూపర్ మార్కెట్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్




జగన్మోహన్ రావు మాట్లాడుతూ, మా ఆన్లైన్ ఉనికిని పెంచుకుని, ఎక్కువ మందికి చేరుకోవడం కోసం పిన్కోడ్తో చేతులు కలపడం మాకు సంతోషంగా ఉంది. ఈ భాగస్వామ్యం హైదరాబాద్ నలుమూలలకు మా సేవలను విస్తరించడానికి, మా ప్లాట్ఫారంలోకి మరిన్ని దుకాణాలను తీసుకురావడానికి మాకు గొప్ప అవకాశాన్ని కూడా అందిస్తుంది. అని అన్నారు.

### మీ ఇంటి ముంగిటకు
## అమెజాన్ ఫ్రెష్ కిరాణా


పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, మరియు పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్–బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130+ నగరాలకు విస్తరించినట్లు ప్రకటించిన అమెజాన్ ఇండియా. అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు మరియు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారు మరియు 4–స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130+ నగరాల్లో కస్టమర్స్ గొప్ప ఆదాలు ఆనందిస్తారు మరియు ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ మరియు బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారు. శ్రీకాంత్ శ్రీ రామ్, డైరెక్టర్, అమెజాన్ ఫ్రెషన్ ఇన్ ఇలా అన్నారు, అమెజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను వునః రూపుదిద్దుతోంది. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం. కస్టమర్స్ కు సేవలు అందించడానికి మా విస్తరణ మరియు దృష్టి కేంద్రీకరణలు మా నిబద్ధతను ప్రదర్శిస్తాయి మరియు తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తాము. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, మరియు బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుంది. అమెజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం అమెజాన్ ఇన్ పై ప్రత్యేకమైన యాప్–ఇన్–యాప్ తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని మరియు తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపోకుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆప్షన్, మరియు రిమైండర్స్ వంటి సౌకర్యవంతమైన ఫీచర్స్ అందిస్తుంది. కస్టమర్స్ సులభమైన ఎంపిక మరియు నేవిగేషన్ ను ఇష్టపడతారు, మరియు ఇటీవల ప్రారంభించిన మ్యాంగో స్టోర్, సమ్మర్ స్టోర్, ఐపీఎల్ స్టోర్ మొదలైన వివిధ ఇతివృత్తాల స్టోర్స్ మరియు కార్యక్రమాలు ఉన్నత నాణ్యత గల కిరాణా సరుకుల యొక్క పూర్తి ఎంపికలో ఉత్తమమైన విలువను అందిస్తాయి. వ్యక్తిగత విడ్ గెట్స్, బై అగైన్ ఆప్షన్, సేవ్ చేసిన ప్రాథాన్యతలు మరియు ఇంకా ఎన్నో ఫీచర్స్ అమెజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేయడానికి సౌలభ్యం మరియు సౌకర్యంతో కస్టమర్స్ కు సహాయపడతాయి. ప్రతి నెల 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూ డేస్ తో కస్టమర్స్ తమ నెలవారీ బాస్కెట్ ను విలువతో రూపొందించుకోవచ్చు.

### కోరమాండల్ ఇంటర్నేషనల్‌తో
## ఐసిఏఆర్-అవగాహన ఒప్పందం



హైదరాబాద్: ఐసిఏఆర్ –నేషనల్ బ్యూరో ఆఫ్ సాయిల్ సర్వే ల్యాండ్ యూజ్ ప్లానింగ్ , నాగ్పూర్ 13న ఎరువులు, పంటల రక్షణ రసాయనాలు, స్పెషాలిటీ న్యూట్రియంట్ ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేసింది. జూన్ 2024. ఈ సహకారం మహారాష్ట్రలోని ముఖ్యంగా విదర్భ మరియు మరత్వాడా ప్రాంతాలలో రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు మెరుగైన భూసార పరీక్ష ఆధారిత పంట పోషకాహార నిర్వహణ యొక్క వ్యాప్తిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా రూపొందించబడిన నేల పరీక్ష–ఆధారిత డేటాసెట్లపై దృష్టి పెడుతుంది మరియు మెరుగైన నేల ఆరోగ్యం కోసం మరియు ప్రాంతం యొక్క పంట ఉత్పాదకతను మెరుగుపరచడానికి కోరమాండల్ అందించిన ఉత్తమ పోషక నిర్వహణ పరిష్కారాలపై దృష్టి పెడుతుంది. ఈ భాగస్వామ్యం మరింత మెరుగైన సమన్వయం, పరిశోధన మార్పిడి మరియు వ్యవసాయ సమాజానికి మద్దతుని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా డా. ఎన్.జి. పాటిల్, డైరెక్టర్, నాగ్పూర్, మాట్లాడుతూ ల్యాండ్ రిసోర్స్ ఇన్వెంటరీ (ఎల్ఆర్ఐ) నుండి సాయిల్ డేటాను ఉపయోగించి ల్యాండ్ పార్సెల్ సమాచారం ఆధారంగా రైతులకు సలహాలను అందించడానికి లక్ష్య–ఆధారిత అభివృద్ధి విధానాన్ని ఆయన నొక్కి చెప్పారు. కోరమాండల్ తరపున న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ శంకరసుబ్రమణియన్ ఎస్, ఎంఓయూపై సంతకం చేశారు. రైతు సంఘం అభివృద్ధి కోసం భూసార పరీక్ష డేటా ఆధారంగా సమతుల్య పోషకాహార నిర్వహణ అవసరాన్ని ఆయన చెప్పారు.

## ఒప్పో ఎఫ్ 27 + 5జి వచ్చేసింది




ఒప్పో ఇండియా ఒప్పో ఎఫ్ 27 ప్రో + 5జి ని పరిచయం చేస్తుండగా, ఇది దేశంలోని మొట్ట మొదటి ఐపి66, ఐపి68 మరియు ఐపి69–రేటెడ్ సూపర్–రగ్డ్, మాన్సూన్–రెడీ స్మార్ట్ఫోన్. ఒప్పో ఎఫ్ 27 + డస్క్ పింక్ మరియు మిడ్నైట్ నేవీ అనే రెండు రంగులలో అందుబాటులోకి రాగా, 128 స్టోరేజ్ వేరియంట్ రూ.27,999కు మరియు 256 జిబి వేరియంట్ రూ. 29,999కు లభిస్తుంది. స్మార్ట్ఫోన్ ఒప్పో పూర్తి–పరికర రక్షణ పరిష్కారాన్ని కలిగి ఉంది–ఇది డ్యామేజ్ ప్రూఫ్ 360–డిగ్రీ ఆర్మర్ బాడీ–ఇది పరికరాన్ని నీటి చుక్కలు మరియు గీతలు నుంచి కాపాడుతుంది. ఇది నాలుగు సంవత్సరాల మన్నికను అందించే 5,000ఎంఏహెచ్ బ్యాటరీ కూడా దీనిలో ఉంది. ఒప్పోఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా మాట్లాడుతూ, ఒప్పో ఎఫ్ 27 ప్రో + 5జి ఎల్లప్పుడూ ప్రయాణంలో ఉండే వినియోగదారుల అవసరాలను తీరుస్తూ, వారితో కొనసాగే మన్నికైన స్మార్ట్ఫోన్గా వర్షం లేదా సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పిస్తుంది. ఐపి66, ఐపి68 మరియు ఐపి69–రేటింగ్లు మూడింటిని కలిగిన ఏకైక స్మార్ట్ఫోన్గా, ఇది మరియు దుమ్ము మరియు నీటితో జరిగే డ్యామేజ్ను నివారించేలా అత్యధిక ప్రమాణాలను కలిగి ఉంది.

# తెలంగాణ పీజీ ఈసెట్ ఫలితాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలోని పీజీ కళాశాలల్లో ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్, ఎంఫార్మసీ, ఫార్మా-డి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టిఎస్పిజిసెట్ -2024 ప్రవేశ పరీక్ష ఫలితాలను జూన్ 18న వెల్లడించనున్నారు. కూకట్పల్లిలోని జేఎన్టీయూ-హైదరాబాద్ హెచ్గోల్డెన్ జూబ్లీ కాన్ఫరెన్స్ హాల్, అడ్మిషన్ భవనంలో ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి జూన్ 17న ఒక ప్రకటనలో తెలిపారు. అధికారిక వెబ్సైట్లో ఫలితాలను అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు పీజీఈసెట్ రిజిస్ట్రేషన్ నెంబరు, హాల్టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ర్యాంకు కార్డులు పొందవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. హైదరాబాద్, వరంగల్లోని పలు కేంద్రాల్లో జూన్ 10 నుంచి జూన్ 13 వరకు పీజీఈసెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

మొత్తం 19 సబ్జెక్టులకు 22,712 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అమ్మాయిలు 12,532 మంది, అబ్బాయిలు 10,180 మంది ఉన్నారు. వీరిలో ఫార్మసీకి 7,376 మంది, కంప్యూటర్ సైన్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి 4,903 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే 10 సబ్జెక్టులకు 100 మంది లోపు మాత్రమే దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దరఖాస్తు చేసుకున్నవారిలో 20,626 (90.82%) మంది పరీక్షలకు హాజరయ్యారు. వీటి ఫలితాలను జూన్ 18న విడుదలచేయనున్నారు. రాష్ట్రంలోని పీజీ కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్, ఎంఫార్మసీ, ఫార్మా-డి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిఎస్పిజిసెట్ -2024' నోటిఫికేషన్ను జేఎన్టీయూ హైదరాబాద్ మార్చి 12న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల ద్వారా మార్చి 16 నుంచి మే 10 వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఇక రూ.250 ఆలస్య రుసుంతో మే 14 వరకు దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా రూ. 1000 ఆలస్య రుసుముతో మే 17 వరకు దరఖాస్తులు స్వీకరించారు. రూ.2,500 ఆలస్య రుసుముతో మే 21 వరకు, రూ.5,000 ఆలస్య రుసుంతో మే 25 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. మే 28న హాల్టికెట్లు విడుదల చేసి.. జూన్ 10 నుంచి 13 వరకు టీఎస్పీజీఈసెట్ పరీక్షలు నిర్వహించింది.

అర్హత మార్కులు ఇలా...

మొత్తం 120 మార్కులకు కంప్యూటర్ విధానంలో రాతపరీక్ష నిర్వహిస్తారు. మొత్తం 120 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒకమార్కు ఉంటుంది. పరీక్ష సమయం 2 గంటలు. పరీక్షలో ఎలాంటి నెగెటివ్ మార్కులు లేవు, పరీక్షలో కనీస అర్హత మార్కులను 25 శాతం (30 మార్కులు)గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎలాంటి అర్హత మార్కులు ఉండవు.

# మోడీ, పోప్‌లకు కాంగ్రెస్ క్షమాపణలు



- ఇటీవల వీరిద్దరిపై కాంగ్రెస్ పార్టీ వివాదాస్పద పోస్ట్
- జి5 సమ్మిట్‌లో ప్రధాని మోడీ పోప్‌ను కలవటంపై హేళనలు
- కాంగ్రెస్ చేసిన అవహేళనపై విరుచుకుపడిన బీజేపీ నేతలు
- ప్రజల నుంచి కూడా కాంగ్రెస్ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత
- అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి పోస్ట్ ఉపసంహరణ

న్యూఢిల్లీ ... భారత ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పింది. ఇటీవల ఇటలీలో జరిగిన జీ7 మీటింగ్ సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫోటోలు ఇటీవల బహిర్గతం అయి వైరల్ గా మారాయి. దీనిపై కేరళ కాంగ్రెస్ యూనిట్ విమర్శలు గుప్పించింది. అయితే ఇవి కాస్త అక్కడ ఉన్న ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కేరళ కాంగ్రెస్ సోమవారం తన సోషల్ మీడియా హ్యాండిల్ లో అధికారికంగా క్షమాపణలు చెప్పింది. అలాగే పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి వివాదాస్పద పోస్ట్ను కూడా ఉపసంహరించుకుంది. తమ పోస్ట్ వల్ల ఎవరైన క్రైస్తవ విశ్వాసులు భావోద్వేగ, మానసిక క్షోభకు గురయితే వారికి భేషరతుగా క్షమాపణలు చెప్పింది. ఏ మతాన్ని, మత గురువులను లేదా విగ్రహాలను అవమానించడం, కించపరచడం భారత జాతీయ కాంగ్రెస్ సంప్రదాయం కాదని ఇది రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుసునని పార్టీ చేసిన వివరణాత్మక పోస్టో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు దేవుడిలా భావించే పోప్ను అవమానించే ఆలోచనలో ఏ కాంగ్రెస్ కార్యకర్త కూడా ఉండరని ఆ పార్టీ పేర్కొంది. అయితే, తనను తాను దేవుడని చెప్పుకుంటూ దేశంలోని విశ్వాసులను అవమానించే ప్రధాని నరేంద్ర మోదీని మాత్రం ఎగతాళి చేయడానికి పార్టీ వెనుకాడదు అని కాంగ్రెస్ చేసిన పోస్ట్ పేర్కొంది. ఆ విధంగా, మోదీ సిగ్గులేని రాజకీయ క్రీడలను ఎగతాళి చేసే కాంగ్రెస్ ప్రయత్నాన్ని పోప్ను అవమానించినట్లుగా చిత్రీకరించడానికి బిజెపి రాష్ట్ర చీఫ్ కె సురేంద్రన్, ఇతరుల మతతత్వ మనస్సులను ప్రజలు అర్థం చేసుకుంటారని పేర్కొంది .సురేంద్రన్తో పాటు ఈ అంశంపై దుమారం రేపిన ఇతర బీజేపీ నేతలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, క్రైస్తవులను ఆత్మగౌరవం లేని, మతపరమైన విషాన్ని వ్యాపింపజేసే వ్యక్తుల సమూహంగా కించపరచడం బీజేపీ నాయకుల ప్రయత్నమని విమర్శించింది. క్రైస్తవ సమాజంపై నిజమైన ప్రేమ ఉంటే, మణిపూర్లో తమ చర్చిలను తగులబెట్టినప్పుడు మౌనంగా ఉన్న మోదీ, అతని సహచరులు మొదట క్రైస్తవులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి అని పార్టీ డిమాండ్ చేసింది. జీ7 సమ్మిట్ సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్తో మోదీ సమావేశంపై కాంగ్రెస్ పార్టీ చేసిన అవహేళనపై బీజేపీ విరుచుకుపడింది. కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాను రాడికల్ ఇస్లామిస్ట్ లేదా అర్బన్ నక్సల్స్ నడుపుతున్నారా అని ప్రశ్నించింది. కాంగ్రెస్ పార్టీ గతంలో తన ఎక్స్ హ్యాండిల్పై పోప్తో ఉన్న ప్రధాని మోదీ చిత్రాన్ని పోస్ట్ చేసింది, దానితో పాటు వ్యంగ్య వ్యాఖ్యతో పాటు, చివరిగా, పోప్కు దేవుడిని కలిసే అవకాశం వచ్చింది! అని వ్యాఖ్యానించింది. ఈ పోస్ట్పై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర చీఫ్ సురేంద్రన్, కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్ తన సోషల్ మీడియా హ్యాండిల్లో జాతీయ నాయకులపై అవమానకరమైన కంటెంట్ను పోస్ట్ చేసిందని ఆరోపించారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్కు ఈ పోస్టు గురించి ఖచ్చితంగా తెలుసని, పార్టీ చీఫ్ మల్లికా ర్జున్ ఖర్గే, సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ దీనిని ఆమోదించారా లేదా అని ఆయన ప్రశ్నించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. మోదీ కా పరివార్ లో భాగమైన సురేంద్రన్‌కు మరోసారి మంచి జరగాలని పరోక్షంగా కేరళ ఎన్నికల్లో ఆ పార్టీకి సీట్లు రాని విషయాన్ని ప్రస్తావించింది. ప్రధాని మోదీ శుక్రవారం పోప్ ఫ్రాన్సిస్ను భారతదేశాన్ని సందర్శించాల్సిందిగా ఆహ్వానించారు. ప్రజలకు సేవ చేయడంలో పోప్ నిబద్ధతను తాను మెచ్చుకున్నానని అన్నారు. ఇటలీలో జరిగిన 7 సమ్మిట్ యొక్క ఔట్రీచ్ సెషన్లో వారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎనర్జీ, ఆఫ్రికా, మెడిటరేనియన్ అనే అంశంపై చర్చించడానికి ఇతర ప్రపంచ నాయకులతో కలిసి చర్చలు జరిపారు.

## కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బందికి
# సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస!

- కరీంనగర్ బస్టాండ్‌లో గర్భిణీకి కాన్పు చేసిన ఆర్టీసీ మహిళా సిబ్బంది
- పత్రికల్లో చీరలు అడ్డుగా కట్టి ప్రసవానికి సహాయం చేశారన్న వార్త
- ఆ వార్త చూసి 'ఎక్స్' వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరీంనగర్ బస్టాండ్లో గర్భిణీకి కాన్పు చేసిన ఆర్టీసీ మహిళా సిబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. చీరలు అడ్డుగా కట్టి ప్రసవానికి సహాయం చేశారన్న వార్తలు చూసిన సీఎం.. సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. విధి నిర్వహణలోనూ ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్త చూసి ముఖ్యమంత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. కాగా, ఊరికి వెళ్దామని కరీంనగర్ బస్టాండ్కు వచ్చిన గర్భిణీకి ఉన్నట్టుండి పురిటి నొప్పులు మొదలయ్యాయి. అది గమనించిన ఆర్టీసీ మహిళా సిబ్బంది వెంటనే చీరలను అడ్డుపెట్టి ఆమెకు ప్రసవం చేశారు. 108 వాహనం వచ్చేలోపే సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డను ఆసుపత్రికి తరలించారు. దీంతో వీరిపై ప్రశంసల జల్లు కురుస్తోంది.

## జమ్మూకశ్మీర్ ఎన్నికల బీజేపీ ఇన్‌చార్జ్‌గా కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝార్ఖండ్లలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బిజెపి కొత్త ఇన్చార్జిలను నియమించింది.

ఈ నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల బీజేపీ ఇన్చార్జ నియామకం చేపట్టింది. దీనిలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్, హరియాణాకు ఇన్చార్జుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్ మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్‌కు త్వరలో ఎన్నికలు జరగనున్న జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝార్ఖండ్లకు బీజేపీ ఇన్చార్జ్లను నియమించింది. దీనిలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్ బాధ్యతలు అప్పగించింది. అలాగే హరియాణాకు ఇన్చార్జుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్లను నియమించింది. మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్కు అప్పగించడం జరిగింది. ఇక శివరాజ్ సింగ్ చౌహాన్, హిమంత బిశ్వశర్మలను ఝార్ఖండ్ ఇన్చార్జుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.

# మళ్ళీ శశికళ రంగ ప్రవేశం



- అన్నాడీఎంకేపై పట్టుకోసం ప్రయత్నాలు
- 2026లో అధికారంలోకి తీసుకువస్తామని ప్రకటన
- అధికారంలో ఉన్న డీఎంకే ఎలాంటి ప్రభావం చూపదన్న నెచ్చెలి
- నేను ఇప్పటికీ పార్టీలో బలంగా ఉన్నామని స్పష్టీకరణ
- శశికళ వస్తే పార్టీ మరోమారు చీలిపోతుందంటున్న విశ్లేషకులు

చెన్నై.. తమిళనాడులో మరోమారు అన్నాడీఎంకే చీలిపోనుందా? లేదా ప్రస్తుత పార్టీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ సీఎం ఎడప్పాడీ పళని స్వామిని బలవంతంగా బయటకు పంపుతారా? అయితే ఎవరూ పంపబోతున్నారు. ఈ ప్రశ్నలపై సరైన సమాధానం దొరకాలంటే తమిళనాడులో జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తే అర్థమవుతుంది. తాజాగా అన్నాడీఎంకే ను తన ఆధీనంలోకి తీసుకునేందుకు వికే శశికళ జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. 2026లో తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని, అమ్మ పాలన అందిస్తామని మాజీ సీఎం జయలలిత నెచ్చెలి అయిన శశికళ రాజకీయ ప్రకటన చేశారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏఐడీఎంకే పార్టీ ఘోరంగా ఓడిపోవడం, అధికారంలో ఉన్న డీఎంకేకు పై ఎలాంటి ప్రభావం చూపకుండా ఉండటంతో మాజీ సీఎం జయలలిత నెచ్చెలి వికే శశికళకు చక్కని అవకాశంగా దొరికినట్లు అయింది. అందుకే రాజకీయ ప్రకటన చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అన్నాడీఎంకే పార్టీ, పార్టీ సింబల్ పై పట్టుసాధించేందుకు తెరవెనక ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ప్రతిపక్ష నేత హోదాలో పళనిస్వామి సరైన ప్రశ్నలు అడగనందున తాను ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని కూడా ఆమె రాజకీయ ప్రకటనలు చేశారు. నేను రాజకీయాల్లోకి రావాల్సిన సమయం వచ్చేసింది. ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెన్నైలోని తన ఇంటి ముందుకు వచ్చిన మద్దతుదారులను ఉద్దేశించి శశికళ అన్నారు. పార్టీ ఏకీకృతం చేయాల్సిన ఆమె సంకల్పించినట్లు తెలుస్తోంది. ఇంతకుముందే శశికళ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటనలు సైతం జరిపింది. తాజాగా మరో షెడ్యూల్ చేయాలని భావిస్తున్నారు. తమిళనాడు ప్రజలు కచ్చితంగా మా వైపు ఉన్నారు.... నేను చాలా బలంగా ఉన్నాను.. అన్నాడీఎంకే శకం ముగిసిందని అనుకోవద్దు. నా ఎంట్రీ (రీ-ఎంట్రీ) ప్రారంభమైంది అని ఆమె తన అభిమానులు, కార్యకర్తల కరతాళ ధ్వనుల మధ్య అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అమ్మ పాలనకు నాంది పలుకుతామన్నారు. శశికళ త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలను ప్రారంభిస్తారని, ప్రభుత్వంలో ఉన్న డీఎంకేపై పలు ప్రశ్నలు సంధిస్తారని, దానికి సమాధానాలు చెప్పాలని అన్నారు.

కుల రాజకీయాలు వద్దు

ప్రస్తుతం ఏఐడీఎంకేలోకి కుల రాజకీయాలు ప్రవేశించాయని, ఎవరి పేరు ఉద్దేశించకుండానే శశికళ పరోక్షంగా పళని స్వామిపై విమర్శలు గుప్పించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీఆర్, దివంగత మాతృమూర్తి అమ్మ జయలలిత పెంచి పోషించిన పార్టీలో ఇలాంటి కుల ఆధారిత రాజకీయాలను తీసుకురావడాన్ని తాను, పార్టీ కార్యకర్తలు సహించరని శశికళ తేల్చిచెప్పారు. ఆమెకు కుల ప్రాతిపదికన ఏమైనా ఉంటే 2017లో ఎడప్పాడి కె. పళనిస్వామిని ముఖ్యమంత్రిని చేసేది కాదని శశికళ వాదించారు. ఎంజీఆర్ కాలం నుంచి పార్టీకి అండగా నిలిచిన రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంత ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పళని స్వామిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నాలుగో స్థానానికి దిగజారిందని, కొన్ని చోట్ల డిపాజిట్లు కూడా కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

## బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక



తెలంగాణ బ్యూరోప్రతనిధిః నల్లగొండ పట్టణంలో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఈద్గాలో ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలువుకున్నారు. ఈ ప్రార్ధనల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. బక్రీద్ అంటే త్యాగాలకు ప్రతీక అన్నారు. నల్లగొండ పట్టణంలో గత 30 ఏండ్లుగా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అన్నదమ్ములుగా కలిసి ఉంటున్నారని చెప్పారు. పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఈద్గాను అభివృఎద్ధి చేస్తామన్నారు. ముస్లింలకు విద్యారంగంలో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో చదువుకున్న ముస్లి యువతకు అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. అంతా బాగుండాలని అల్లాను ప్రార్ధించానని చెప్పారు. పటిష్ట బందోబస్తుతో శాంతియుతంగా ప్రార్ధనలు జరిగేలా చూసిన పోలీసు శాఖను అభినందించారు.

# మండలి ఛైర్మన్ గుత్తాపై అవిశ్వాసం



- కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్
- శాసన మండలి వేదికగా మరో సమరం
- మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40
- ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీ..మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు
- మండలి ఛైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ అవసరం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్కు తెలంగాణ శాసన మండలి వేదికానుందా? ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం రెడీ అవుతోందా? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం వైపు బీఆర్ఎస్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి ఛైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్ఎస్ అధిష్టానం ఉవ్విళ్లూరుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కు సన్నద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. మొత్తానికి మండలి ఛైర్మన్ గుత్తాపై బీఆర్ఎస్ పెట్టనున్న అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో అన్నింటిని కైవసం చేసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందుభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆశించిన పెర్ఫామెన్స్ ప్రదర్శించ లేకపోయింది. మరోవైపు బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బీజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్ఎస్లోని గుత్తా అనుచరులు మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ చేరారు. తొలుత అమిత్ రెడ్డి నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశించగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పెద్దలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుఖేందర్ రెడ్డి.. కేసీఆర్, బీఆర్ఎస్పై ఫైర్ అయ్యారు. కేసిఆర్ చెప్పుడు మాటలు వినడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఎంపీ ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సుఖేందర్ రెడ్డిని ఛైర్మన్ పదవి నుంచి దింపాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ లో టాక్. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్లో నెగ్గడం ద్వారా అధికార కాంగ్రెస్ను ఇరకాటంలో పడేయవచ్చునే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోందట. గుత్తాపై అవిశ్వాస తీర్మానంలో నెగ్గితే ఓ రకంగా రేవంత్ రెడ్డి దూకుడుకు చెక్ పెట్టినట్టేనని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి తెలంగాణ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు మినహాయిస్తే ప్రస్తుతం మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలి ఛైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ ఉండాలి. ప్రస్తుతం 27 మంది సభ్యులు అవిశ్వాసానానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పక్షాన 31 మంది ఎమ్మెల్సీలు ఉన్నట్టు మండలి రికార్డులు చెప్తున్నాయి. కానీ దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచారు. ఛైర్మన్ సుఖేందర్ రెడ్డితో కలిపితే కాంగ్రెస్ సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిని మినహాయిస్తే బీఆర్ఎస్ తరపున 26 మంది ఉంటారు. ఎంఐఎంకు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండగా, బీజేపీ కి ఒకరు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు ఇద్దరు ఓటింగ్ కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో తిరుగులేని బలం ఉన్నా.. మండలిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీదే పైచేయిగా ఉంది. పలు కీలక బిల్లుల ఆమోదం, ఇతర అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకిగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శాసనమండలిలో ఆపరేషన్ ఆకర్ష కు సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడినపుడు శాసనసభలో బీఆర్ఎస్ కు తిరుగులేని బలం ఉన్నా.. శాసన మండలిలో మాత్రం కాంగ్రెస్దే ఆధి పత్యం ఉండేది. అప్పట్లో.. అధికార బీఆర్ఎస్ మండలిలోని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టనున్నారన్న వార్తలు రావడంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. మండలి ఛైర్మన్ పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం పెడితే ఆ పార్టీకి ఉన్న సంఖ్యా బలంతో తేలికగా నెగ్గుతుంది. సభలో బీఆర్ఎస్ ఆధిపత్యా న్ని గండి కొట్టేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష వైపు మొగ్గు చూపు తోంది. బీఆర్ఎస్ నుంచి 14 మంది ఎమ్మెల్సీలను చేర్చుకుంటే మండలి లో కాంగ్రెస్ సంఖ్యాబలం 20కి చేరుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావి స్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మొత్తం మీద మండలి ఛైర్మన్ గుత్తాపై పెట్టానున్న అవిశ్వాస తీర్మాన రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.


# ఘోర రైలు ప్రమాదం..

- కాంచన్‌జంఘా ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు
- ఘటన 15 మంది మృతి చెందినట్లు ప్రకటన
- 60 మంది గాయపడినట్లు తెలిపిన అధికారులు
- మృతులకు రైల్వేశాఖ రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన



డిల్లీ: పశ్చిమబెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృఎతిచెందిన వారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఎక్స్గ్రేషియా ప్రకటించారు. ఈ దుర్ఘటనలో మృఎతిచెందిన కుటుంబసభ్యులకు రూ.10లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడినవారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.50వేలు చొప్పున ఇస్తామని తెలిపారు. సోమవారం ఉదయం డార్జిలింగ్ జిల్లాలో సీల్దా నుంచి వెళ్తున్న కాంచన్జంఘా ఎక్స్ప్రెస్ను ఓ గూడ్స్ రైలు ఢీకొన్న దుర్ఘటనలో 15 మంది ప్రయాణికులు దుర్మరణం పాలవగా.. 60 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన చాలా దురదృఎష్టకరమని, సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నట్లు రైల్వేమంత్రి వైష్ణవ్ తొలుత పేర్కొన్నారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృఎందాలు పరస్పర సహకారంతో పని చేస్తున్నాయని తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలిస్తున్నామన్నారు. ఘటనా స్థలికి సీనియర్ ఉన్నతాధికారులు చేరుకున్నారని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనపై రైల్వేశాఖ సహాయమంత్రి రవ్నీత్ సింగ్ బిట్టూ స్పందించారు. ఈ విషాద ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

# జాబ్ క్యాలండర్ ఎక్కడ..?



- నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత ఆందోళన చెందుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాడ పత్తా లేదని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ పోస్టులు పెంచాలని కోరారు, ఇప్పుడు గ్రూప్ విద్యార్థులు పోస్టులు పెంచాలని కోరితే స్పందించడం లేదన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ ఎగ్జామ్కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1:100 విధానం అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యుతను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయా లని అభ్యర్థులు బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలయిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్ ఎప్పుడిస్తరని అవ్వతాతలు అడుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పెన్షన్ వచ్చేందని అంటున్నారని తెలిపారు. రెండు నెలల నుంచి ఆసరా పింఛన్ రావడం లేదని వెల్లడించారు. అవ్వతాతలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పింఛన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో తీసుకున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజాపాలన ఆచరణలో ఏమైందన్నారు. పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకని నిలదీశారు. ఏపీ సీఎం మొదటి సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారని, మీరు ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. పక్కన ఆంధ్రప్రదేశ్ ఇచ్చినప్పుడు మీరెందుకు ఇవ్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వికలాంగులకు రూ.6 వేల పింఛన్ వెంటనే ఇవ్వాలన్నారు. చేనేత, గీత కార్మికులకు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ పేషెంట్లకు బీఆర్ఎస్ హాయంలో పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చామని చెప్పారు. ఇంటికి రెండు పింఛన్లు ఇస్తామన్నారని గుర్తుచేశారు. ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు ఇస్తే ఆశా వర్కర్లు ఎందుకు వైద్యవిధాన పరిషత్కు వస్తారని ప్రశ్నించారు. ఎస్యైఎం కింద 17 వేల మంది పనిచేస్తున్నారని, వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు నెలల నుంచి సఫాయి కార్మికులకు ఎందుకు వేతనాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. వెంటనే గ్రామపంచాయతీయలకు నిధులు విడుదల చేయాలన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉందని ఇవ్వట్లేదని, 1.5 లక్షల మంది చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు రోడ్లు ఎక్కుతున్నారని, 60 వేల మంది జీతాల కోసం వేచిచూస్తున్నారన్నారు. తమ హాయాంలో వారికి జీతాలు ఆపలేదన్నారు

## నడిగడ్డితండా హత్యాచార బాధిత కుటుంబాన్ని
# పరామర్శించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి : నడిగడ్డతండాలో హత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు. మరిపెడ మండలం ఎల్లంపేటలోని బాధిత గిరిజన కుటుంబాన్ని మంత్రి సీతక్క స్వయంగా వెళ్లి ఓదార్చారు. జూన్ 7న మియాపూర్ నడిగడ్డతండాలో బాలికపై హత్యాచారం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృఎష్టించడం, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దీంతో తాజాగా మంత్రి సీతక్క బాధితుల స్వగ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బాలికలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలకు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలే ప్రధాన కారణం. తెలంగాణలో గంజాయి, డ్రగ్స్పై సీఎం రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపుతున్నారు.

అత్యాచారాలు, హత్యాచారాలకు పాల్పడే నిందితులు ఎవరైనా, ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు. ఈ విషయంలో పోలీసులకు సీఎం పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది. వారికి ప్రభుత్వం తరఫున అందాల్సిన లబ్ధిని అందిస్తాం అని చెప్పారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
మంగళవారం
18 జూన్ 2024


# నాణానికి అటూ ఇటూ

## ▪ సాదాసీదా జీవితం గడిపిన సీఎంలు

## ▪ అవినీతి మరకలతో జైలు జీవితం గడిపిన నేతలు కొందరు


ఈ సువిశాల భారతావనిలో అవినీతి కేసులతో అరెస్టయిన నేతలు కొందరైతే నాణేనికి మరోవైపులాగా ముఖ్యమంత్రులుగా ఉంటూనే అత్యంత సామాన్యులలాగా జీవితాన్ని సాగించిన నేతలు కూడా కొందరు ఉన్నారు. వీరిలో అనేక మంది పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుని ఓ వెలుగు వెలిగిన వాళ్లే.... సాధారణ పరిస్థితులను సైతం అర్థం చేసుకుని సామాన్యుడిలా బతుకుతున్న ఈశాన్య భారతంలోని త్రిపురకు ముఖ్యమంత్రులుగా చేసిన మాణిక్ సర్కార్, నృపేన్ చక్రవర్తి, మొన్నటిదాకా ఒడిషా ముఖ్యమంత్రిగా చేసిన నవీన్ పట్నాయక్, గోవా ముఖ్యమంత్రిగా చేసిన మనోహర్ పారికర్ వంటివారు ఆ పదవిలో ఉంటూ కూడా అతి సామాన్య జీవితాన్ని గడిపారు. మరి కొందరు ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు ఉన్న ఈ దేశంలో కుంభకోణాలకు పాల్పడి కొందరు, ఆరోపణలు ఆపాదించబడి కొందరు జైలు జీవితం కొన్నాళ్లు గడపడం విశేషం. ఈ ఇరువర్గాలకు చెందిన రాజకీయ నేతలను ఓ సారి పరికిస్తే....

నిన్నటినుంచి తెలుగు రాష్ట్రాలలో ఏ ఇద్దరు కలిసినా రుషికొండ భవనాలలోని కళ్ళు చెదిరే నిర్మాణాల గురించే చర్చ! జనానికి కడుపు రగిలిపోతోంది(వైసీపీ అభిమానులకు మినహాయించి). మన డబ్బును వేరేవాళ్ళు మంచినీళ్ళలాగా ఖర్చుపెట్టి విలాసాలు అనుభవిస్తుంటే కడుపు మండకుండా ఉంటుందా? జగన్మోహన్ రెడ్డే కాదు, తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో కేజ్రీవాల్లది కూడా ఇదే తంతు. జనం డబ్బుతో జల్సాలు చేసుకోవటం. జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకు సెంటు భూమి విదిల్చి, తాను మాత్రం 1.41 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో బృహత్తర రాజప్రాసాదాన్ని నిర్మించుకుంటే, కేసీఆర్ 1.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రగతి భవన్ నిర్మించుకున్నారు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలను పేదలకు, పెత్తందార్లయిన ప్రత్యర్థులకు మధ్యజరిగే క్లాస్ వార్గా అభివర్ణించిన జగన్, రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి రు.45 కోట్లు ఖర్చుచేస్తే, పేదల ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తానని చెప్పుకున్న కేసీఆర్ రు.45.91 కోట్లు(అధికారిక గణాంకాలు) ఖర్చుచేశారు. తమ భవనాలలో దేశవిదేశాలకు చెందిన అత్యంత ఖరీదైన, విలాసవంతమైన నిర్మాణ సామాగ్రిని వినియోగించారు. విచిత్రంగా అవినీతిపై పోరాట ఉద్యమం ద్వారా ఫోకస్లోకి వచ్చి, తదనంతరం ముఖ్యమంత్రి అయిన కేజ్రీవాల్ కూడా ఇదే విధంగా తన భవనం పునర్నిర్మాణానికి ఇంతే మొత్తంలో రు.45 కోట్లు ఖర్చుపెట్టారు.


మొదటిసారి ఢిల్లీ ఎన్నికలలో పోటీ చేసే సమయంలో, తాను ముఖ్యమంత్రినయితే సాదాసీదా జీవితం గడుపుతానని, తనకు నాలుగైదు గదుల ఇల్లు చాలని చెప్పిన కేజ్రీవాల్, రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత పద్ధతులన్నీ మార్చేశారు. తన ఇంటి పునర్నిర్మాణానికి విడతలవారీగా రు.45 కోట్లు ఖర్చుపెట్టి తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు.

### నృపేన్ చక్రవర్తి



త్రిపురకు 1978 నుంచి 1988 దాకా ముఖ్యమం త్రిగా చేసిన నృాపేన్ చక్రవర్తి నివాస ముండే ప్రభుత్వ బంగళాలో కనీ సం ఏసీ కూడా ఉండే ది కాదు. ఆయన తన బట్టలు తానే ఉతుక్కు నేవారు. 1988లో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోవటంతో తన ట్రంకుపెట్టెను తీసుకుని ఒక రిక్షాలో అధికారిక బంగళాను ఖాళీచేసి వెళ్ళారు.

### నవీన్ పట్నాయక్



ఇక మొన్నటిదాకా ఒడిషా ముఖ్య మంత్రిగా ఉన్న నవీన్ పట్నాయక్ విషయానికొస్తే, ఆయన 24 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. ఈ మొత్తంకాలం ఆయన తనకు వారసత్వంగా సంక్రమించిన ఇంటినే నివాసంగా వాడుకునేవారు.ఒక డొక్కు మారుతి ఎస్టీమ్ కారులోనే చాలా సంవత్సరాలు తిరిగారు. అయితే అది ఒక రోజు వర్షంలో ఆగిపోయి మొరాయించటంతో అధికారుల ఒత్తిడిమేరకు మారుతి కంపెనీదే ఎస్ఎక్స్4 కారు కొనుగోలు చేశారు.

### మాణిక్ సర్కార్



ఇక అదే రాష్ట్రానికి 19 98లో ముఖ్య మంత్రి అయిన మాణిక్ సర్కార్ది కూడా అదేరకం జీవనశైలి. ముఖ్య మంత్రి అయినా కూడా తమ ముత్తాతలనాటి ఇంట్లోనే నివాసం ఉండేవారు. తనకు సీఎమ్గా వచ్చే జీతం మొత్తాన్నీ పార్టీకి ఇచ్చేసేవారు, రు.5,000 మాత్రం ఎలవెన్సా తీసుకునేవారు.

ఆయన 20 ఏళ్ళపాటు ఆ పదవిలో ఉన్న సర్కార్కు ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్ దాఖలు చేసే అవసరమే ఎప్పుడూ రాలేదు. ఆయనగానీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగినిగా పని చేసిన ఆయన భార్యగానీ ఎప్పుడూ ప్రజా రవాణా వ్యవస్థల వాహనాలలోనే ప్రయాణించేవారు. ఆయన జీవనశైలిని ప్రత్యర్థి పార్టీలవారుకూడా మెచ్చుకునేవారు. 2018లో ఆయన పార్టీ ఎన్నికల్లో ఓడిపోవటంతో ఆయన ముఖ్యమంత్రి పదవిని కోల్పోయారు.

### మనోహర్ పారికర్



గోవా ముఖ్య మంత్రి మనోహర్ పారికర్ కూడా ఇదే కోవకు చెందిన నాయకుడు. నిజాయితీకి, అత్యున్నత నైతిక విలువలకు ఆయన మారు పేరు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాకూడా అధికారిక నివాసాన్ని వాడుకోకుండా, తన సొంత ఇంట్లోనే ఉండేవారు.

ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు తనకు కేటాయించిన ఇన్నోవా వాహనాన్నే వాడేవారు. తరచూ తన సొంత స్కూటర్పై తిరుగుతూ కనిపించేవారు. కొన్నిసార్లు ప్రజా రవాణా వ్యవస్థ వాహనాలలోనే ప్రయాణిస్తుండేవారు.

తన మొబైల్ ఫోన్ బిల్లులను కూడా ప్రభుత్వ ఎలవెన్సులనుంచి కాకుండా సొంతంగా కట్టుకునేవారు. ఈయన 2019లో క్యాన్సర్ కారణంగా చనిపోయారు.


# అవినీతి కేసుల్లో అరెస్టయిన సీఎంలు, మాజీ ముఖ్యమంత్రులు వీళ్లే..

### అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. మద్యం పాలసీ కేసులో ఆయన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యమంత్రి పదవిలో ఉండగానే అరెస్టయిన తొలి ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్ రికార్డులకెక్కారు. ముఖ్యమంత్రులుగా పని చేసి...అవినీతి కేసుల్లో ఇరుక్కున్న వారు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు చాలా మందే ఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో చాలా పార్టీలకు చెందిన నేతలు ఉన్నారు. కొందరు అరెస్టయి జైలు జీవితం గడువుతుంటే...మరికొందరు బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంకొందరిపై ఆరోపణలు రుజువు కావాల్సి ఉంది. ముఖ్యమంత్రులుగా పని చేసిన వారిపై కేసులు...ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉన్నాయి. బిహార్ ముఖ్యమంత్రిగా పని చేసిన లాలు ప్రసాద్ యాదవ్, తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన జయలలిత, జార్ఖండ్ ముఖ్యమంత్రులుగా పని చేసిన మధుకోడా, హేమంత్ సోరెన్, హర్యానా సీఎంగా పని చేసిన ఓం ప్రకాశ్ చౌతాలా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, అక్రమాస్తుల కేసులో ఏపీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లి వచ్చారు.


### స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు



స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్టు చేసింది.

దాదాపు రెండు నెలల పాటు జైలులో ఉన్నారు చంద్రబాబు నాయుడు. చంద్ర బాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామంటూ రూ.3300 కోట్లకు సీమెన్స్ సంస్థ - డిజైన్టెక్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో ప్రభుత్వం 10శాతం నిధులు, మిగిలిన 90 శాతం సీమెన్స్ సంస్థ చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ప్రభుత్వం తరవున 10శాతం వాటాగా జీఎస్టీతో కలిపి రూ.370 కోట్లను అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం చెల్లించిన రూ.370 కోట్లలో రూ.240 కోట్ల రూపాయలను సీమెన్స్ సంస్థ పేరుతో కాకుండా డిజైన్టెక్ సంస్థకు బదలాయించారంటూ ఏపీ సీఐడీ అభియోగాలు నమోదు చేసింది. కేబినెట్ను తప్పుదారిపట్టించి ఆ తర్వాత ఒప్పందంలో మరొకటిపెట్టి డబ్బులు కాజేశారని అభియోగాలు ఉన్నాయి. దీనిపై గత కొంత కాలంగా లోతుగా విచారిస్తున్న సీఐడీ పలువురిపై కేసులు కూడా నమోదు చేసింది. 1995 నుంచి 1999, 1999 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా 2014 నుంచి 2019 వరకు పని చేశారు.

### ఉపాధ్యాయ నియామకాల కేసులో చౌతాలా




హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా...ఉపాధ్యాయ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసులో జైలుకు వెళ్లారు. ఈ కేసులో 2013లో కోర్టు దోషిగా తేల్చడంతో పదేళ్ల శిక్ష పడింది. ప్రస్తుతం ఆయన జైలులోనే ఉన్నారు. అక్రమాస్తుల కేసులోనూ 2022లో కోర్టు ఆయనకు మరో నాలుగేళ్ళ శిక్ష విధించింది. 1989 నుంచి 2005 వరకు నాలుగు పర్యాయాలు హర్యానా ముఖ్యమంత్రిగా పని చేశాడు. ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో ఏపీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 16నెలల పాటు జైలు శిక్షఅనుభవించారు. జైలు నుంచి విడుదలయిన తర్వాత సీఎం అయ్యారు. అనేక మంది ముఖ్యమంత్రులపై వివిధ రకాల కేసులు ఉన్నాయి. ఈ జాబితాలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, కర్ణాటక మాజీ సీఎం యడియూరప్ప, స్టాలిన్ వంటి వారిపై కేసులు ఉన్నాయి.

### దాణా కుంభకోణం కేసులో లాలూ

దాణా కుంభకోణం కేసులో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లారు. పశువుల దాణా కుంభకోణం కేసులో లాలూతో పాటు మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రాలను 2013లో న్యాయస్థానం దోషిగా తేల్చడంతో జైలుకు వెళ్లారు. అనంతరం బెయిల్ బయటకు వచ్చారు లాలూ ప్రసాద్. 1990-1997 మధ్యకాలంలో బిహార్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.



### ఝార్ఖండ్ నుంచి ఇద్దరు సీఎంలు జైలుకు





ఝార్ఖండ్ కు సీఎంగా పని చేసిన మధుకోడా...మైనింగ్ కేసులో 2009లో అరెస్టయ్యారు. 2006-2008 మధ్య ఝార్ఖండ్ సీఎంగా పనిచేశారు మధు కోడా. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన ఈ ఏడాది జనవరి 31న అరెస్టయ్యారు. 2013-2024 మధ్య కాలంలో ఝార్ఖండ్ సీఎంగా పనిచేశారు.

### కలర్ టీవీ కొనుకోళ్ల కేసులో దివంగత సీఎం జయలలిత



1996లో డిసెంబరు 7న జయలలిత అరెస్టయ్యారు. కలర్ టీవీల కొనుగోళ్లలో అవకతవకలకు సంబంధించిన కేసులో జైలుకు వెళ్లివచ్చారు. నెల రోజుల పాటు జైలులో ఉన్న తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. 2014లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో...జయలలితను కోర్టు దోషిగా తేల్చింది. దీంతో రెండోసారి తలైవి జైలుకు వెళ్లాల్సి వచ్చింది.


2016 ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. మరణించే వరకు తమిళనాడు సీఎంగా పని చేశారు. 1991 నుంచి 1996, 2001 లో కొంతకాలం, 2002 నుంచి 2006 దాకా కూడా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.



## ఇటలీ శుభారంభం

యూరో కప్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇటలీ శుభారంభం చేసింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన గ్రూప్- బి మ్యాచ్లో ఆ జట్టు 2-1 తేడాతో అల్బేనియాను ఓడించింది. డార్ట్మండ్ (జర్మనీ): యూరో కప్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇటలీ శుభారంభం చేసింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన గ్రూప్- బి మ్యాచ్లో ఆ జట్టు 2-1 తేడాతో అల్బేనియాను ఓడించింది. ఇటలీ తరఫున బస్టోని (11వ నిమిషంలో), బెరెల్లా (16వ) చెరో గోల్ చేశారు. అల్బేనియా జట్టులో నమోదైన ఏకైక గోల్ను బజ్రామి (1వ) కొట్టాడు. మ్యాచ్ మొదలైన 23 సెకన్లకే బజ్రామి బంతిని గోల్పోస్టులోకి పంపి ఇటలీని కంగుతినిపించాడు. 64 ఏళ్ల యూరో కప్ చరిత్రలో ఓ మ్యాచ్లో అత్యంత తక్కువ సమయంలో నమోదైన గోల్ ఇదే. కానీ ఈ ఊహించని షాక్ నుంచి ఇటలీ త్వరగానే కోలుకుంది. అత్యుత్తమ ఆటతీరుతో అలరించింది. ప్రత్యర్థి గోల్పోస్టుపై దాడులను తీవ్రతరం చేసింది. అయిదు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదట బస్టోని తలతో బంతిని గోల్పోస్టులోకి పంపగా.. అనంతరం బెరెల్లా మెరుపు కిక్తో గోల్ రాబట్టాడు. అక్కడి నుంచి బంతిపై ఇటలీ నియంత్రణ కొనసాగింది. ఆధిపత్యాన్ని చివరి వరకూ నిలబెట్టుకుని ఆ జట్టు విజయతీరాలకు చేరింది. మరోవైపు గ్రూప్- డి పోరులో నెదర్లాండ్స్ 2-1తో పోలెండ్పై గెలిచింది. గక్పో (29వ), వెగోస్ట్ (83వ) నెదర్లాండ్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. పోలెండ్ ఆటగాడు బుక్సా (16వ) గోల్తో మెరిశాడు. ఆరంభంలో 0-1తో వెనుకబడ్డ నెదర్లాండ్స్.. గక్పో గోల్తో స్కోరు సమం చేసింది. అక్కడి నుంచి పోరు మరింత హోరాహోరీగా సాగింది. డ్రాగా ముగిసేలా కనిపించిన మ్యాచ్లో చివర్లో వెగోస్ట్ గోల్తో డచ్ జట్టు నెగ్గింది.

# చిన్న దెబ్బ.. పెద్ద గాయం







టీ20 ప్రపంచకప్ 2024లో మూడు పెద్ద జట్లు కనీసం తొలి రౌండ్ను అధిగమించకపోగా చిన్న జట్లు ముందుకెళ్లి సంచలనం సృష్టించాయి!

20 జట్లతో టీ20 ప్రపంచకప్ మొదలవుతుంది అనగానే సూపర్-8 చేరే జట్లేవో అభిమానులు ముందే ఊహించుకుని ఉంటారు. ఎందుకంటే లీగ్ దశలో ఉన్న పసికూనలను చూస్తే పెద్ద జట్లు తేలిగ్గా ప్రపంచకప్లో రెండో రౌండ్ చేరతాయని అనిపించింది. కానీ అనూహ్యంగా మూడు పెద్ద జట్లు కనీసం తొలి రౌండ్ను అధిగమించకపోగా చిన్న జట్లు ముందుకెళ్లి సంచలనం సృష్టించాయి! అలా తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టిన జట్లు న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక అయితే.. అనూహ్య విజయాలతో తొలిసారి ఓ మెగా టోర్నీలో రెండో రౌండ్ చేరిన జట్లు అఫ్గానిస్థాన్, అమెరికా.

కివీస్ అనూహ్యంగా..

ఈ టోర్నీలో తొలి రౌండ్లోనే పాకిస్థాన్, శ్రీలంక వెనుదిరగడం కంటే న్యూజిలాండ్ ఇంటి ముఖం పట్టడమే అన్నిటికంటే పెద్ద షాక్. ఐసీసీ టోర్నీ అంటే ఏదో పూనకం వచ్చినట్లు ఆడేసే న్యూజిలాండ్ ఈసారి అనూహ్యంగా చతికిలబడింది. ప్రపంచకప్లో ఎంతో బలమైన రికార్డు ఉన్న కివీస్ స్థాయికి తగ్గ ప్రదర్శనే చేయలేదు. టోర్నీ ఏదైనా కనీసం నాకౌట్కు వెళ్లే న్యూజిలాండ్ ఈసారి పసికూన మాదిరిగా ఆడింది. అఫ్గానిస్థాన్తో మ్యాచే ఇందుకు ఉదాహరణ. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉండి కూడా తనతో పోల్చుకుంటే బలహీనమైన అఫ్గాన్ చేతిలో కివీస్ 75 పరుగులకే ఆలౌటై ఆ పై ఓడిపోవడం ఈ టోర్నీలోనే పెద్ద సంచలనం. టోర్నీ తొలి మ్యాచ్లోనే తగిలిన ఈ దెబ్బ న్యూజిలాండ్ను కోలుకోనీయకుండా చేసింది. ఆ తర్వాత వెస్టిండీస్ చేతిలోనూ ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. బౌలింగ్లో గొప్పగా రాణించినా.. ఆఖర్లో పట్టు విడిచి పరుగులు ఇచ్చేయడం ఆ జట్టును ముంచింది. రుథర్ఫర్డ్ ఎడాపెడా బాది విండీస్కు పోరాడే స్కోరు సాధించిపెట్టగా.. ఆ తర్వాత కరీబియన్ జట్టు తెలివిగా బౌలింగ్ చేసి కివీస్ను కట్టడి చేసింది. ఈ ఓటమే ఆ జట్టుకు సూపర్-8 అవకాశాలను క్లిష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ప్రపంచ క్రికెట్లో తన ముద్ర వేస్తూ వచ్చిన అఫ్గాన్.. ఓ పెద్ద టోర్నీలో తొలిసారి రెండో రౌండ్లోకి దూసుకెళ్లి సత్తా చాటింది.

ఆ రెండూ కూడా!

ఇక సంచలనాలకు మారుపేరైన పాకిస్థాన్.. ఓ మాదిరి బలమైన జట్టయిన శ్రీలంక నిష్క్రమించడం కూడా షాకే. ఆతిథ్య అమెరికా చేతిలో ఓడిపోయి సర్వత్రా విమర్శలు ఎదుర్కొన్న పాకిస్థాన్.. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి భారత్కు తలొంచి టోర్నీలో ముందుకెళ్లే అవకాశాలను దెబ్బ తీసుకుంది. ఆ తర్వాత కెనడాపై గెలిచి అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. కానీ అమెరికా-ఐర్లాండ్ మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో అమెరికా ముందంజ వేసి పాక్కు దెబ్బ కొట్టింది. దీంతో తొలి రౌండ్లోనే ఈ మాజీ ఛాంపియన్ ఇంటిముఖం పట్టింది. ఇక శ్రీలంక కూడా కూడా పాక్ మాదిరే ఆడిన తొలి రెండు మ్యాచ్లో ఓడిపోయింది. మొదట దక్షిణాఫ్రికా, తర్వాత బంగ్లాదేశ్ చేతిలో ఓడడం ఆ జట్టు సూపర్-8 అవకాశాలను దెబ్బ తీసింది. ఆ తర్వాత నేపాల్తో పోరు వర్షం కారణంగా రద్దవడంతో లంక ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. ముఖ్యంగా బ్యాటింగ్లో ఘోర వైఫల్యం ఆ జట్టును దెబ్బ తీసింది. దక్షిణాఫ్రికాపై 77 పరుగులకే ఆలౌటైన లంక.. బంగ్లాపై 124 పరుగులే చేయగలిగింది. ఈ వైఫల్యం ఆ జట్టు ఓటమికి ప్రధాన కారణం. ఈ టోర్నీలో ముందుకు వెళ్లలేకపోయినా పాపువా న్యూగినీ, నేపాల్ జట్లు కూడా తక్కువేం కాదు. ముఖ్యంగా దక్షిణాఫ్రికా లాంటి బలమైన జట్టు చేతిలో నేపాల్ ఒకే ఒక్క పరుగు తేడాతో ఓడి తన సత్తా ఏంటో చాటింది. ముమ్ముందు టోర్నీల్లో ఈ కూనలతో పెద్ద జట్లు జాగ్రత్తగా ఉండక తప్పదు అని ఈ టీ20 ప్రపంచకప్ ద్వారా నిరూపితమైంది.

# నేపాల్ను చిత్తు చేసిన బంగ్లాదేశ్.. సూపర్-8కి అర్హత

తన చివరి లీగ్ మ్యాచ్లో విజయం సాధించిన బంగ్లాదేశ్ టీ20 ప్రపంచ కప్ సూపర్-8కి అర్హత సాధించింది. ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ (20 2024) లీగ్ స్టేజ్లో ఇంకా రెండు మ్యాచ్లు మాత్రమే మిగిలిఉన్నాయి. తాజాగా నేపాల్పై బంగ్లాదేశ్ విజయం సాధించి గ్రూప్-గ్రా నుంచి రెండో జట్టుగా సూపర్-8కి అర్హత సాధించింది. దీంతో నెదర్లాండ్స్ ఆశలకు గండి పడింది. ఆ జట్టు ఆడిన చివరి మ్యాచ్ నామమాత్రంగా మిగిలింది. దీంతో సూపర్ -8కి చేరిన జట్లేవో తేలిపోయాయి. బౌలింగ్లో అదరగొట్టిన తన్జిమ్ తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 19.3 ఓవర్లలో 106 పరుగులకే ఆలౌటైంది. షకిబ్ (17) టాప్ స్కోరర్ కావడం గమనార్హం. నేపాల్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో బంగ్లా దూకుడుగా ఆడలేకపోయింది. లామిచానె, సోంపాల్, దీపేంద్ర సింగ్, రోహిత్ పౌడెల్ తలో రెండేసి వికెట్లు తీశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన నేపాల్ కూడా తీవ్రంగా ఇబ్బంది పడింది. టాప్ ఆర్డర్లో ఆసిఫ్ (17) మినహా ఎవరూ రాణించలేదు. అయితే, మిడిలార్డర్లో కుశాల్ (27), దీపేంద్ర సింగ్ (25) కీలక భాగస్వామ్యం నిర్మించి జట్టును గెలిపించేందుకు ప్రయత్నించారు. అయితే, వారిద్దరూ స్వల్ప వ్యవధిలో ఔట్ కావడంతో నేపాల్ వెనకబడిపోయింది. చివరికి 19.2 ఓవర్లలో 85 పరుగులకే ఆలౌటైంది. ఇదే స్కోరు మీద నేపాల్ నాలుగు వికెట్లు కోల్పోవడం గమనార్హం. బంగ్లా బౌలర్ తన్జిమ్ (4/7) దెబ్బకు నేపాల్ కుదేలైంది. ముస్తాఫిజర్ (3/7), షకిబ్ (2/9) మంచి సహకారం అందించారు. నామమాత్రపు మ్యాచుల్లో శ్రీలంక, పాక్ విజయం సూపర్-8కి అర్హత సాధించే అవకాశం లేని శ్రీలంక, పాకిస్థాన్ తమ చివరి లీగ్ మ్యాచుల్లో విజయం సాధించాయి. నెదర్లాండ్స్పై శ్రీలంక 83 పరుగుల తేడాతో గెలువగా.. ఐర్లాండ్పై పాకిస్థాన్ అతికష్టంగా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి ఇంటిముఖం పట్టాయి. ఇవాళ రాత్రి 8 గంటలకు న్యూజిలాండ్ - పాపువా న్యూగినీ మ్యాచ్ జరగనుంది. ఇది కూడా నామమాత్రమే. మంగళవారం ఉదయం 6 గంటలకు వెస్టిండీస్-అఫ్గానిస్థాన్ చివరి పోరుతో లీగ్ స్టేజ్ ముగుస్తుంది.




# భజన్కు పారిస్ కోటా




భారత యువ ఆర్చర్ భజన్ కౌర్ పారిస్ ఒలింపిక్స్ కోటా స్థానాన్ని గెలిచింది. క్వాలిఫయర్స్ టోర్నీలో మహిళల రికర్వ్ సింగిల్స్లో స్వర్ణం సాధించిన ఆమె.. ఈ క్రమంలో దేశానికి కోటా స్థానాన్ని అందించింది.

క్వాలిఫయర్స్లో పసిడి గురి

దీపిక విఫలం

అంటాల్య: భారత యువ ఆర్చర్ భజన్ కౌర్ పారిస్ ఒలింపిక్స్ కోటా స్థానాన్ని గెలిచింది. క్వాలిఫయర్స్ టోర్నీలో మహిళల రికర్వ్ సింగిల్స్లో స్వర్ణం సాధించిన ఆమె.. ఈ క్రమంలో దేశానికి కోటా స్థానాన్ని అందించింది. ఆదివారం తుదిపోరులో భజన్ 6-2తో టాప్సీడ్ మొబినా (ఇరాన్)కు షాకిచ్చింది. సింగిల్స్లో పారిస్ బెర్తు సాధించిన భారత రెండో ఆర్చర్ భజన్. పురుషుల రికర్వ్ సింగిల్స్లో విజయవాడ కుర్రాడు బొమ్మదేవర ధీరజ్ కోటా గెలుచుకున్నాడు. సింగిల్స్లో ఒక దేశానికి రెండే కోటా స్థానాలు లభిస్తాయి. మరోవైపు అంకిత భాకత్ పోరాటం క్వార్టర్ఫైనల్లోనే ముగిసింది. ఆమె 4-6తో మొబినా చేతిలో పరాజయం చవిచూసింది. ఇంకోవైపు స్టార్ ఆర్చర్ దీపిక కుమారికి నిరాశ ఎదురైంది. దీపిక 4-6తో రంజానోవా (అజర్బైజాన్) చేతిలో ఓడింది. టీమ్ విభాగాల్లో భారత జట్లు కోటాలు సాధించడంలో విఫలమయ్యాయి. క్వార్టర్స్లో పురుషుల జట్టు 4-5తో మెక్సికో చేతిలో ఓడగా.. ప్రిక్వార్టర్స్లో మహిళల జట్టు 3-5తో ఉక్రెయిన్కు తలొంచింది. అయితే జూన్ 24న కటాఫ్ తేదీ నాటికి ర్యాంకింగ్స్ను బట్టి భారత జట్లు బెర్తులు సాధించే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రికర్వ్ టీమ్ ర్యాంకింగ్స్లో భారత పురుషుల జట్టు రెండో స్థానంలో, మహిళల జట్టు ఎనిమిదో స్థానంలో ఉన్నాయి.

# అలాంటప్పుడు.. అక్కడ మ్యాచ్లు నిర్వహించొద్దు



తొలిసారి మెగా టోర్నీకి ఆతిథ్యమిస్తున్న అమెరికాలో సరైన సదుపాయాలు మాత్రం కానరావడం లేదు. ప్రాక్టీస్ చేసుకోవడానికి, జిమ్ చేసుకోవడానికి భారత ఆటగాళ్లు ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. మైదానం చిత్తడిగా ఉండటంతో మ్యాచ్ను రద్దు చేసిన పరిస్థితి తలెత్తింది.

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచకప్లో (20 2024) వర్షం కారణంగా మ్యాచ్లు రద్దు కావడంతో.. ఆ ప్రభావం కొన్ని జట్లపై తీవ్రంగా పడింది. మరీ ముఖ్యంగా యూఎస్ఏలోని ఫ్లోరిడా వేదికగా జరిగిన మ్యాచ్లు వర్షార్పణం అయ్యాయి. మరికొన్ని మ్యాచ్లకు వర్షం ఆగినా.. మైదానం చిత్తడిగా ఉండటంతో ఆడేందుకు వీల్లేకుండా పోయింది. భారత్-కెనడా మ్యాచ్ ఇలానే రద్దైంది. దీనిపై టీమ్ఇండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ( ) తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీస సదుపాయాలు లేనిచోట మ్యాచ్లను నిర్వహించిన ఐసీసీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

రెండు గ్రూప్లుగా సూపర్-8.. ఆ టీమ్లు ఇవే

ఐసీసీకి నాదొక విన్నపం. మొత్తం మైదానాన్ని కప్పడానికి కవర్లు లేనిచోట మ్యాచ్లు నిర్వహించకూడదు. ఒక్క పిచ్నే కప్పి మైదానంలోని మిగతా ప్రాంతాలను వదిలేయకూడదు. స్టార్ క్రికెటర్లను చూసేందుకు భారీగా అభిమానులు మైదానానికి వస్తారు. వారిని నిరుత్సాహపరచడం సరైంది కాదు అని గావస్కర్ అన్నాడు. ఫ్లోరిడా మైదానంలోని సదుపాయాలపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ కూడా స్పందించాడు. భారీ టోర్నీలో ఇలాంటివి చోటు చేసుకోవడం విచిత్రంగా ఉంది. మైదానాన్ని పూర్తిగా కప్పడానికి కవర్లు ఎందుకు లేవో అర్థం కావట్లేదు. ఇంత డబ్బున్నా.. ఔట్ఫీల్డ్ పచ్చిగా ఉన్నందున ఇప్పటికీ మ్యాచ్లు రద్దువుతున్నాయి అని వాన్ వ్యాఖ్యానించాడు.

దూబెతో బౌలింగ్ చేయించకపోతే..: శ్రీశాంత్

శివమ్ దూబె ఆల్రౌండర్. అతడు మీడియం పేస్ బౌలింగ్ కూడా వేయగలడు. కానీ, భారత మేనేజ్మెంట్ అతడితో బౌలింగ్ చేయించడం లేదు. యూఎస్ఏపై నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. అయితే, దూబెతో బౌలింగ్ వేయించకపోతే అతడి స్థానంలో బెటర్ బ్యాటర్ను తీసుకోవడం మేలు. సంజూశాంసన్ తుది జట్టులో ఉంటే ఫినిషింగ్ బాగుంటుందని భావిస్తున్నా. దూబెను బౌలర్గానూ వినియోగించుకోవాలని అనుకుంటే అతడే సరైన ఎంపిక అవుతుంది. అలాకాకుండా బ్యాటర్గానే ఆడిస్తే సంజూకు అవకాశం ఇవ్వొచ్చు. ఛాన్స్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నాడు. తప్పకుండా తనను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తాడు అని శ్రీశాంత్ తెలిపాడు.

### రెండు గ్రూప్లుగా సూపర్-8..

# ఆ టీమ్లు ఇవే



టీ20 ప్రపంచ కప్లో టాప్-8 టీమ్లు ఏవో తేలిపోయాయి. సూపర్-8 పోరులో తలపడేందుకు సిద్ధమవుతున్నాయి.

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన పాకిస్థాన్ లీగ్ స్టేజ్లోనే ఇంటిముఖం పట్టింది. ఇక కీలకమైన రెండో దశకు తెరలేవనుంది. ఇవాళ్టితో లీగ్ స్టేజ్ ముగిసి.. బుధవారం నుంచి సూపర్-8 పోరు ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆ ఎనిమిది జట్లేవో తెలిసిపోయింది. ఇవి కూడా రెండు గ్రూప్లుగా విడిపోయి తలపడతాయి. మరి ఆ గ్రూప్ల ఏంటి? మ్యాచ్లు ఎప్పుడు మొదలవుతాయో చూద్దాం..

ఏ గ్రూప్లో ఎవరంటే?

ఐసీసీ ర్యాంకుల ప్రకారం జట్లకు సీడింగ్ల కేటాయింపు జరిగింది. గ్రూప్- నుంచి భారత్, యూఎస్ఏ అర్హత సాధించాయి. గ్రూప్- నుంచి ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా.. గ్రూప్- నుంచి అఫ్గానిస్థాన్, వెస్టిండీస్.. గ్రూప్- నుంచి దక్షిణాఫ్రికా బంగ్లాదేశ్ అర్హత దక్కించుకున్నాయి.

లీగ్ స్టేజ్లో 1, 2, 1, గ్రా2గా ఉన్న టీమ్లు సూపర్-8లో గ్రూప్-1గా ఉంటాయి. ఇందులో భారత్, ఆస్ట్రేలియా, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ చోటు సంపాదించాయి. ఇక గ్రూప్-2లో 2, 1, 2, గ్రా1 అయిన యూఎస్ఏ, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ తలపడతాయి. ఇందులో ఒక్కో జట్టు ప్రత్యర్థితో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఆయా గ్రూపుల్లో మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన టీమ్లు సెమీస్కు చేరతాయి.

భారత్ మ్యాచ్లు ఇవే..

బార్బడోస్ వేదికగా అఫ్గానిస్థాన్తో జూన్ 20న మ్యాచ్
ఆంటిగ్వా వేదికగా బంగ్లాదేశ్తో జూన్ 22న పోరు
సెయింట్ లూసియా వేదికగా ఆస్ట్రేలియాతో జూన్ 24న మ్యాచ్
టీమ్ఇండియా మ్యాచులన్నీ మన కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభం

ఇతర జట్ల మ్యాచ్లు ఇలా..

జూన్ 19: యూఎస్ఏ-దక్షిణాఫ్రికా
జూన్ 19: ఇంగ్లాండ్-వెస్టిండీస్
జూన్ 20: ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్
జూన్ 21: ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా
జూన్ 21: యూఎస్ఏ-వెస్టిండీస్
జూన్ 22: అఫ్గానిస్థాన్ - ఆస్ట్రేలియా
జూన్ 23: యూఎస్ఏ-ఇంగ్లాండ్
జూన్ 23: వెస్టిండీస్-దక్షిణాఫ్రికా
జూన్ 24: అఫ్గానిస్థాన్-బంగ్లాదేశ్

### ఛేజింగ్లో కోహ్లీని ప్రత్యేకంగా నిలిపింది అదే..


# విరాట్ సీక్రెట్ వెల్లడించిన అక్రమ్



విరాట్ కోహ్లీ ఛేజింగ్లో అనుసరించే వ్యూహాన్ని ఇటీవల పాక్ మాజీ పేసర్ వసీం అక్రమ్ వెల్లడించాడు. సమకాలీన క్రికెట్లో ఛేజ్ మాస్టర్ అంటే విరాట్ కోహ్లీనే. కొండంత లక్ష్యాలను కూడా నిలకడగా.. నిబ్బరంగా ఆడుతూ పిండి చేయగలడు. కింగ్ క్రీజులో ఉన్నంతవరకు ప్రత్యర్థి జట్టు మ్యాచ్పై ఆశలు పెట్టుకోదంటే అతిశయోక్తి కాదేమో. కోహ్లీ బ్యాటింగ్ ప్లాన్ల గురించి తాజాగా పాక్ లెజెండ్ వసీం అక్రమ్ ( ) ఓ మ్యాచ్ కామెంటరీలో స్పందించాడు. ఇటీవల ఆయన, సిద్ధూ, విరాట్ ( ) కలిసి ఓ విమానంలో ప్రయాణించినట్లు వెల్లడించాడు. ఆ సమయంలో కోహ్లీ ఎలాంటి వ్యూహాలు పాటిస్తాడో వెల్లడించమని సిద్ధూ కోరాడు. దీనికి కోహ్లీ స్పందిస్తూ వికెట్కు తగినట్లు బ్యాటింగ్ చేస్తాను. ఫ్లాట్ వికెట్లపై దూకుడుగా షాట్లు ఆడి బంతిని బౌండరీలు దాటిస్తాను. అదే కఠినమైన వికెట్ అయితే.. స్ట్రయిక్ రేటును మెరుగ్గా ఉంచేందుకు రెండు పరుగులు చొప్పున చేస్తాను. మైదానంలోకి రాకుండా ఎటువంటి ప్రణాళికను సిద్ధం చేసుకోను. ఒక్కసారి క్రీజులోకి అడుగుపెట్టాక అప్పుడు పరిస్థితిని బట్టి ఏం చేయాలో నిర్ణయించుకొంటా అన్నాడు అని అక్రమ్ గుర్తుకుతెచ్చుకొన్నాడు. పాక్ మ్యాచ్ సందర్భంగా లైవ్ కామెంట్రీలోనే అతడు ఈ విషయాన్ని పేర్కొన్నాడు.

అదే సమయంలో పక్కనే ఉన్న కామెంటేటర్ హర్షా భోగ్లే కూడా అక్రమ్ వ్యాఖ్యలతో ఏకీభవించాడు. సాధారణంగా టీ20 ఫార్మాట్, వేడి-ఉక్కపోత వాతావరణం ఉన్నచోట్ల రెండు రన్స్ చేయడం గురించి తక్కువగా మాట్లాడుతుంటారు. అలాంటి పరిస్థితుల్లో రెండు రన్స్ చేయాలంటే కోహ్లీలా ఫిట్గా ఉండాల్సిందే అని భోగ్లే పేర్కొన్నాడు.

పొట్టి ప్రపంచకప్ టోర్నీల్లో కోహ్లీనే ఇప్పటివరకు అత్యధిక పరుగులు (1146) చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అతడు 28 ఇన్నింగ్స్లు ఆడి 67 సగటు, 130 స్ట్రైక్రేటుతో ఈ ఘనత అందుకొన్నాడు. వీటిల్లో 14 అర్ధ శతకాలున్నాయి. 2014, 2016 ఎడిషన్లలో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. 2024 ప్రపంచకప్లో మాత్రం ఇప్పటివరకు మూడు మ్యాచ్లో కేవలం ఐదు పరుగులు మాత్రమే సాధించాడు.



## హరిహర వీరమల్లు షూటింగ్‌పై క్లారిటీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ సినిమా హరిహర వీరమల్లు. ఈ చిత్రం నుంచి డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి తప్పుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం డైరెక్టర్ జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ఐతే, తాజాగా ఈ సినిమా షూటింగ్ పై క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం పవన్ లైనప్ లో ఓజి, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి సినిమాలు ఉన్నాయి. అయినప్పటికీ, తన కాల్ షీట్స్ ను ముందుగా వీరమల్లు సినిమాకే పవన్ కేటాయిస్తున్నట్లు టాక్. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ వర్క్ స్టార్ట్ చేసుకోండి అంటూ పవన్ నుంచి కబురు కూడా వచ్చిందట. ఈ సినిమా షూటింగ్ జూలై మొదటి వారంలో స్టార్ట్ కానుంది. ఇక ఈ ఏడాది చివర్లో ఈ సినిమా పార్ట్-1 ను రిలీజ్ చేసే విధంగా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ఇప్పటి వరకు చిత్రీకరించిన సన్నివేశాలకు వి.ఎఫ్.ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. కాగా మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పైగా పవన్ నటిస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా ఇది.

### మహారాజాకి వస్తున్న రెస్పాన్స్
## చాలా ఆనందాన్ని ఇచ్చింది

**ఆడియన్స్ అందరికీ థాంక్ యూ: మహారాజా థాంక్ యూ మీట్‌లో హీరో విజయ్ సేతుపతి**



మహారాజా మాస్టర్ పీస్ సినిమా. ఫ్యామిలీస్ తో కలసి వెళ్లి సినిమా చూడండి. చాలా సర్ ప్రైజ్ అవుతారు: డైరెక్టర్ మారుతి

ఈ మధ్య కాలంలో నేను చూసిన మంచి సినిమా మహారాజ. మంచి కల్ట్ ఫిలిం చూసిన ఫీలింగ్ వచ్చింది: డైరెక్టర్ గోపీచంద్ మలినేని

మహారాజ చాలా పెద్ద హిట్టు. ఏ రేంజ్ కి వెళ్లి ఆగుతుందో చెప్పలేం: డైరెక్టర్ బుచ్చిబాబు సాన

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లేటెస్ట్ మాస్టర్ పీస్ 'మహారాజ'. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలోమ్యాసీవ్ గా రిలీజ్ చేసింది. విజయ్ సేతుపతి 50వ సినిమాగా జూన్ 14న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి విమర్శకులు ప్రసంశలు అందుకొని మాస్టర్ పీస్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ని సాధించి, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ థాంక్ యూ మీట్ ని నిర్వహించింది. థాంక్ యూ మీట్ లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. రిలీజ్ ముందు ప్రెస్ మీట్ కి వచ్చినప్పుడు మీ అందరూ చాలా ప్రేమ అభిమానం చూపించారు. మీ ప్రేమ చూసి కొంచెం భయం వచ్చింది. సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకున్నారు. మహారాజకి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. మీరు చూపిన ప్రేమ చూస్తుంటే.. ఇది నా హోమ్ టౌన్ లానే అనిపిస్తోంది. ఇంత కంఫర్ట్ ఇచ్చిన ఆడియన్స్ కి మీడియాకి అందరికీ థాంక్ యూ సో మచ్. తెలుగు ఆడియన్స్ ఎక్కడ కలిసి 96, మాస్టర్, విక్రమ్, ఉప్పెన.. ఇలా నా చిత్రాలన్నీ తమకు ఎంతో ఇష్టమని చెబుతుంటారు. ఆడియన్స్ అందరికీ థాంక్స్. ఈ ఈవెంట్ కి వచ్చిన డైరెక్టర్స్ అందరికీ థాంక్ యూ. నిజానికి మీరంతా వస్తారని నేను వూహించలేదు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు థాంక్. సినిమా గురించి ఇంత గొప్ప మాట్లాడటం వింటుంటే చాలా ఆనందంగా వుంది. చాలా ఎమోషనల్ గా వుంది. బుచ్చి నా యంగర్ బ్రదర్ లాంటి వాడు. ఉప్పెనలాంటి మంచి సినిమా తీశాడు. ఇప్పుడు రామ్ చరణ్ గారితో సినిమా చేస్తున్నాడు. తను ఇక్కడకి రావడం సర్ ప్రైజింగ్ గా అనిపించింది. మహారాజకి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా వుంది. అందరికీ థాంక్స్. లవ్ యూ ఆల్' అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. ఈ ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా వుంది. మహారాజ గురించి అందరూ చాలా హార్ట్ ఫుల్ గా మాట్లాడుతున్నారు. ఈ సినిమా చూసి షాక్ అయ్యాను. ఇంటర్వెల్ కే సినిమా గురించి ఇన్స్టా లో పోస్ట్ చేశాను. చాలా గొప్ప సినిమా ఇది. మాస్టర్ పీస్ సినిమా. దర్శకుడు చాలా అద్భుతంగా రాసి తీశారు. ఇలాంటి సినిమాలు చాలా రేర్ గా వస్తాయి. ఇలాంటి సినిమా తెలుగు ప్రేక్షకులకి అందించిన టీం అందరికీ థాంక్స్. విజయ్ సేతుపతి గారు ఈ జనరేష్ కి గ్రేట్ ఆర్టిస్ట్. డైరెక్టర్స్ ఫేవరేట్ హీరో. ఆయన ఇలాంటి గొప్ప సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను.

మహారాజని థియేటర్స్ లో మిస్ అవ్వొద్దు. ఫ్యామిలీస్ తో కలసి వెళ్లి సినిమా చూడండి చాలా ఎంజాయ్ చేస్తారు' అన్నారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని మాట్లాడుతూ..మహారాజ లాంటి మంచి సినిమా ఇచ్చిన విజయ్ సేతుపతి గారికి, డైరెక్టర్ గారికి థాంక్ యూ. ఈ మధ్య కాలంలో నేను చూసిన మంచి సినిమా ఇది. మంచి కల్ట్ ఫిలిం చూసిన ఫీలింగ్. ఒక మంచి సినిమా చూస్తే అది చాలా కాలం వెంటాడుతుంది. నేను అదే వైబ్ లో వున్నాను. ఈ సినిమా నాకు చాలా నచ్చింది. ఈ సినిమా చూస్తున్నపుడు ఒక జీవితాన్ని చూసిన ఫీలింగ్ కలిగింది. ఎక్స్ ట్రార్డినరీ స్క్రీన్ ప్లే. విజయ్ సేతుపతి గారు నెక్స్ట లెవల్ కి తీసుకెళ్ళారు. ఇండియాలో వన్ ఆఫ్ ది బెస్ట్ యాక్టర్ విజయ్ సేతుపతి గారు. ఆయన జెమ్. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ ఎక్స్ ట్రార్డినరీ. డైరెక్టర్ అద్భుతమైన వర్క్ చేశారు. ఇదొక కల్ట్ ఫిల్మ్. రూట్స్ లోకి వెళ్ళిపోయింది. మహారాజ లాంటి మంచి సినిమా ఇచ్చిన విజయ్ సేతుపతి గారికి థాంక్ యూ' అన్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ.. ఈ సినిమా చూసి ఫస్ట్ గూగుల్ లో ఈ డైరెక్టర్ ఎలా ఉంటారని సెర్చ్ చేశా. చాలా డేరింగ్ క్లైమాక్స్. ఈ సినిమా గురించి ఏం చెప్పినా ఎక్స్ పీరియన్స్ పాడైపోతుంది.

## హనీ రోజ్ రేచెల్ తెలుగు టీజర్ రిలీజ్



హనీ రోజ్ లీడ్ రోల్ లో నటిస్తున్న 'రేచెల్' టీజర్ విడుదలైంది. వైలెన్స్, బ్లడ్ షెడ్ తో కూడిన కథగా ఈ చిత్రం ఉంటుందని టీజర్ హింట్ ఇస్తోంది. ప్రముఖ దర్శకుడు అబ్రిడ్ షైన్ సహ నిర్మాతగా , సహ రచయితగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నూతన దర్శకురాలు ఆనందిని బాలా దర్శకత్వం వహించారు. యాక్టింగ్ ఫీల్డ్ లో హనీ రోజ్కి ఉన్న నైపుణ్యాన్ని, అనుభవాన్ని ఈ సినిమా ఉపయోగించుకోనుందని ఈ టీజర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్రంలో బాబు రాజ్, కళాభవన్ షాజోన్, రోషన్ బషీర్, చందు సలీంకుమార్, రాధిక రాధాకృష్ణన్, జాఫర్ ఇడుక్కి, వినీత్ తట్టిల్, జోజి, దినేష్ ప్రభాకర్, పౌలీ వల్సన్, వందిత మనోహరన్ వంటి నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని బాదుషా ప్రొడక్షన్స్ బ్యానర్పై బాదుషా ఎన్ఎమ్, రాజన్ చిరాయిల్, అబ్రిడ్ షైన్ నిర్మించారు. రాహుల్ మణప్పట్టు కథను అందించగా, స్క్రీన్ ప్లే రాహుల్ మణప్పట్టు, అబ్రిడ్ షైన్ అందించారు.

### వరుణ్ సందేశ్ కెరీర్‌కు
## నింద మైల్ స్టోన్‌లా మారాలి



వరుణ్ సందేశ్ హీరోగా నింద అనే చిత్రాన్ని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజేష్ జగన్నాధం నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. ఆదివారం నాడు నింద మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నిఖిల్ సిద్దార్థ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్లో నిఖిల్ సిద్దార్థ్ మాట్లాడుతూ.. నిందని ఆడియెన్స్ ముందుకు తీసుకెళ్లాలి. జూన్ 21న ఈ చిత్రం రాబోతోంది. మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ చేయాలి. నా కెరీర్లో స్వామిరారా, కార్తికేయ ఎలా పడిందో.. నింద అనేది వరుణ్ కెరీర్కు ఓ మైల్ స్టోన్లా మారాలి. నింద మూవీని అందరూ చూసి ఎంజాయ్ చేస్తారు. రాజేష్ గారి గురించి అందరూ మాట్లాడుకుంటారు. నింద అనే మూవీతో వరుణ్ సందేశ్కు హిట్ రాబోతోంది. చాలా క్వాలిటీతో తెరకెక్కించారు. జూన్ 21న నింద మూవీని అందరూ చూడండి. అందరూ సినిమాను చూసి పెద్ద సక్సెస్ చేయాలి అని అన్నారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ.. నిఖిల్ ఎదుగుదలను చూస్తే నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. నిఖిల్, నేను కలిసి 2007లో హ్యాపీడేస్ చేశాం. అప్పుడు నా వయసు 17. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా ఒకే స్టేజ్ మీదకు వచ్చాం. దాదాపు నా సగం లైఫ్ సినిమా ఇండస్ట్రీలోనే గడిచింది. గత ఏడేళ్లుగా నా భార్య వితిక నాకు అండగా ఉంటూ వచ్చింది. ఆమెకు నేను ఎంత చేసినా, ఏం చేసినా తక్కువే అవుతుంది. నింద నా మనసుకు ఎంతో దగ్గరైన చిత్రం. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు చేశాను. కానీ నాకెప్పుడూ ఇలా అనిపించలేదు. ఎంతో కంఫర్టబుల్గా జీవితాన్ని గడుపుతున్న రాజేష్ తన ఫ్యాషన్తో ఈ సినిమాను నిర్మించి, దర్శకత్వం వహించారు. ఆయనకు తన కథ మీద చాలా నమ్మకం ఉంది. ఎంతో గట్స్, కాన్ఫిడెన్స్ తో నిర్మించారు. టీం అంతా కూడా సింక్లో ఉండి పని చేసింది. అందరూ వంద శాతం ఎఫర్ట్స్ పెట్టారు. ఈ సినిమాను ఇండస్ట్రీలోని కొంత మందికి చూపించాం. ఆ తరువాత మాలో మరింత పాజిటివిటీ పెరిగింది. మైత్రీ వారు మా మూవీని రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది. ఈ సినిమా ప్రయాణంలో రాజేష్ గారు నాకు ఓ బ్రదర్లా మారిపోయారు. తక్కువ రోజుల్లోనే షూటింగ్ను పూర్తి చేశాం. నాకు గాయమైనా కూడా రాజేష్ గారి కోసమే షూటింగ్ చేశాను. ఈ చిత్రం తరువాత రాజేష్ గారు ప్రాజెక్టులు చేస్తూనే ఉంటారు. ఇండస్ట్రీలో గొప్ప దర్శకుడిగా, మంచి దర్శకుడిగా, నిర్మాతగా నిలబడతారు.

### పరదా నుంచి అమిష్టగా
## దర్శన రాజేంద్రన్ పరిచయం



సినిమా బండిసినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రం 'పరదా'తో మరో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. లేడి ఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శన రాజేందన్, ప్రముఖ నటి సంగీత లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా తన తొలి ప్రొడక్షన్ తో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'హృదయం', 'జయ జయ జయ జయ హే' చిత్రాలతో పాపులరైన సూపర్ ట్యాలెంటెడ్ దర్శన రాజేందన్ పరదా చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తోంది. దర్శన రాజేందన్ బర్త్ డే సందర్భంగా విషెష్ అందించిన మేకర్స్ ఈ సినిమాలో ఆమె క్యారెక్టర్ అమిష్ట' గా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. దర్శన ను సివిల్ ఇంజనీర్ ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ చాలా ఎట్రాక్టివ్ గా వుంది. మేకర్స్ షేర్ చేసిన స్పెషల్ వీడియోలో దర్శన రాజేందన్ ను 'అమిష్ట' క్యారెక్టర్ లో చాలా బ్యూటీఫుల్ గా ప్రజెంట్ చేశారు. వీడియో చివర్లో 'అబ్బాయిలు చేయలేనిది, అమ్మాయిలు చేయగలిగేది పిల్లల్ని కనడం'అంటూ దర్శన చెప్పిన డైలాగ్ కథ, క్యారెక్టర్ పై చాలా క్యురియాసిటీని పెంచింది. విజువల్స్, మ్యూజిక్, ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి.



## కల్కి నుంచి భైరవ ఆంథెమ్ వీడియో సాంగ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన భైరవ ఆంథెం వీడియో సాంగ్ ఎట్టకేలకు వచ్చేసింది. దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కల్కి 2898 మూవీ నుండి ఫస్ట్ సింగిల్ సాంగ్ గా భైరవ ఆంథెం ను మేకర్స్ రిలీజ్ చేశారు. కాగా, జూన్ 16న ఈ పాటను ఆడియో వర్షన్ లో రిలీజ్ చేశారు. తెలుగు, పంజాబీ కలయికలో ఈ పాట ఉండటంతో అభిమానులు దీన్ని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. సింగర్ దిల్జిత్ దోసాంజ్, దీపక్ బ్లూ, సంతోష్ నారాయణన్ కలిసి పాడిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించారు. ఇక వీడియో సాంగ్ లో ప్రభాస్ అల్ట్రా స్టైలిష్ లుక్స్ తో ఇరగదీశాడు. ఆయన వాకింగ్ స్టైల్ కు వారు ఫిదా అవుతున్నారు. సంతోష్ నారాయణన్ అందించిన బీట్స్ ఈ పాటను నెక్స్ట లెవెల్ కు తీసుకెళ్ళాయి. ఇక ప్రభాస్ ఫ్యాన్స్ ఈ పాట వింటూ వూనకాలతో ఊగిపోతున్నారు. ఈ సాంగ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని వారు చర్చించుకుంటున్నారు. కాగా, ఈ సినిమాను జూన్ 27న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపిక పదుకొనె, దిశా పటాని తదితరులు ఈ సినిమాలో ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

### సీతా కళ్యాణ వైభోగమే చిత్ర యూనిట్‌ను
## అభినందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



రెగ్యులర్ మాస్ మసాలా కమర్షియల్ అంశాలే కాకుండా మన నేటివిటీని, మన ఆచార సంప్రదాయాల్ని చూపించే చిత్రాలు ఇప్పుడు ఎక్కువగా రావడం లేదు. కానీ మన ఆచార, సంప్రదాయాలు, మన సంస్కృతిని చాటేలా, మన ఇతిహాసగాథలైన రామాయణం నుంచి ప్రేరణపొంది సీతా కళ్యాణ వైభోగమే అనే సినిమాను సతీష్ పరమవేద తెరకెక్కించారు. సుమన్ తేజ్, గరీమ చౌహన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై రాచాల యుగంధర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వదిలిన పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ చిత్రం జూన్ 21న భారీ ఎత్తున విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి వద్దకు చిత్రయూనిట్ వెళ్లింది. సీఎం రేవంత్ రెడ్డి గారికి చిత్ర టీజర్, ట్రైలర్ను చూపించారు. సీతా కళ్యాణ వైభోగమే ట్రైలర్ను వీక్షించిన ముఖ్యమంత్రివర్యులు చిత్రయూనిట్ను ప్రత్యేకంగా నిర్మాతను అభినందించారు.

### రెట్టింపు స్థాయిలో
## రష్మిక పారితోషికం



బాలీవుడ్ జెండా పాతాలని, అక్కడి దర్శక నిర్మాతలు వెంటపడాలని సౌత్ హీరోయిన్లు ఆరాట పడటం సహజం. ఇది దశాబ్దాల కాలం నుంచి ఉన్నదే. విజయశాంతి నుంచి పూజా హెగ్డే దాకా ఎందరో కథానాయికలు అక్కడ ముద్ర వేసేందుకు ప్రయత్నించారు. కానీ సక్సెసైనవాళ్ళు తక్కువ. రెండేళ్ల క్రితం 2022లో అమితాబ్ బచ్చన్ గుడ్ బై ద్వారా నార్త్ లో తెరంగేట్రం చేసిన ర్మిక మందన్నకు డెబ్యూనే డిజాస్టర్ పలకరించింది. అయినా సరే నిరాశపడకుండా సిద్దార్థ్ మల్హోత్రాతో మిషన్ మజ్నులో మూగమ్మాయిగా నటించింది. డైరెక్ట్ ఓటిటి రిలీజైనా పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. దెబ్బకు డబుల్ నిరాశ. గత డిసెంబర్ లో వచ్చిన యానిమల్ ఒక్కసారిగా తన జాతకాన్ని మార్చేసింది. రన్బీర్ కపూర్ వయొలెంట్ యాక్టింగ్ కి ధీటుగా తొణక్కుండా నటించి మార్కులు, ఆఫర్లు రెండూ కొట్టేసింది. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా యాక్షన్ మూవీ సికందర్ ఒప్పుకున్న సంగతి తెలిసిందే. దీని రెగ్యులర్ షూటింగ్ వచ్చే నెల నుంచి మొదలుకానుంది. ముంబై టాక్ ప్రకారం ఈ ప్యాన్ ఇండియా మూవీకి గాను ర్మికకు ఇచ్చిన పారితోషికం 13 కోట్ల దాకా ఉందట. ఇప్పటి దాకా తన కెరీర్ లో ఇదే అత్యధిక మొత్తం. నాలుగు నుంచి ఏడు కోట్ల మధ్యలో తీసుకున్న శ్రీవల్లికి ఇది భారీ మొత్తం. సల్మాన్ అంతటి సీనియర్ మోస్ట్ సరసన ఓకే చెప్పడానికి ఇది కూడా ఒక కారణం అయ్యుండొచ్చు. ప్రస్తుతం పుష్ప 2 ది రూల్, కుబేర, ది గర్ల్ ఫ్రెండ్ తో తెలుగులో చేస్తున్న ర్మిక మందన్న హిందీలో విక్కీ కౌశల్ తో చావా అనే చారిత్రాత్మక సినిమా చేస్తోంది. ప్రతిదీ క్రేజ్ ఉన్న ప్రాజెక్టు కావడంతో డిమాండ్ మాములుగా లేదు. ఇప్పటికిప్పుడు డేట్లు కావాలన్నా దొరికే పరిస్థితి లేదు. జూలైలో సెట్స్ పైకి వెళ్ళబోతున్న సికందర్ లో క్రేజీ యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయట. ర్మిక ట్రైనింగ్ తీసుకోనుందని తెలిసింది. ప్రస్తుతం శివకార్తికేయన్ సినిమా చివరి దశ చిత్రీకరణలో మురుగదాస్ బిజీగా ఉన్నాడు.

### ఈ అందం వెనుక
## అసలు సీక్రెట్ అదేనా?

బాలీవుడ్ లో వరుస క్రేజీ ఆఫర్లతో అదరగొడుతున్న కియరా అద్వాని ఒకదాన్ని మించి మరొకటి అన్నట్టుగా ప్రాజెక్ట్ లతో సర్ ప్రైజ్ చేస్తుంది. టాలెంట్ మాత్రమే కాదు లక్ కూడా తోడైతేనే సక్సెస్ వస్తుందని ఇండస్ట్రీలో అందరు చెబుతుంటారు అది కియరా విషయంలో ప్రూవ్ అయ్యింది. బాలీవుడ్ లో తన మార్క్ సినిమాలతో అక్కడ ఆడియన్స్ ని మెప్పించడమే కాకుండా టాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తుంది కియరా. తెలుగులో మహేష్, రాం చరణ్ లతో కలిసి జత కట్టిన అమ్మడు సౌత్ లో తన క్రేజ్ పెంచుకునే ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం రాం చరణ్ గేమ్ చేంజర్ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ఆ సినిమా తో పాటుగా బాలీవుడ్ లో మరో రెండు భారీ సినిమాలను చేజిక్కించుకుంది. హృతిక్ రోషన్, ఎన్.టి.ఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాలో కియరా హీరోయిన్ గా ఛాన్స్ అందుకోగా.. మరో పక్క డాన్ 3 లో కూడా అమ్మడు నటిస్తుందని టాక్. డాన్ ఫ్రాంచైజ్ లో భాగంగా డాన్ 3 సినిమా వస్తుంది. ఐతే ఈ సీక్వెల్ లో హీరోగా షారుఖ్ బదులుగా రణ్ వీర్ సింగ్ నటిస్తున్నాడు. రన్ వీర్ సరసన కూడా హీరోయిన్ గా కియరా ప్లేస్ దక్కించుకుంది. బాలీవుడ్ లో ఒక రేంజ్ ఫాం కొనసాగిస్తున్న కియరా తన ఫిట్ నెస్ అండ్ బ్యూటీ సీక్రెట్స్ గురించి ఇటీవల రివీల్ చేసింది. మరీ నోరు కట్టేసుకోకుండా బ్యాలెన్స్ డైట్ తీసుకుంటే బెటర్ అనేస్తుంది అమ్మడు. ఫ్రూట్స్, వెజిటబుల్స్, లీన్ ప్రొటీన్స్ తో పాటు హెల్తీ ఫ్యాట్స్ తీసుకుంటూ రెగ్యులర్ ఫిజికల్ యాక్టివిటీస్ చేస్తే చాలని అంటుంది కియరా అద్వాని. అంతేకాదు సరైన నిద్ర కచ్చితంగా ఉండాలని.. నిద్ర లేకపోతే డార్క్ సర్కిల్స్, ఇంకా డల్ స్కిన్ వల్ల చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని అంటుంది. రోజు వర్క్ అవుట్స్ చేయడం దానితో పాటు 7 నుంచి 8 గంటలు నిద్ర కూడా తప్పనిసరి అంటుంది కియరా. ఇంత స్ట్రిక్ట్ హెల్త్ టిప్స్ ఫాలో అవుతుంది కాబట్టే కియరా అద్వాని అంత అందంగా ఉంటుందని చెప్పొచ్చు. అమ్మడి బ్యూటీ నెస్ వెనుక ఈ సీక్రెట్ తెలుసుకున్న వాళ్లంతా పాటిస్తే బెటర్ అని చెప్పొచ్చు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044